
ఆంధ్ర సచిత్ర వారపత్రిక




31-10-80

ఒక రూపాయి


తెలుగు
పత్రికారంగంలోని
స్తబ్ధతను
పటాపంచలు చేస్తూ
ఒక అద్భుతమైన
మాసపత్రిక
నూతన ప్రపంచం
త్వరలో
వెలువడబోతోంది

లోకంపోకడ * డాబిమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 - 1972]

శుక్రవారం : 31–10–'80
రౌద్రి నామ సం. ఆశ్వయుజ బ. అమావాస్య
సంపుటము 74 సంచిక 7

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

దేశంలో ఏడాది చందా రు. 54-60
ఆరు మాసాల చందా రు. 27-30
విడి ప్రతి వెల ఒక రూపాయి
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003


విషయానుక్రమణిక

VIP ప్రవేశపెడుతోంది

కొత్త బోనస్ బనియన్

సుఖ అనుభూతి
ఎక్కువ మన్నిక
తక్కువ ధర

వి ఐ పి బోనస్ ఎక్స్ట్రా-ఫైన్ బనియన్. 'వైటెక్స్', 'సాఫ్టెక్స్' పద్ధతుల తాలూకు ప్రయోజనాలన్నీ ఇప్పుడు అనువైన ధరల్లో. సుఖానుభూతి కోసం తొడుక్కోండి వి ఐ పి బోనస్ బనియన్—భుజాలూ, చేతులూ సాగిపోవు. అందం కోసం, మన్నిక కోసం ఇది మెర్సరైజ్డ్ దారంతో కుట్టబడింది.



హెచ్చు బరువు లేకుండానే హెచ్చు మృదుత్వం

VIP
శ్రేష్ఠమైన లోతొడుగుల కల్పనలో అందెవేసినవారు

CASHH-3 234 TEL

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్ మహావీర్ ఏజన్సీస్, 4-1 938, తిలక్ రోడ్డు, హైదరాబాద 500001.

కథలు

తన ప్రేమని నిరాకరించి మరొకరితో వివాహము జరుగుతున్నట్లు శైలజ వ్రాసిన ఉత్తరాన్ని మిత్రుడు ప్రభాకర్ చదివి వినిపించగా కార్తీక్ అన్న మాటలు—

"నను అంతగా ప్రేమించే మనిషి కనుకనే అలా రాసింది. తన సుఖాన్నితప్ప వేరే ఏదీ నేను కాంక్షించనని తనకి తెలియదు, పిచ్చి శైలజ !" ఆహా! ఎంతటి విశాల హృదయుడు కార్తీక్ !

"కార్తీక్‌ని నా గుండెల్లో దాచుకుందామన్నా ఆ అర్హత లేనిదాన్ని" నిజమే. జీవితాన్ని తెరలోంచి మాత్రమే చూడగలిగే శైలజకు ఆ అర్హతలేదు.

"కృష్ణుని మురళి ఎన్నడూ మూగబోదు" మూగబోయిందల్లా విశాల హృదయం లేని శైలజ మనసే.

ప్రేమతో నిండిన హృదయంలోనే ఆలోచనా జ్ఞాన శూన్యురాలై పగను చేర్చుకొని, కార్తీక్ జీవితంలో నిప్పులు కురిపించింది చంద్రుని వెన్నెలలు కాదు, శైలజే !

ఇటువంటి హృదయాన్ని కదిలించే ఎన్నో సంఘటనలు గల "శిశిర జీవితాలు" మంచికథ.

రచయిత్రిగారికి, ప్రచురించిన మీాకు నా కృతజ్ఞతలు.

గుడిమెట్ల చెన్నయ్య (మద్రాసు)



10—10—80 నాటి సంచిక ఎన్. టి. రామారావు, జయసుధల ముఖచిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా ఉంది. ఈ వారం అందించిన కథలు చాలా బాగున్నాయి. నాకీ తాళి వద్దు కథను రచయితగారు చాల గమ్మత్తు ధోరణిలో అసలు పాఠకులకు అందని వూహలతో నూతన ప్రక్రియలో రాశారు. భవాని మెళ్లో సుందర్రావు తాళి కట్టబోతుంటే భవానిలో చెప్పలేని భయం! అసలు భవాని ఎందుకు భయపడ్డదో! ఎవరినైనా ప్రేమించిందని అనుకున్నాను! కాని తీరా చదివాక ఆశ్చర్యపోయా! నిజంగా రచయితగారు పాఠకులలో నూతనోత్సాహాన్ని కల్గించేలా రాశారు. ఇంత చక్కని కథ చదివిన నేను పొందిన ఆనందం 'ఇంతా అంత కాదు. "మువ్వల మురళి" సీరియల్ ఈవారం వూహించిన విధంగా మలుపు తిరిగింది.

కందిగట్ల ప్రభాకర్ (జనగామ)

సీరియల్స్

కళ్యాణి సోమరాజు వ్రాసిన "ప్రేమతీర్థం" సీరియల్ బాగున్నది. కాని ఆడపిల్ల పెళ్లికాకుండానే తల్లి కావడము, ఏ మాత్రము బాధపడకుండా సంతోషంగా తిరగడము చాలఎబ్బెట్టుగ ఉంది. ఇలాంటి వారు కూడా ఉంటారా ! అనిపిస్తోంది.

ఈ వారం కథలలో వణకూరి శ్రీలలిత వ్రాసిన "శిశిర జీవితాలు" కథ నచ్చింది. ప్రేమ ఎంత పవిత్రమైనదో ఈ కథవలన తెలుసుకొనేటట్లు వ్రాశారు.

లక్ష్మి శ్రీ. డి. (అనంతపురం)

* * *

'మువ్వల మురళి' సీరియల్ చదువుతున్నాను. రచయిత్రి తన కలాన్ని వర్ణనలకే పరిమితం చేయడం నాకుబొత్తిగా నచ్చలేదు. కథకూ, మనో సంఘర్షణకీ తావుఇస్తే బాగుంటుంది.

ఈ 'అవగాహన' పదం ఇప్పుడు ఎక్కడచూసినా వినిపించే పదాల్లో ఒకటి. దీన్ని గూర్చి చక్కగా కథ రాయడంతోబాటు, హాస్యమూఅందించాడురచయిత.

'ఎవరికి వారే' నా మనసుకు బాగా నచ్చినకథ. ఈ ధోరణిలోని కథలు అప్పుడప్పుడు వేయండి. కొత్త చీరలాంటి కథలు లోగడ ఎన్నో వచ్చాయి. రచయిత వైవిధ్యంగా రాయడానికి యత్నించాలి.

బద్వేలి రమేష్ (అనంతపురం)



బృందాకృష్ణ

డి. యస్. సుగుణలక్ష్మి

'బృందా! నిన్ను నా హృదయంలో నిలుపుకొని, నా భార్యగా నీకు స్థానం యివ్వడానికి యింకా కొంతకాలము పట్టవచ్చు. అంతవరకూ నీవు...' కృష్ణ ఆపైన మాట్లాడలేదు.

బృంద వంచిన తల యెత్తి కృష్ణ ముఖంలోకి సూటిగా చూసింది. ఆ చూపులో తొలిరేయి సిగ్గుకాని, తన మాటల వల్ల కలుగవలసిన బాధ కాని, మరి ఏవిధమైన భావము కృష్ణకు కనుపించలేదు. తన నిర్ణయము విన్న బృంద ఎంతగానో విలపిస్తుందని, అప్పుడు తను ఆమెను ఎలా సముదాయించాలా అని ఆలోచించుకున్న కృష్ణకు బృంద తనను చూసే తీరుతో నిర్ఘాంత పోయాడు.

'అమ్మకు ఇచ్చిన మాట ప్రకారం, మామయ్య మంచితనంతో ఈ యింటికి కోడలిగా రాగలిగాను. ఇదే చాలు. నువ్వు ఇవ్వలేనిది— నీ నుండి నేను ఎన్నడూ ఏమీ కోరను.' గుండెలు చిన్నగా అదురుతూవుంటే పైకి గంభీరంగా పలికింది బృంద.

తను ఊహించని సమాధానానికి కృష్ణ నిశ్చేష్టుడయ్యాడు. అందునా ఒక పల్లెటూరిలో పుట్టి, ఆ వాతావరణంలో పెరిగిన బృంద నోటి నుంచి తనకు సవాలుగాజవాబు వస్తుందని కృష్ణ వూహించను కూడాలేదు. కృష్ణలోని పురుష భావం దెబ్బతిన్నట్టు అనిపించింది. బృందకేసి చూశాడు. తలుపు దగ్గర తల వంచుకుని, నిలబడి వుంది. జడలోని మల్లె దండలు భుజాల మీదుగావడి వాటి సువాసనలు గది అంతా నిండివున్నాయి. పాలనురుగ లాంటి తెల్లని జరీ చీరలో బృంద, కృష్ణకు దివి నుంచి భువికేతెంచిన దేవకన్యలా కనిపించింది. రెండడుగులు ముందుకు వేశాడు. కాని ఠక్కున ఆగి పోయాడు.

*　　*　　*

సాయంత్రం నాలుగు గంటలు కావచ్చింది. గదిలో ఒంటరిగా కూర్చున్న కృష్ణ మనస్సు బృంద చుట్టూ తిరగసాగింది. బృంద ప్రవర్తన కృష్ణకు ఆశ్చర్యంతోపాటు పట్టుదల కూడా పెంచసాగినది. తను ఇంకా ముభావంగా వుంటాడు కాని బృంద ప్రవర్తన అంతా సహజంగానే కనిపిస్తోంది. తను పల్లెటూరుది అనుకున్నాడు. బృంద దగ్గర వున్న పనితనం, నేర్పు కృష్ణకు ఎంతో ఆశ్చర్యాన్ని గొలుపుతూంది. ఇల్లంతా ఎంతో నీట్‌గా వుంచుతుంది. తను ఎప్పుడూ ఎంతో హుందాగా ఇల్లంతా తిరుగుతూంది. ఒక గదిలో మంచాలు వేరు. బృందలోని నిగ్రహం, కృష్ణలో ఉద్రేకాన్ని ఒక్కొక్క సారి కలిగిస్తోంది. తను నిరసనగా చూడ వలసింది. తన్ను బృంద నిర్లక్ష్యంగా చూస్తుందా ? అన్న భావన కృష్ణకు కలిగినప్పుడు కృష్ణ హృదయం బాధగా మూలుగుతూంది. బృంద తనకై తను కృష్ణతో కల్పించుకు మాట్లాడదు. కృష్ణ పిలుస్తే నవ్వుతూ మాట్లాడుతూంది. తను ఎక్కడికి రమ్మన్నా రాననదు. తను ఆలశ్యంగా వస్తే ఎందుకు వచ్చారని అడుగదు. బృంద

ప్రవర్తన కృష్ణకు విచిత్రంగా పెద్ద చిక్కుముడిలా కనబడుతూంది. తొలిరేయి తన పొరపాటున ఈనాడు తను బృందను చేరడానికి అభిమానం అడ్డు వస్తూంది. ఆనాడు బృంద తన కిచ్చింది నెమ్మదైన జవాబు కాదు. అది ఒక సవాల్‌లా అనిపించింది. తను నాకోసం బాధ పడవలసింది, నేను బృందకోసంఎందుకు ఇలాఆలోచిస్తున్నాను? కృష్ణకు, బృంద ఒక వుత్తరము తెచ్చి యిచ్చింది. కృష్ణ ఆ కవరుపైన దస్తూరీ చూశాడు. చటుక్కున తల ఎత్తి బృంద ఉందేమోనని తల ఎత్తాడు. కాని బృంద అక్కడలేదు. కృష్ణ కవరు చింపాడు.

డియర్ కృష్ణా!

నీవు వ్రాసిన ఉత్తరము అందినది. పోనీలే పెళ్ళాము వచ్చింది కదా అని మర్చిపోలేదు. ఇంకా నీ దృష్టిలో నాకు స్థానమిచ్చినందుకు ఆనందముగా వుంది. ఒకసారి రాగలవా? నన్ను రమన్నావా ? పల్లెటూరి శ్రీమతితో పొట్లు ఎలా వున్నాయి. నీ రాక కోసం ఎదురు చూస్తూ...

నీ రేవతి.

కృష్ణ మనసు రేవతి మీదకు మళ్లింది. కృష్ణ ఆలోచనలు, ముందుకు సాగకుండా బృంద కాఫీ తెచ్చింది. కాఫీ అందుకుంటూ, ఉత్తరము చేతికిచ్చి, 'చదువు' అన్నాడు బృందకేసి చూస్తూ —

మీరు చదువుకున్నారా!

బృందా కృష్ణ

ఆఁ!

మరింకదేనికి ?

అర్ధాంగివి కదా! అన్ని విషయాలు నీకు తెలియాలి. అందుకని. అన్నాడు నవ్వుతూ! వుత్తరము చదువుతూంది బృంద— బృందలోని మార్పులు కనిపెడదామన్న కృష్ణకు నిరాశే ఎదురైంది. అంతా చదివి కృష్ణకు ఇచ్చి నవ్వుతూ, అవతల నా కాఫీ చల్లారిపోతుంది అంటూ వెళ్లిపోయింది. ఉత్తరము చదివిన బృంద బాధ పడుతుంది అనీ, అలాంటప్పుడు తన విషయమంతా తను బృందకు చెప్పి పెద్దల మాట కోసం త్యాగం చేసి నిన్ను చేసుకున్నానని, బృందకు ఇంకా ఎన్నో చెప్పాలనుకున్న కృష్ణ చిత్తుగా ఓడిపోయినట్లు ఫీలయ్యాడు.

*   *   *

కాఫీ కప్పుతో వచ్చింది బృంద.

'మీ నాన్న వుత్తరము వ్రాశారు' అన్నాడు బృందకేసి చూస్తూ, ఏమని—అని ప్రశ్నిస్తుందనుకున్న బృంద నుండి ఎలాంటి సమాధానము రాకపోయేసరికి వుత్తరము బృందకు ఇచ్చాడు. వుత్తరము చదివి కృష్ణ చేతికిచ్చి ఖాళీచేసిన కప్పు పట్టుకు వెళ్లిపోయింది. బృంద ప్రవర్తన కృష్ణకు విచిత్రంగా కనిపిస్తోంది. తనే బృందను కావాలని దూరం చేసుకుంటున్నానేమో! బృంద ప్రవర్తనలో తన యందు ఆశక్తి వున్న భావమేమి తనకు కనబడ్డంల్లేదు. కాని ఇరువురు కలిసి మూడు నెలలు ఒకే ఇంట్లో, ఒకే గదిలో వేరు వేరు మంచాలమీద రోజులు నడిపిస్తున్నారు. బృందలో ఇది లోపం అని తను అనుకోడానికి కూడా ఏమీ ఆస్కారం లేదు. పుట్టి పెరిగింది పల్లెటూరైనా బృందలోని కనపడని గర్వం, ఒక విధమైన హుందాతనం, మాట చాతుర్యం, మనిషి కదలిక అన్నీ కూడా ఇట్టే ఆకట్టుకుంటాయి ఇతరులని. ఆనాడు బృంద వద్దు అనుకున్న నేను ఈ రోజు ...

కృష్ణకు ఆరోజు రాత్రి బృందజవాబు—సవాల్ తిరిగి గుర్తుకొచ్చింది.


ఆ రాత్రి—

పుస్తకం చేతిలో వుంది. కాని— చూపులన్నీ బృదమీదనే వున్నాయి. కాని బృందకు ఇదేమీ పట్టినట్టు లేదు. కృష్ణ పక్కదులిపి దుప్పట్లు మార్చడంలో లీనమైంది. బృంద జడ ముందుకుపడి మంచాన్ని తాకుతూంది. వంగిన వంపులో పయ్యెద క్రిందనున్న సూత్రాలు—అవే ఆమె సౌందర్యం కృష్ణను మత్తెక్కించినట్టు చేస్తున్నాయి. అమాంతం బృందను ఒకసారి గట్టిగా కౌగలించుకోవాలన్న ఆవేశం వచ్చింది. నిగ్రహం సడలిన కృష్ణ బృంద వెనుకగా నిలబడ్డాడు. అడుగుల శబ్దానికి తల ఎత్తిన బృంద కృష్ణను చూసి ముందు ఆశ్చర్యపడి, తరువాత చిన్నగా నవ్వుతూ పడుకోండి అంటూ ఎదురు చూడకుండా గదిదాటి వెళ్లిపోయింది.

కృష్ణ దెబ్బతిన్నట్లు అనుకున్నాడు, బృంద నవ్వుకు. నీరసంగా మంచం మీదకు వాలాడు. పది నిముషాలు దాటాక బృంద కూడా వచ్చింది. లైటుతీసి తన మంచంమీద పడుకుంది. కృష్ణలో ఉద్రేకం తగ్గి బృంద మీద ఒక విధమైన పట్టుదల కలిగింది. మెల్లగా మాటల్లోకి దింపాడు. 'పండగకి ముందుగా నిన్ను రమ్మన్నారు. వెడతావా?' దుప్పటి పీకదాకా ముసుగు పెట్టుకుంటూ. 'మీ యిష్టం' అంది. 'వెడితే నాఅభ్యంతరం లేదు.' విశాల హృదయంతోఅన్నాడు. ఈసారి బృంద మాట్లాడలేదు. తిరిగి కృష్ణ అన్నాడు.—"నాకు ఇప్పట్లో శెలవులు లేవు. ఆ రోజుకి రావడానికి ప్రయత్నిస్తా. నువ్వువెడితే రేపే వెళ్లు నా ఫ్రెండ్ ఒకడు ఆ ప్రాంతానికే వస్తున్నాడు. వాడు నీకు సాయంగా



పనికి తగిన ప్రతిఫలం



భక్తులు కొందరు, తమకు కష్టాలు సంభవించినప్పుడు "ప్రభూ! నీ భక్తుణ్ణి ఇలా కష్టపెట్టడం ధర్మమేనా? నేను నీ యెడల చేసిన అపరాధం ఏమిటి? ఎందుకు ఉపేక్షిస్తున్నావు?" అని నిందించడం కద్దు. అది మానవ స్వాభావికమైన దౌర్బల్యం వల్ల కలిగినదే! ప్రశాంతచిత్తుడై కొంచెం ఆలోచించినట్లయితే లోపం తనలో వుందో, తాను సేవించే దేవునియందు ఉన్నదో తెలుస్తుంది. మంచికైనా— చెడ్డకైనా, కష్టానికయినా— సుఖానికయినా తాను చేసుకున్న కర్మయే కారణమనీ, దానికి తగిన ప్రతిఫలమే తనకు ముడుతుందనీ తెలుసుకుంటే ఆందోళన పడవలసిన అవసరం ఏమీ ఉండదు. దీనిని వివరించే యీ గాథను మనం జ్ఞప్తిలో ఉంచుకోవాలి.

పూర్వకాలంలో సువర్ణముఖీ నదీ తీరాన తపస్సు చేసుకుంటున్న అగస్త్యమహర్షికి శ్రీకాళహస్తీశ్వరునికి అక్కడ దేవాలయం కట్టించాలనే సంకల్పం కలిగింది. ఆ మహర్షి తలచుకుంటే జరగనిదేమున్నది? అతడు వెంటనే పనివాళ్లను పిలిపించి "మీరీ దేవాలయాన్ని నిర్మించాలి. చిత్తశుద్ధితో— పగలల్లా శ్రమపడి పని చెయ్యాలి. ఏ రోజు కూలి ఆ రోజే సాయంత్రం మీకు ముడుతుంది. ఎవరి పనికి తగిన కూలి వారికి తప్పక లభిస్తుంది. మిమ్మ నమ్మి మీకీ పనిని అప్పగిస్తున్నాను. మీ రెలా పనిచేస్తున్నదీ నేను దగ్గర ఉండి చూడనక్కర్లేదు. పగలల్లా నేను తపస్సు చేసుకోవాలి" అని గట్టిగా చెప్పాడు.

అందరూ దానికి సమ్మతించి పని ప్రారంభించారు. ఆ మహాముని ప్రతిరోజూ సాయంత్రం సువర్ణముఖీ సైకతం మీద కూర్చుని, పనివాళ్ల నందర్నీ పిలిపించి, అందరికీ సమానంగానే కొంత కొంత ఇసుక ఇచ్చేవాడు. ఆ ముని ప్రభావం వల్ల ఇసుక బంగారమయి పోయేది. కాని ఆ బంగారం అందరికీ, సమానంగా లభించేది కాదు. కొందరికి ఇసుక పూర్తిగా బంగారమైతే, కొందరికి కొంత మాత్రం సువర్ణమై మిగిలినది ఇసుకగానే ఉండిపోయేది. వారు ఆశ్చర్యంతో ఆ మహామునిని చూడగా, ఆయన "నేను మొదటే చెప్పానుగదా! పనికి తగిన ప్రతిఫలం ముడుతుందని. శ్రమపడి పనిచేసిన వారికి పూర్తి కూలి ముట్టింది. కొంత అశ్రద్ధగా పని చేసినవారికి వారికి తగిన కూలి ముట్టింది. ఏమీ పని చెయ్యకుండా— పని చేస్తున్నట్లు నటించి, ఇటూ అటూ తిరిగిన వారికి ఏమీ ముట్టలేదు. ఇందులో నేను పక్షపాతం చూపలేదు. నేను చూడకపోయినా, మీ రెలా పనిచేస్తున్నదీ, ఆ భగవంతుడు చూస్తూనే ఉన్నాడు" అని అన్నాడు.

ఆ మాట విని ఎవ్వరూ నోరెత్తలేక పోయారు.

వుంటాడు." బృంద మీదనున్న అభిమానమంతా వెళ్లబెడుతూ అన్నాడు కృష్ణ. ఇంత చెప్పిన కృష్ణకు—

'అలాగే' అన్న సమాధానం వచ్చింది. నాకు నిద్ర వస్తోంది అని కృష్ణ జవాబు కోసం ఎదురు చూడకుండా ప్రక్కకు తిరిగి పడుకుంది. బృంద సమాధానం కృష్ణకు కోపం తెప్పించింది. లాగి లెంపకాయి కొట్టాలి అన్నంత కోపం వచ్చింది. కాని ఏం చేయగలడు. మీరు రానిదే ఎలా వెడతాను? మీరు ఒక్కరు భోజనానికి ఇబ్బంది పడిపోరా! మొదటిసారి కలిసే వెడదాము. నేను వెళ్లను. ఇలా అంటుందనుకున్న కృష్ణకు ఆశాభంగమైనది. ఔను. ఎందు కంటుంది? తనకు బృందకు తాళిబొట్టు తప్ప తన్ను విడిచి వుండలేను అనుకునే ఆనందాన్ని తనే ఆమెకు ఇవ్వలేదు. తన పొరపాటుకి బృంద ఎంత నిర్దయగా శిక్షిస్తోంది. ఏమైనా తను ఓడిపోగూడదు — అనుకుంటూ ముఖం మీంచి దుప్పటి కప్పుకుని బింకంగా పడుకున్నాడు.

* * *

పండుగలు సరదాగానే గడిచిపోయాయి. మామగారు వుండమన్నా కృష్ణ శలవులు లేవు, వెళ్లి తీరాలి అన్నాడు. బృందా! రేపే ప్రయాణం. పాలగ్లాసు ఇవ్వడానికి వచ్చిన బృందతో అన్నాడు.

'నాన్న నాల్గు రోజులు వుండమంటున్నాడు.' బృంద నవ్వుతూ అంది.

'అయితే నువ్వు వుంటావా?' కృష్ణ ప్రశార్థకంగా అడిగాడు. కృష్ణ ముఖం చూస్తే బృందకు నవ్వు వచ్చింది. ముఖం మీద పడ్డ జుట్టు వెనక్కు తీసుకుంటూ 'మీ యిష్టం' అంటూ కృష్ణకు దూరంగా మంచం మీద కూర్చుంది. ఇచ్చిన అవకాశం జారవిడుచుకోకుండా 'రేపే మన ప్రయాణం' అన్నాడు. 'సరే పడుకోండి' అంటూ బృంద గదిలోంచి వెళ్లిపోయింది.

ఈ రెండు రోజులు కూడా వేరు మంచాలయినా ఒకే గదిలో పడుకున్నారు. ఇంకా బృంద తిరిగి రాకపోవుటచే గంట గడిచాక కృష్ణ గదిలోనుంచి బయటకు వచ్చాడు. ఎక్కడా బృంద జాడ కనపడలేదు. హాల్లో మామయ్య మంచంమీద పడుకుని నిద్రపోతున్నాడు. మరి బృంద ఎక్కడికి వెళ్లినట్లు? అలాగే నిలబడ్డాడు. వంటగదిలోకి వెళ్లాడు. అక్కడా లేదు. వంటగది తలుపు దగ్గరగా వేసివుంది. తలుపు తెరచుకుని పెరటిలోకి వెళ్లాడు. బయట వెన్నెల పిండారబోసినట్టుంది. తలుపు తెరవగానే సన్నజాజుల వాసన గుప్పుమనిపించింది. పందిరికి పక్కగా మంచంమీద పడుకుని వుంది బృంద. ముఖం మాత్రం తలగడలో దూర్చి బోర్లాపడుకుంది. శబ్దం చెయ్యకుండా కృష్ణ మంచందగ్గరగా వెళ్లాడు. చిన్నగా వెక్కిళ్లు వినవచ్చాయి. బృంద ఏడుస్తోందని గుర్తించాడు. తనతో రావడానికా? లేక ఇక్కడ వుంటానంటే వీలు

బృందా కృష్ణ

లేదన్నదానికా ? ఏ విషయమో కృష్ణకు తెలియలేదు.

ఆ వెన్నెట్లో మంచంమీద బోర్లా పడు కుంది. తెల్లటి చీర, జడలో విరిసిన జాజులు కృష్ణకు ఒక్కసారి అమాంతం బృందను ఏదో చెయ్యాలన్న కోరిక. కృష్ణ మనసులో ఏదో కోరిక.

బృందా ! అంటూ మెల్లగా తట్టాడు.

బృంద కంగారుగా లేచింది. కృష్ణను చూసి నిర్ఘాంత పోయింది. నువ్వా ! మీరా అంది కంగారుగా. కృష్ణ అమాంతం బృందను తన రెండు చేతులలోకి తీసుకుని బృందా అన్నాడు మైకంగా. కాని బృంద కృష్ణను విడిపించుకుంటూ నాన్న వస్తున్నాడు అంది. కృష్ణ కంగారుగా అటు తిరగటంతో బృంద పరుగులాంటి నడకతో ఇంట్లోకి వెళ్ళిపోయింది. కృష్ణ అహం దెబ్బతిన్నట్టు అనిపించింది. ఎంత నిరసనా ! ఇది తను సహించలేడు. కృష్ణ మనసులో పగ, బృంద మీద కోరిక పోటీగా దెబ్బలాడుకో సాగాయి. గదిలోకి వచ్చాడు. బృంద మంచం మీద దుప్పటి పూర్తిగా కప్పుకు పడుకుంది. కృష్ణ తన మంచం మీదకు వెళ్ళి పడు కున్నాడు.

బృంద మనసంతా అదోలా వుంది. తను ఇంతవరకూ బాధపడ్డది ఎందుకూ !

గర్వించే పర్వదినం

విచ్చేసెను దసరా పండుగ
ముచ్చట్లను నింపుచు నిండుగ
ఎద ఎదలో విరిసిన భోగం
కదలికలో వెలసిన స్వప్నం
గంగెద్దూ—పులివేషాలు—
అయ్యవారూ— దసరాపిల్లలు
ఇంటింటా పప్పూబెల్లం
ఏటేటా మన ఆచారం—
పార్వేటకు దైవం కదలును
అత్తింటికి అల్లుడు నడచును
రుచి రుచిగా భోజ్యం సేవన
ప్రతిగుండెకు సమతాభావన
ప్రత్యణువున 'కల' చిగురించుట
వేడుకలో మది మైమరచుట.

— రంగకవి

అలా బావ దగ్గరకు వస్తే తను ఎందుకలా ప్రవర్తించింది. బావ ఏమనుకుంటాడు - ఇక తన ముఖము చూడడు. ఎంతకాలం తను యిలాంటి ఒంటరి జీవితం గడుపుతుంది. బావకు తన లెక్క ఏమిటి? రేవతి—భారతి—ఎంతమందో—కాని తను... బృందకు ఆ రాత్రి తెల్లవార్లూ నిద్ర లేదు.

కృష్ణకు బృంద మీద పగ పెంచుకోవడంతోటే తెల్లవారిపోయింది. కృష్ణ ప్రయాణమయ్యాడు. బృంద వస్తానంది. కాని కృష్ణ మామగారి ముందు వినయంగా 'వారంరోజులుండు బృందా' అన్నాడు. కాని బృంద వినిపించుకోలేదు. కృష్ణ ఎదురుగానే 'నాన్నా!బావ హోటల్లో భోజనం చెయ్యడు! అదిగాక ఈ మధ్య ఒంట్లో కూడా అంతగా బాగుండటల్లేదు. ఈసారి వచ్చినప్పుడు వుంటా' అంది. తండ్రి వారి అన్యోన్యానికి సంబరపడిపోతూ, అలాగేనమ్మా అన్నాడు.

కృష్ణ కోపంగా బృంద వంక చూశాడు. బృంద నవ్వుతూ 'రిషా తెండి' అంది.

* * *

యధాప్రకారం రోజులుగడిచిపోతున్నాయి. ఎవ్వరికీ తృప్తిగాలేదు. కాని యిరువురూ పట్టుదల మీద తిరుగుతున్నారు. అలాంటి సమయంలో రేవతి వచ్చింది. కృష్ణ సంతోషంతో పలుకరించాడు. అంతకన్నా ఆనందాన్ని బృంద వ్యక్తపరచింది. రేవతి వున్నన్ని రోజులూ ముగ్గురూ కలిసే తిరిగారు. ఒక్కొక్కసారి రేవతి, కృష్ణ కూడా వెళ్లేవారు. రేవతితో చనువుగా వుంటే బృంద ఈర్ష్యపడి తనకు చేరువ అవుతుందని అనుకున్నాడు కృష్ణ. అందుకే కావాలని రేవతితో అతి చనువుగా ప్రవర్తించేవాడు.

కాని బృందలో ఎలాంటి చలనం కలుగలేదు. కావాలని తనే వారికి అలాంటి అవకాశాలు చాలా కల్గించింది. భార్యా భర్తల మనసులోని వుద్దేశ్యాలు ఎంత మాత్రం రేవతికి అంతుబట్టలేదు. కాని వచ్చినందుకు రోజులు సరదాగానే గడిచిపోతున్నాయి, అనుకుంది. తెల్లవారితే రేవతి వెళ్లిపోతుంది.

ఆ రోజు కృష్ణతో అంది బృంద— చీర, జాకెట్టు తేవాలి అని. ఎందుకూ? అన్నాడు కృష్ణ.

రేపు రేవతి వెళ్లిపోతుంది అంది.

నేలమీద బొటన వ్రేలితో వ్రాస్తూ బృందను ఏడిపించాలని, రేవతి ఇంటి ఆడబడుచుకాదు. నా స్నేహితురాలు, అన్నాడు వెటకారంగా—

పోనీ మీకు కాకపోవచ్చు. నాకు అప్పగారిగా పెట్టాలని వుంది. తెస్తారా అంది.

ఈసారి కృష్ణ నిర్ఘాంతపోయాడు. 'నీకు ఏ వరసని అప్పగారు' అన్నాడు తేరుకుని.

బృంద నవ్వుతూ 'మీకూ— నాకూ ఏ వరుసకాదు.నేనూస్నేహితురాలిగానే తెమ్మన్నా! మీరు అలా అంటే నవ్వుతూ అన్నా' అంది, తిరిగి నవ్వుతూ.

కృష్ణ అడుగు ముందుకు వేసి 'మాటలు నేర్చిన జాణవు' అన్నాడు.

''అక్కడే ఆగాలి కృష్ణగారూ!''అంటూ వెళ్ళిపోయింది.

రేవతి ఇద్దరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తూ వెళ్లిపోయింది.

ఆ రోజు రాత్రి బృంద కవరు విప్పసాగింది.

'ఏమిటి' అన్నాడు కృష్ణ! రేవతి ఇచ్చింది అంటూ చదువుకోసాగింది.

బృందా !

మీ ఆతిథ్యానికి సర్వదా కృతజ్ఞురాలిని. కృష్ణ స్వభావం నాకన్నా నీకే తెలుసు. కానీ ఫ్రెండ్‌గా వ్రాస్తున్నా. కృష్ణ హృదయంలో నీకు తప్ప మరి ఎవ్వరకీ స్థానం లేదు. అది నాకు బాగా తెలిసింది. కృష్ణ నిన్ను ఎంతగా కోరుతున్నాడంటే... మరి కొన్నాళ్లు మీరు ఇలాగే వుంటే కృష్ణ మరి నీకు దక్కడు. కృష్ణ నిన్ను దూరం చేసుకోకుండానే నువ్వు కృష్ణకు చేరువవ్వాలి. ఆఁ ఇక నీ తీయని శిక్ష చాలు.

రేవతి.

ఉత్తరం చదివి కృష్ణవైపు చూసింది. కృష్ణ కళ్ళు మూసుకు పడుకున్నాడు.

'బావా!' అంది మెల్లగా. కృష్ణ కళ్ళు తెరిచాడు. ఎందుకన్నట్టు చూశాడు.

'చలిగా' వుంది అంది.

కృష్ణ కంగారుగా'పడుకో, రగ్గు కప్పుతా' అన్నాడు.

బృంద కళ్లు మూసుకు పడుకుంది.

రగ్గు తెచ్చి కప్పాడు. కాని బృంద యింకా వణుకుతూనే వుంది.

'ఇంకా చలిగా వుందా బృందా?' అన్నాడు కంగారుగా.

రగ్గు తొలగించి కృష్ణ కేసి చూసింది. కృష్ణ ఏమిటన్నట్టు చూశాడు. బృంద రేవతి ఉత్తరం కృష్ణ చేతిలో పెట్టి తిరిగి రగ్గు కప్పేసుకుంది. కృష్ణ ఉత్తరం చదివాడు. బృందవేపు చూశాడు. నిండుగా కప్పేసుకుంది.

కృష్ణ లైటు ఆర్పి,'బృందా!' అన్నాడు. కాని బృంద పలుకలేదు. కృష్ణలో ఇక నిగ్రహం లేదు. ఇరువురి మనసులూ ఒకేలా ఉన్నాయి. దుప్పటి తొలగించి తనూ బృంద ప్రక్కలో చేరి ఇరువురికి కలిపి కప్పేశాడు.

అమెరికాకి జాబు

అమెరికాకి ఎగిరిపోయిన
మై డియర్ లక్ష్మీపతీ! ఇలాగ
ఉందోయ్ నా పరిస్థితి
నా చాలీ చాలని జీతం నా చేత
పాడిస్తున్నది రోజూ విప్లవగీతం!
ఈ దేశంలో
ప్రాచీన సంస్కృతికి
ఇస్తారోయ్ ఎక్కువ విలువ
ఎక్కువయినాయోయ్
నాయకుల వాగుళ్లు!

కాని, వారు కనిపెట్టలేదు
సంసారంలో దిగుళ్లకు
సమాజంలో తెగుళ్లకు
సరిఅయిన విరుగుళ్లు
ఇంకా నాబోటివాళ్లు
ఎక్కువగా మాట్లాడ్తే
కుట్టేస్తారోయ్ మా నోళ్లు!
ఇవాళ నీ పొజిషన్

కవిత్వానికే ఒక యెమోషన్
నాకు సుఖం మిగిలినా
మిగలకపోయినా
అమెరికాకి ఎగిరిపోయిన
నీలాంటి వాళ్లని
తల్చుకుంటూ కవిత్వం
పాడుకుంటూ ఉంటా
వీలైతే అక్కడి వింతలు
తిరుగు టపాలో రాయి!

— చివుకుల రామేశ్వర్

పాలాక్షుని డైరీ

పిల్లల్ని నిద్రపుచ్చే రికార్డు!

స్త్రీ గర్భిణిగా వున్నప్పుడామె కడుపులో ఏయే స్వరాలు, శబ్దాలు పుడ్తాయో అవన్నీ జపాను దేశంలో వైద్య విజ్ఞానం విని, టేపు చేసి, ఆ శబ్దాల వల్ల తల్లి గర్భంలో శిశువు హాయిగా వుంటోందని పసికట్టి, అటువంటి శబ్దాలతో స్వరాలతో వో రికార్డు తయారు చేశారట. పసిపిల్లలేడుస్తుంటే యీ రికార్డు వేసి వినిపిస్తే టక్కున ఏడుపు మాని నిద్ర పోతారట.

పాము కాటుకి బలైన దంపతులు!


సీడప్ అనే వూరిలో నాగ పంచమి పండుగ అని వో దంపతులు పాము పుట్ట వద్ద తమకు సంతానం కావాలని పూజ సారంభించారట. కాస్సేపటికి పుట్టలోంచి వో పాము బయటికి వచ్చి పడగ విప్పి బుస్సున లేచి, ఆ పూజచేస్తున్న ఆమెను కరచి, అంతతో సంతృప్తి చెందక ఆతని మీద కూడా లేచిందట. ఆతను చాలా ప్రయత్నించి తప్పించుకోలేక పోయాడట. ఆ పాము అతన్ని కూడా కరిచి, మిగతా జనాన్ని భయపెట్టి పుట్టలోకి సరసర వెళ్లి పోయిందట. సంతాన భిక్ష పెట్టమని ప్రార్థించుకోడానికి వచ్చిన ఆ యిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు పోగొట్టుకున్నారట.

స్వేదంలో సుగంధం!

మనిషిని కామోద్రేకునిగా చేసే శక్తి చమటలోని వో రకం వాసనకున్నదని ఇంగ్లండుకు చెందిన వార్విక విశ్వవిద్యాలయం కని పెట్టిందట. డాక్టర్ జార్జ్. హెచ్. ఆడ్ అనే ఆయన మనిషి శరీరం నుంచి పుట్టే చమటలో ఏండ్రోస్టెనాల్ అనే ఒక రకం పదార్థముంటుందనీ, ఇది లైంగిక పుద్రేకాన్ని కలిగించే శక్తి కలదనీ, యీ ఏండ్రోస్టెనాల్‌ను శుద్ధ పరిస్తే చందనం వాసన యిస్తుందనీ అన్నారట.

టెలివిజన్‌లో అమెరికా పైచెయ్యి!

ప్రపంచంలో టెలివిజను అధికంగా ఉపయోగించే దేశం అమెరికా అట. ఆ దేశంలో తొమ్మిది కోట్ల ముప్పయి లక్షల టెలివిజను రేడియోలు జనులుపయోగిస్తున్నారట. ఆ తరువాతి స్థానం రష్యాదట. ఆ తరువాతి స్థానం కెనడా. కెనడా తరువాత జపాను, ఆనక ఆస్ట్రేలియా అట. మన దేశం అసలు లెక్కల్లోకి వస్తుందో రాదో మరి!



15 ఏళ్ల బాలికపై అత్యాచారం!

తల్లి, తండ్రి కూలి పనికి వెళ్లి తిరిగి రానందువల్ల థానా జిల్లాకు చెందిన తుర్భి గ్రామంలో గోషియాబి అనే పదిహేనేళ్ల పిల్ల వంటరిగా వుందట. ఆ పల్లెలో కల్లు అమ్మే గంగూభాయ్ అనే ఆమెకు యీ సంగతి తెలిసి కొంత మంది దగ్గర డబ్బు తీసుకుని ఆమె యింటి మీదికి పంపిందట. ఆ వచ్చిన నలుగురిలో యిద్దరు పోలీసు కానిస్టేబుళ్లట. ఆ నలుగురూ గోషియాబి యింటి తలుపు పగులకొట్టి ఆమెను అమానుషంగా, రాక్షసంగా, భయంకరంగా చెరచి, తమ కామ వాంఛ తీర్చుకుని వెళ్లి పోయారట. మర్నాడు ఆ యిద్దరు పోలీసులూ తమ డ్యూటీ దుస్తులలో వచ్చి, యీ విషయం రిపోర్టిస్తే చంపేస్తామని బెదిరించారట. అయినా ఆమె తలిదండ్రులు రిపోర్టిస్తే విచారణకు వచ్చిన పోలీసు అన్ని విషయాలు యథా తథంగా రికార్డు చేయలేదట. చివరికి ఆమె చేతులు మీద, మెడ మీద, గుండె మీదా, తొడల మీదా వున్న గాయాలు కూడా పోలీసు డాక్టరు తన రిపోర్టులో తీసుకోలేదట.

ఏడ్చు యీనిందంటే...!

హిమాచల ప్రదేశ్‌కు చెందిన ఉనా జిల్లా గ్రజత్ గ్రామంలో నిర్మల అనే అమ్మాయిని పోలీసులు అరెస్టు చేసి నేరం ఒప్పుకో అని నాలుగు బాదులు బాదారట. అసలు నే జేసిన నేరమేమి అనడిగితే, నువ్వు పక్కింటి అమ్మాయిని బలాత్కరించి కడుపు చేశావు అన్నారట. నేను ఆడదాన్ని. మరో ఆడదానికి కడుపు చేయడమేమిటి మొర్రో అన్నా వినక ఆమెను లాక్కు పోయారట. డాక్టర్లామెను పరీక్షించి, నిర్మల నూటికి నూరు పాళ్ళు ఆడదేనని రూఢి పరచారట. అసలు విషయమేమంటే, పోలీసు ఇనస్పెక్టరు గారు ఆ పిల్లను అనుభవించారట. కానీ అనుకోనివిధంగా ఆ పిల్ల గర్భవతి అయ్యేసరికి ఏం చెయ్యాలో తోచక యీ నేరం నిర్మల మీద తోసేసి ఆమెలో పురుషావయవాలు వున్నట్టు డాక్టర్ల ద్వారా నిరూపిద్దామని ప్లాను వేసుకున్నాడట. ఈ ప్లాను తాను అనుకున్న విధంగా జరగక కథ అడ్డం తిరిగిందట. ఇదే ఇనస్పెక్టరు ఒక అమ్మాయిని పోలీస్టేషనుకు లాక్కొని వచ్చి, ఆమె మర్మావయవంలో లాఠీని పొనిచ్చి ఆనందించాడన్న నేరం మీద వుద్యోగం నుంచి తొలగింపబడి, రాజకీయ రంగంలో తనకున్న పలుకుబడితో తిరిగి అదే స్థానాన్ని అదే చోట పొందాడట. అయ్యా! యిదీ కథ!

మువ్వల  మురళి

సీరియల్ — ఆర్. సంధ్యాదేవి

(గతసంచిక తరువాయి)

జరిగిన కథ _14 : పి. యు. సి. పాసయిన మల్లిఖార్జునరావు చెల్లెలు హరితకు, తెచ్చిన ఏ సంబంధమూ నచ్చటంలేదు. తన పెద్ద మామయ్య శంకరంగారి కూతురు లీల పెళ్ళికి మద్రాస్ వెళ్తుండగా ఆమెకు ట్రైన్‌లో 'కృష్ణసుమంత్'తో పరిచయమేర్పడుతుంది అతని అందాన్ని మనసులో మెచ్చుకొంటుంది. మళ్ళీ అతను లీల పెళ్ళిలో కనబడ్డప్పుడు ఆమె కలవరపడుతుంది. మామయ్య కొడుకయిన కుమార్ భార్య శైలజ కోరగా ఆమెతో బలభద్రరావుగారింటికి వెళ్తుంది హరిత విజయమ్మ, బలభద్రరావు గార్ల ఏకైక పుత్రుడే ఈ కృష్ణసుమంత్ అని తెలుసుకుంటుంది హరిత విశాఖపట్నంలో లాయర్‌గా పనిచేస్తున్న కృష్ణసుమంత్‌కి రామనాథం మేష్టారు ద్వారా పరిచయమైన తండ్రిలేని రోజాను, ఆమె తల్లి సీతమ్మను సంరక్షిస్తుంటాడు. తన ఫ్రెండ్ తమ్ముడికి ఉద్యోగం వేయించమని అడగటానికి వస్తాడు మల్లిఖార్జునరావు అతనికే విషయమూ మరునాడు చెబుతానని చెప్పి, వచ్చేటప్పుడు హరితను కూడా తీసుకురమ్మని వాళ్ళని డిన్నర్‌కి ఆహ్వానిస్తాడు కృష్ణసుమంత్. మల్లిఖార్జునరావు చాకచక్యంగా హరితను డిన్నర్‌కు తీసుకువెళ్తాడు. కృష్ణసుమంత్ ఫ్రెండ్ శాస్త్రి ద్వారా అతితల్లిదండ్రులని అడ్రస్ కనుకొని, వెళ్ళి హరిత పెండ్లి విషయం మాట్లాడివస్తాడు మల్లిఖార్జునరావు. కృష్ణసుమంత్ తల్లిదండ్రులు వచ్చి, హరితతో అతని పెళ్ళి నిశ్చయం చేసి వెళ్తారు. కృష్ణసుమంత్, హరితల వివాహం అతివైభవంగా జరిగిపోతుంది. కొన్ని కారణాలవల్ల కృష్ణసుమంత్, హరితల మధ్య ఘర్షణలు మొదలౌతాయి. రోజా తల్లి చనిపోగా, ఆమె కర్మకాండలన్నీ కృష్ణసుమంతే జరిపిస్తాడు. రోజా కృష్ణసుమంత్‌ల మధ్య అక్రమ సంబంధం ఉన్నదని ఒకామె ద్వారా తెలుసుకొన్న హరిత, భర్తను నిలదీసి అడుగుతుంది. అతని నుండి ఏ సమాధానం రాకపోయేసరికి, తన అన్నగారు వాళ్ళ వూరినుండి రాగానే వాళ్ళదగ్గరకు వెళ్లిపోవడానికి నిశ్చయించు కొంటుంది హరిత. ఈలోగా తను వుంటున్న వీధిలోని వాళ్ళంతా సూటిపోటి మాటలతో కాకుల్లా పొడుస్తుంటె భరించలేక కృష్ణసుమంత్ ఇంటికి వచ్చినరోజాను అతను తన గెస్ట్‌రూంలో వుంచుతాడు. హరిత ఇంటి విషయాలు పట్టించుకోకుండాముభావంగా ఉండటం చూసి కృష్ణసుమంత్, ఆ ఇంటి బాధ్యతలు అన్నీ రోజాకే అప్పగించేస్తాడు. రోజా కృష్ణసుమంత్‌ల చనువును చూసి సహించలేక, తను ఆ ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నట్లు ఉత్తరం ద్వారా తెలియజేసి వెళ్లిపోతుంది హరిత. చెల్లెలి సంసారం ఎలాగైనా చక్కదిద్దాలని ప్రయత్నిస్తుండగా, అనుకోని విధంగా ఓ ఖూనీకేసు నెత్తిమీదపడి జైలుపాలవుతాడు మల్లిఖార్జునరావు. లాయర్ కృష్ణసుమంత్ కోర్టులో మల్లిఖార్జునరావు తరఫున వాదించి, తన తెలివితేటలతో అతను నిర్దోషిగా నిరూపిస్తాడు.

ఒక్క క్షణం భార్యవైపు అయోమయంగా చూశాడు. అబ్బా! ఈ ఆడవాళ్ళు వున్నారే, ఒక్కోమాట ఎలా మాట్లాడతారు అంటే గుండెలని నిలువునా చీల్చేస్తున్నట్లు వుంటాయి ఆ మాటలు వింటుంటే. అందమైన అమ్మాయిలకు వేరడేసి కళ్ళు ఇస్తాడు భగవంతుడు. ఎందుకు? ఆ కళ్ళతో నిజాన్ని చూడలేరు.

కృష్ణసుమంత్ భార్యవైపు కొద్దిక్షణాలు అలాగేచూసి, "ఇంతకూ నువ్వు మద్రాస్ వస్తావా ? రావా ?" అడిగాడు.

"రాను. రావలసిన అవసరం నాకులేదు. మన మధ్య వున్న ఆ బంధం ఏనాడో తెగిపోయింది. హరిత ఏనాడో చచ్చిపోయింది. ఇక మన మధ్య ఎలాటి సంబంధం లేదు." అంది చేతుల్లో ముఖం దాచుకుని భోరున ఏడుస్తూ.

కొద్దిక్షణాలు తరువాత దుఃఖం దిగమింగకుని, మెల్లగా తల ఎత్తి చూసింది. అతను అక్కడలేడు. ఎప్పుడు వెళ్లిపోయాడో ఆమె గుర్తించలేదు. దుఃఖం ఆగక మంచంమీద పడిపోయింది ఏడుస్తూ.

47

అతను వెళ్ళిన నాలుగవ రోజు హరితకు రిజిష్టర్ కవర్ వచ్చింది. సంతకం చేసి ఆశ్చర్యంగా చూసింది. బలభద్రరావుగారి పేరు వుంది ఫ్రమ్ అడ్రసు చూస్తే. కవరు చాలా బరువుగా వుంది. తన గదిలోకి వెళ్లి కవరు చింపి చూసింది. ముత్యాల్లాంటి దస్తూరీతో వ్రాసి వుంది ఆ కాగితాల నిండా.

* * *

బలభద్రరావుగారు, విజయమ్మల పెళ్లి అయి పదిహేను సంవత్సరాలుఅవుతుంది. వారికి పన్నెండుసంవత్సరాలఅబ్బాయికృష్ణసుమంత్. అతనికి వాళ్ల తాతగారు జోగయ్యనాయుడు గారి దగ్గర చాలా చనువు. జోగయ్యనాయుడు గారికి ఇద్దరే కొడుకులు. పెద్దకొడుకు బలభద్రరావుగారు, చిన్నకొడుకు దక్షిణామూర్తిగారు. పెద్దకొడుకు వ్యాపారం చేస్తుంటే, చిన్నకొడుకు బెజవాడలో ఉద్యోగం చేస్తుండేవాడు.

కృష్ణసుమంత్‌కి వాళ్ళ చిన్నాన్న దగ్గర చాలా చనువు. అతనికీ ఈ అబ్బాయి అంటే





మువ్వల మురళి

చాలా ప్రాణం. వూరునుండి ఎప్పుడువచ్చినా కృష్ణకోసం ఏవోకొని తెచ్చేవాడు.

జోగయ్యనాయుడు గారికి చాలా ఆస్తి వుంది. వాళ్ళవూళ్ళోనే శివయ్య అనే అతను వుండేవాడు. కులంతక్కువ అని ఆ వూళ్ళో ఎవరూ అతన్ని భోజనానికి గాని, దేనికీ పిలిచేవారుకాదు. ఆ రోజుల్లో అంత పట్టుదలగా వుండేవారంతా ! ఒక్కకట్టుమీద వుండేవారు.

శివయ్యకు ఒక కూతురు వుండేది, పేరు సీతాలక్ష్మి. దక్షిణామూర్తి రోజూ వాళ్ళ యింటికి వెళ్ళటం, ఎవ్వరూ అంత గమనించ లేదు. వూరునుండి రాగానే ముందు అక్కడికే వెళ్ళటం తండ్రికి, అన్నగారికి ఎవ్వరికీ తెలియదు.

ఆరోజుల్లోనే రామనాథం మాష్టర్‌గారు తెలుసు, వీళ్ళ కుటుంభానికి.

ఒకరోజు దక్షిణామూర్తి ఎవ్వరికీ చెప్పా చెయ్యకుండా, సీతాలక్ష్మిని గుడిలో పెళ్ళి చేసుకుని యింటికి తీసుకు రా వ ట ం తో, జోగయ్యనాయుడిగారికి కోపం కట్టలు త్రెంచుకుని ఉగ్ర స్వరూపం దాల్చారు. ఫలితం దక్షిణామూర్తి, అతని భార్య ఆ గుమ్మంలో అడుగుపెట్ట కూడదనీ, ఆస్తిలో చిల్లిగవ్వ కూడా ఇవ్వననీ ఖశ్చితంగా చెప్పేశారు. ఆ భార్యా భర్తలు ఇద్దరూ వెళ్ళిపోయారు.

ఆయన తన పెద్ద కొ డు కు ని పిలిచి, వాడ్ని ఈ జన్మలో గుమ్మం ఎక్కనివ్వవద్దని చేతిలో చెయ్యి వేయించుకుని ప్రమాణం చేయించుకున్నారు. రెండు యిళ్ళు, రెండు లక్షల రూపాయల ఖరీదు చేసే భూములు అన్నీ మొత్తం పెద్దకొడుకు పేరున వ్రాయించేశారు.

ఈ సంగతి శివయ్యకు కూడా తెలియదు. 'నాకేం తెలియదు'అంటూ జోగయ్యనాయుడు గారి కాళ్ళమీద పడి ఏడ్చాడు.

ఆ తరువాత జోగయ్యనాయుడుగారు, యింటి పరువు పోయింది అన్న బెంగతో మంచంపట్టి మూడు నెలలకి మరణించారు. దాంతో బలభద్రరావుగారికి తమ్ముడు అంటే మరీ కోపం, కసి పెరిగిపోయాయి. జీవితంలో వాడి ముఖం చూడకూడదని గట్టిగా నిశ్చయించుకున్నారు.

కృష్ణసుమంత్ చిన్నప్పుడు ఎప్పుడో ఒకసారి 'చిన్నాన్న'అని అంటూంటే కొడుకుని కోపంతో గట్టిగా కొట్టి, వాడి మాట నువ్వు ఎప్పుడైనా ఎత్తితే చంపేస్తాను అంటూ కోపంగా చెప్పారు. ఆ రోజు నుండి ఎప్పుడూ దక్షిణామూర్తి మాట ఎత్తలేదు. ఇంట్లో అంతా అతని మాటే మర్చిపోయారు.

బలభద్రరావుగారి దృష్టిలో తమ్ముడు చచ్చిపోయిన వాడితో సమానమే ! తమ్ముడు మాట ఎవరైనా ఎత్తితే, తింటున్న అన్నం కంచం నేలకేసి కొట్టి మరీ వెళ్ళిపోయేవారు.

కృష్ణసుమంత్ మనసులో చిన్నప్పటినుండీ ఈ విషయం బలంగా నాటుకుపోయింది.


* * *

ప్రియమైన వదినకు

నమస్కరించి వ్రాయునది !

నాన్నగారయిన దక్షిణామూర్తి, అమ్మ సీతాలక్ష్మికి నేను గారాల ఏకైక పుత్రికను. మాకు ఆస్తులు లేకపోయినా, మాకు ఏలోటు లేకుండా రోజులు హాయిగా గడిచిపోతున్నాయి. నేను తల్లిదండ్రుల దగ్గర గా రా బ ం గా పెరిగాను. నేను బి. ఏ చదువుతుండగా నాన్నగారు పోయారు. మిగతా చదువు ఎలాగో పూర్తిచేశాను. యింట్లో డబ్బులేదు.అమ్మా, నేనూ చాలా అవస్థపడిపోయాము. మధ్యలో చదువు ఆపేస్తాను అంటే వినలేదు అమ్మ. వైర్‌బ్యాగ్స్ అల్లిన డబ్బుతో ఎలాగో యిల్లు గడుపుకు వచ్చింది. రాను రాను అమ్మ ఆరోగ్యం దెబ్బతింది. నాన్నగారు తెలిసివుండటం వలన రామనాథం మాష్టర్‌గారు మాకు కాస్త సాయంగా నిలిచారు. నాన్నగారు వున్న రోజుల్లో నేను ఎన్నోఆశలు పెంచుకున్నాను. నాన్నగారు పోయాక నేను కట్టుకున్న ఊహాసౌధాలు అన్నీకూలిపోయాయి. నేను నిరాశగా, నిస్పృహగా రోజులు గ డ ప సా గా ను. నేను ఉద్యోగం కోసం ప్రయత్నించాను. రామనాథం మా ష్ట ర్ గా రు కూడా వారికి తెలిసిన వాళ్ళ ద్వారా ప్రయత్నించసాగారు. అయినా ఫలితం శూన్యం.

నాకు ఉద్యోగం దొరకటంలేదు అన్న బెంగ ఒకటై, అమ్మ ఆరోగ్యం పూర్తిగా పాడైపోయింది అన్న బెంగతో నాలో నేనే


"ఓహ్, ఏమా అందం!"
మిమ్మల్ని చూసి అందరూ మెచ్చుకునేందుకు
మధురా బట్టలు.
(పాలియెస్టర్ మిశ్రిత మధురా బట్టల విస్తృత శ్రేణిలోని
ప్రతి అంశం అందం చిందించేదే. ఆ రంగులు,
ఆ ప్రింట్లు, ఆ డిజైన్లు, ఆ నాణ్యత, ఆ ధర...ఓహ్!)
మధురా బట్టలు
మధురా కోట్స్ ఉత్పాదన

కుని లిపోసాగాను. నాకు ఉద్యోగం దొరకితే అమ్మని డాక్టర్‌కి చూపించి, మందులు కొని, అమ్మ ఆరోగ్యం కుదుటపడేలా చెయ్యాలని నా ఆశ. ఒక్కసారి అమ్మ దగ్గర అన్నాను, "పెద్దనాన్న ఎక్కడ వున్నారో తెలుసా? వెళ్ళి అడిగితే సాయం చేస్తారేమో!" అని. అమ్మ ఆ మాట వినటంతోనే కోపంతో నన్ను చెంపదెబ్బ కొట్టింది. "ఆ మాట మళ్ళీ ఎత్తావంటే చంపేస్తాను. మీ నాన్నని అంత అసహ్యించుకున్న మనుష్యులమాట మళ్ళీ ఎత్తావంటే నేను ఎందులోనైనా పడి చచ్చిపోతాను" అంది. అప్పటినుంచీ ఆమాట ఎత్తడానికే భయపడేదాన్ని.

రామనాధం మాష్టర్‌గారి ద్వారా నాకు కృష్ణసుమంత్ పరిచయం అయ్యాడు. 'అతనికి ఆ వూళ్ళో మంచి పేరు వుంది. తలుచుకుంటే ఏదైనా ఉద్యోగం ఇప్పించ గలరు' అన్న నమ్మకం నాలో బాగా ఏర్పడింది. అతని పెద్ద తరహా, మంచి మనసూ నాకు నచ్చాయి. కృష్ణసుమంత్ మా ఇంటికి తరచూ వస్తుండేవాడు. అమ్మని టాక్సీలో శాస్త్రిని ఇచ్చి హాస్పటల్‌కి పంపించేవారు.

మువ్వల మురళి

శాస్త్రిమాకు ఏం కావలసినా రోజూవచ్చి చూసి వెళ్ళేవాడు. కృష్ణసుమంత్ ప్రతి రోజూ వచ్చి వెళ్ళేవాడు. అమ్మ ఆరోగ్యం సరిలేదనీ, అమ్మ బాగు అయ్యేదాకా నన్ను ఉద్యోగం చెయ్య వద్దని చెప్పారు. రామనాధం మేష్టర్‌గారు కూడా నాకూ, అమ్మకు చెప్పారు— కృష్ణసుమంత్ ఎలా చెపితే అలావినమని. అందుకు అమ్మా, నేనూ అంగీకరించాం. మేము వుంటున్న యిల్లు మార్పించేసి వేరేయిల్లు తీసుకుని మమ్మల్ని అందులోకి మార్పించేసి, ఇంటిఖర్చు సమస్తమూ అతనే భరించసాగాడు. నాకు, అమ్మకూ అర్థం కాలేదు. ఇది అంతా అతని మంచి మనసు అనుకున్నాం.

ఒకరోజు అతను నాచేతికి డబ్బు యిస్తూ అన్నాడు—"నేను నీకు పరాయివాడ్ని కాదు. ఈ సంగతి నీకు తరువాత తెలుస్తుంది." అన్న అతని మాటలే నా చెవుల్లో ప్రతిక్షణం మారుమ్రోగేవి. ఆ మాటలకి అర్థం తెలుసుకోవాలని నా మనసు కొట్టుకునేది.

ఒకరోజు అమ్మకు అనుమానం వచ్చింది. 'ఆ అబ్బాయి నీకు తెల్సా! మనపై ఎందుకింత అభిమానం చూపిస్తున్నాడు?' అని— నాకు ఎప్పుడూ అతని చిరునవ్వు ముఖమే గుర్తువచ్చేది. ఆ కళ్ళల్లో నాపై అనురాగం కురిసేది. అతని మాటలు, చూపులు తోడ బుట్టిన చెల్లెల్ని అపురూపంగా చూసే అన్నయ్య చూపుల్లా వుండేవి. నాకు ఆ చూపులు, ఆ మాటలు అంటే ఇష్టం. నాకూ ఇలాటి అన్నయ్యవుంటే? నాకు ఇక జీవితంలో కావలిసింది ఏముంటుంది? నా కళ్ళు ఎప్పుడూ అతని రాక కోసమే వేచి చూసేవి. అతని మాటలు పదే పదే వినాలని నా చెవులు ఆత్రపడేవి.

నేను అతనితో 'మందులు కొని ఇస్తాను' అంటే కూడా వెళ్ళాను ఓరోజు అప్పుడు మాష్టర్‌గారు అమ్మదగ్గర అన్నారట "వాళ్ళు అలా ఇద్దరూ కలిసి వెళ్తుంటే ముచ్చటగా వుంది" అని. అంతే! అమ్మకు పాతజ్ఞాపకాలు చుట్టు ముట్టేయట. అతను బలభద్రరావు గారి కొడుకు ఏమో! పోలికలు కాస్త అలా వున్నాయి అని తనలో తాను బాధపడినదట.

(47వ పేజీ చూడండి)

హార్లిక్స్
మీకు ఎక్కువగా అవసరమయినప్పుడు శక్తినిచ్చే కీలకపోషక పదార్థం.







గర్భవతిగా ఉన్న కాలంలో

గర్భిణీ స్త్రీకి మంచి సమతూకంలో ఉండి, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం అవసరం. అందువల్లనే గర్భిణీగా ఉన్నప్పుడు హార్లిక్స్ ఆదర్శప్రాయమయిన ఆహారం. ఇది తల్లికి, పిల్లకి కూడా శరీర నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు, కార్బొహైడ్రేట్లు సరిఅయిన సమతూకంలో సమకూరుస్తుంది. రాత్రిళ్ళు సేవించిన మలబద్ధకం ఉండదు. ఉదయమే నిస్సత్తువగా ఉండటం పోతుంది.

అస్వస్థత / అస్వస్థనుంచి కోలుకునే కాలంలో

జబ్బు చేసినప్పుడు మీ శరీరం ఎంతో విలువయిన మాంసకృత్తులు, పోషక పదార్థాలు కోల్పోతుంది. దీనివల్ల నిస్సత్తువ ఏర్పడుతుంది. ఈ నష్టాలను భర్తీ చేసేందుకు హార్లిక్స్ తేలిగ్గా జీర్ణమయ్యే రూపంలో శరీర కణాల నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు. శక్తి నిచ్చే కార్బొహైడ్రేట్లు ఖనిజాలు సమకూరుస్తుంది. దీనివల్ల మీరు త్వరగా కోలుకొంటారు. మళ్ళీ జబ్బు పడకుండా తట్టుకునే శక్తి ఏర్పడుతుంది.

ప్రపంచమంతటా డాక్టర్లు సిఫార్సు చేశారు
హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

Hx-4559 Tel 1

"స్వర్గం"లో జయసుధ, శ్రీలక్ష్మి



శోభ – ప్రేతం !

"తెల్లచీర, రవికె ధరించి, ధూతాకారంలో గాలిలో తేలిపోతున్నట్టు అంగలువేస్తూ వచ్చిన సినిమా నటి శోభను నా కళ్ళారా చూశాను," అంటూ శోభ అకాలమృత్యువుకు పాల్పడిన ఇంట్లో ఇప్పుడు నివసించే రామారావు అనే వ్యాపారి ఒక పాత్రికేయునికి తెలియజేశారు. మూడు మాసాలుగా ఆ ఇంట్లో ఉంటూన్న ఆయన "మాది విజయవాడ. మద్రాసులో బియ్యం, పప్పుదినుసులు – కమిషన్ వ్యాపారం చేస్తున్నాను. నాకు అయిదుగురు కొడుకులు, అయిదుగురు కూతుళ్ళు ఉన్నారు. అంతకుముందు టీ నగర్‌లో ఉండేవాళ్ళం. ఆ ఇంట్లో గాలి, వెలుతురు ఆట్టే లేనందువల్ల వేరే ఇంటి కోసం ప్రయత్నిస్తూంటే – అశోక్ నగర్‌లో ఈ విశాలమైన ఇల్లు ఖాళీగా ఉందని తెలిసింది. ఇక్కడ శోభ పోయిన విషయం తెలుసు నాకు. అంచేత, ముందు సందేహించాము. కాని, ఈ ఇంటి ఓనరు, శోభ పోయాక అయిదారువేల దాకా ఖర్చుచేసి, ఈ ఇంట్లో పూజలు, హోమాలు చేయించి, వెల్లవేయించి నాకు అద్దెకిచ్చారు. అయినా, మేము అయిష్టంతోనే ఈ ఇంట్లోకి మకాం మార్చాం. చల్లగాలి కోసం రాత్రిళ్ళు నేను బయట

ఆకారం – తెల్లని దుస్తుల్లో – గాలిలో అంగలు వేస్తున్నట్లు ఈ ఇంటి చుట్టూ మూడుసార్లు తిరిగివచ్చి, నాకు అల్లంత దూరంలో కూర్చుంది. నేను సాయిబాబా భక్తుణ్ణి. వెంటనే నా మెడలోంచి సాయిబాబా డాలర్‌ను తీసి, కళ్ళకద్దుకొని జపించాను. వెంటనే ఆ ఆకారం అదృశ్యమైపోయింది. మర్రోజు ఆ ప్రేతం మా ఆవిడ సూర్యకాంతం పక్కన కూర్చుందిట. ఆవిడ గాభరాతో పరుగున నా దగ్గరికి వచ్చింది. మా ఆవిడా, నేనూ 'తల్లీ, మమ్మల్ని తొందరపెట్టకు. నీకు కొత్తబట్టలు పెట్టి, పూజ చేయిస్తాం,' అని ప్రార్థించాం. అంతే. మాయమైపోయింది. మర్నాడుకూడా అదే సమయంలో – అదే రూపంలో నా దగ్గరగా వచ్చింది. 'నాకు ఈ ఇల్లంటే ఎంతో ఇష్టం. అందుకే దీన్ని వదల

పెట్టడంలేదు. తరచు వచ్చిపోతూంటాను. మీకు గాని, మీ పిల్లలకుగాని ఏవిధమైన ఇబ్బంది కలిగించను,' అని చెప్పి మళ్ళీ మాయమైపోయింది. మా ఆవిడకూ, నాకూ మాత్రమే ఆ ఆకారం కనిపించేది; పిల్లలెవరికీ కనిపించేది కాదు... ఈ ఇంటికి వచ్చాక మా కూతురు సుఖంగా ప్రసవించింది... శోభ మరణించిన గదిలో మాత్రం ఇంతవరకు మేము రాత్రిళ్ళు పడుకోలేదు. పగటి పూట మాత్రమే వెళ్తాంటాం. సెప్టెంబర్ 24 ఉదయం పదిన్నర గంటలప్పుడు పోలీసు అధికారులు కొందరొచ్చారు. ఆ గదిలో కొన్ని పరిశోధనలు చేశారు. అదే రోజు మళ్ళీ మధ్యాహ్నం మూడు గంటలకు వచ్చి, నాలుగింటివరకు పరిశోధనలు జరిపారు. 'ఈ ఇంటికి కొత్తగా వెల్లవేయించింది మీరేనా ?' అని నన్నడిగారు. 'మేం రావడానికి ముందే ఇంటి ఓనరే వేయించారని చెప్పాను," అన్నారు రామారావు.

జాతీయ స్థాయిలో అత్యుత్తమ నటిగా అవార్డు పొందిన శోభ ఆకస్మిక మృతిని ఆత్మహత్యగా లోగడ నిర్ణయించి, దర్యాప్తు ముగించడం జరిగింది. శోభ తల్లి విజ్ఞప్తిపై తిరిగి దర్యాప్తు జరిపే బాధ్యత రాష్ట్ర క్రయిమ్‌బ్రాంచ్ సి. ఐ. డి. శాఖకు అప్పగించబడింది. ఇందుకై ప్రత్యేకంగా ఒక

జి. వి. జి.




Margo
HERBAL TOILET SOAP

ప్రేమతీర్థం

మల్లాది సోమరాజు

(గత సంచిక తరువాయి)

సీత ఉన్నట్టుండి "మనం దక్షిణాది చూసి వద్దాం" అని తన కోరికను తెలియచేసింది. అప్పుడు పెద్దగా పొలం పనులేవి వుండని సమయం. డబ్బులు కాస్త గలగలలాడుతున్నాయి. అయినా, సీత కోరిక ఏదైనా తీర్చటం నా ధ్యేయం. ముందర తిరుపతి వెళ్ళి ఆ ఏడుకొండలవాడి ఆశీర్వాదం అందుకొని, అక్కడ నుంచి వెంకటాద్రిలో బెంగుళూర్ వెళ్ళాం. అక్కడ నుంచి బేలూర్, హళిబీడు, మైసూర్ అన్నీ చుట్టబెట్టి, ఊటీ వచ్చాం. మైసూర్‌కి ఊటీకి మధ్య వున్న నాచురల్ సాంక్చురీ, ఇద్దరం మైమరిచి చూసాం. చిక్కటి అడవిలోంచి బస్సు పోతుంటే సీత పొదలచాటున, చెట్లచాటున ఏ పులో, ఏనుగో కన్పిస్తాయేమోనని ఓపిగ్గా వెతికేది. కొన్ని కుందేళ్ళు, నెమళ్ళు మాత్రం దూసుకుంటూ పారిపోవటమే కన్పించింది. దేశం అంతా ఎండలెండలో వున్నా తనకేమి పట్టనట్లు, చల్లగ యాత్రికులను స్వేద తీరుస్తున్నట్లు వుంది ఊటీ! సీత కోరిక ప్రకారం రెండురోజులు అక్కడే వుండిపోయాం. ఒకరోజు బోటు షికారు, మరొకరోజు ఇద్దరం కబుర్లు చెప్పుకుంటూ చెయ్యి చెయ్యి పట్టుకొని ఊరంతా తిరిగి చూసాం. అక్కడనుంచి కోయంబత్తూర్ వచ్చి, మధురైకి బయలుదేరాము బస్సులో. ఎంతో విశాలంగా వుండే దేవాలయాలు, దారి ఎక్కడ తప్పిపోతామో అన్పించేలా వున్నాయి. ఎత్తైనగోపురాలలో నగరంలో ఎక్కడో ఉన్నా ఠీవిగా కన్పిస్తోంది మధుర మీనాక్షి దేవాలయం. సీతకు ముఖ్యంగా నచ్చింది 'మీనాక్షి సుందరేశ్వరుల కల్యాణ ఘట్టం.'

మధురైనుంచి రామేశ్వరం వెళదామంది సీత. కాని ట్రైన్ పాంబన్ బ్రిడ్జిమీద నుంచి పోతుంటే, భయం వేసి నా చెయ్యి గట్టిగా పట్టుకుంది. చుట్టూ నల్లని చీకటితో రొద చేస్తున్న సముద్రం, తెల్లటి నురగ తప్ప ఏమి కన్పించటంలేదు. చుట్టు సముద్రం చుట్టుకొని భూమితో సంబంధం తెగిపోయినట్లు వుండటంవలన, సీత కెందుకో భయం వేసింది! దైవదర్శనం కాగానే ఇక వెళ్ళిపోదాం – అని తొందరచేసింది. అక్కడ ఇద్దరు ముగ్గురు తెలుగువాళ్ళు మాకు కలిసారు. వాళ్ళంత తిరుచందూర్ వెళుతున్నట్లు చెప్పటంతో, సీత, నేను వాళ్ళతోపాటే తిరుచందూర్ బయలుదేరాము. సీతకు ఆ చోటు చాలా నచ్చింది. అక్కడ కూడా సముద్రం మమ్మల్ని వదలలేదు. దేవాలయం సముద్రం ఒడ్డునే వుండటంవలన, గుడిలో కూర్చుని, సముద్రపు హోయల్ని చూస్తూ చల్లని గాలిని పీలుస్తూ, ఇట్టే కాలం గడిపేయచ్చు. మేము వెళ్ళిన ఆ రోజు "మురుగన్ కల్యాణం" అయిన రోజట. గుడి అంతా చాలా రష్‌గా వుంది. దర్శనం అయిందనిపించుకొని బయలుదేరాము. మళ్ళీ మరో గంటలో కన్యాకుమారి వెళ్ళే బస్ బయలుదేరుతుందని చెప్పటంతో, లాడ్జ్‌కెళ్ళి భోజనం ముగించి బయలుదేరాము.

జరిగిన కథ_6 : పెళ్లి కాకుండనే తల్లి కాబోతున్న కూతురు దీపను పురుడు అయ్యేవరకు తనదగ్గర వుంచుకోమని న్యూయార్క్‌లో ఉంటున్న చెల్లెలు భామిని, అక్కయిన శారదమ్మకు ఉత్తరం వ్రాస్తుంది. ఆమె అనుమతితో శారదమ్మ పొలం వ్యవహారాలను చూస్తున్న చంద్రం ఏర్‌పోర్ట్‌కి వెళ్లి దీపను తీసుకువస్తాడు. దీప వేషధారణను చూసి ఆ పల్లెలోవాళ్ల ఆశ్చర్యంతో వింతజంతువును చూసినట్లు ప్రవర్తిస్తుంటారు. చంద్రం ప్రతీనెలా దీపను తీసుకెళ్లి విజయవాడలోని లేడీడాక్టర్‌కు చూపించి తీసుకు వస్తుంటాడు. తనకు పుట్టబోయేబిడ్డను ఏ అనాథాశ్రమంలోనో జేర్పించి, తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోతానని చెప్పిన దీపనుచూసి నివ్వెరపోతాడు చంద్రం. అలా ఆమె వదలివెళ్లిపోయే పక్షంలో, పుట్టబోయే ఆ బిడ్డను తాను పెంచుకుంటానని చంద్రం శారదమ్మతో చెప్తాడు. దీప బలవంతంమీద, తనకూ సీతకు గల పూర్వ వృత్తాంతాన్ని ఆమెకు చెప్తుంటాడు చంద్రం. చదువు ముగించుకొని ఇంటికి వస్తున్న చంద్రానికి రైల్వేస్టేషన్‌లో సీత పరిచయం అవుతుంది. ఆ తరువాత వాళ్ల పరిచయం దినదినాభివృద్ధి చెందుతుంది. ఓ నాడు చంద్రం తన తల్లిదండ్రులతో సీత అనే పేదపిల్లను ప్రేమిస్తున్నాననీ, ఆమెనే పెళ్లి చేసుకొంటాననీ చెప్పగా వారు నిరాకరిస్తారు. ఎవరి తరఫువారూ అంగీకరించకపోవటంతో, యాదగిరి గుట్టమీద తమకు సన్నిహితులైన కొంతమంది స్నేహితుల సమక్షంలో నిరాడంబరంగా పెళ్లి చేసుకుంటారు చంద్రం సీతలు. కొంతకాలం తరువాత, చంద్రం అమ్మమ్మ చనిపోతూ అతని పేర వ్రాసిన ఆస్తిపాస్తులు ఉన్న పల్లెటూరు వెళ్ళి కాపురం సాగిస్తుంటారు.



''ఎన్నో రోజుల నుంచి వివేకానందుని స్మారక కొండ చూడాలని కలగన్నాను. నా కోరిక తీరింది.'' అంది సీత బస్ దిగగానే దూరంగా కనిపిస్తున్న రాక్‌ను చూస్తూ. కొద్దిగా రెస్ట్ తీసుకొని రాక్ చూడాలని బయలుదేరాము! సీత క్యూలో నుంచుని టికెట్స్ తీసుకొచ్చింది, బోట్స్‌కి! పరిశుభ్రంగా, పాలరాతితో, నల్లరాతితో అందంగా మలచిన చిన్న మందిరం అది. రెండు నిముషాలు ధ్యాన మందిరంలో కూర్చున్నాం ఇద్దరం. సూర్యాస్తమయం వరకు రాక్‌మీదే వున్నాం. వివేకానందుని ఫొటోలు, అతని బుక్స్ కొన్ని నేను తీసుకున్నాను.

ఒడ్డుకు రాగానే జనం అంతా సూర్యాస్తమయం కోసం తలెత్తి ఆశగా చూస్తున్నారు. కాని, ఆ రోజు మబ్బులు వేయటంతో ఎవరికీ కన్పించలేదు.

అక్కడనుంచి బయలుదేరి త్రివేండ్రం వచ్చేసాం. కేరళలో ప్రయాణం చాలా ఆహ్లాదంగా వుంది. కిటికీ దగ్గర కూర్చుని మైమరిచి చూసేది జారిపోతున్న ప్రకృతిని సీత. లోపలికి చొచ్చుకు వచ్చిన సముద్రపు నీరు, పచ్చని పొలాలు, పొడుగ్గా వూగుతున్న కొబ్బరి తోపులు, దూరంగా అక్కడొక ఇల్లు, ఇక్కడొక ఇల్లు. కేరళంతా ప్రకృతి సంపద గనిలా వుంది.

వెళ్ళిన ప్రతిచోటా సీత చాలాసేపు షాపింగ్ చేసేది. తనకు నచ్చినవల్లా తీసుకొని బిల్లులు నాకు అందించేది. గవ్వల బొమ్మల దగ్గరనుంచి కథాకళి బొమ్మల వరకు చాలా సేకరించింది. కంచిలో మెత్తని కంచిపట్టు చీర మటుకు నా బలవంతంమీద కొనుక్కుంది.

ఈ ప్రయాణంలో సీత తమిళం కూడా నేర్చుకొంది కొంచెం. ''సాప్పాట్ ఇరికా!'' అంటూ వచ్చీరాని తమిళంలో తడబడుతూ సీత మాట్లాడుతుంటే సర్వర్లు నవ్వుకునే వారు.

దక్షిణాది చాలా నచ్చింది సీతకు. ''మనం ఒక ఇల్లు కట్టుకొని ఇక్కడే సెటిల్ అయిపోదాం చంద్రా! హాయిగా విశాలమైన రోడ్లు, సిన్సియారిటీ వున్న ప్రజలు, అడుగడుక్కీ దేవాలయాలు, టైమ్‌కి నడిచే బస్సులు. నాకు చాలా నచ్చింది'' అనేది సీత.

మా ప్రేమయాత్ర ముగించుకొని వచ్చేసరికి ... నాన్నగారు, అమ్మగారు వారం

రోజుల క్రితం ప్లేన్ యాక్సిడెంట్‌లో చనిపోయారని తెలిపింది. అంతవరకూ హద్దుల్లేని ఆనందం మా స్వంతం అని విర్ర విగుతున్న నేను కుప్పలా కూలిపోయాను! నాన్న, అమ్మ నన్ను క్షమించి మా మధ్య ఏర్పడ్డ అడ్డుగోడ తొలగి అందరం ఏకమౌతామని ఆశపెట్టుకున్న నాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. నేను కోలుకునేసరికి చాలారోజులు పట్టింది. ఈలోగా ఆస్తి వ్యవహారాలు చూసుకోవల్సిందని, మా ప్లీడర్ దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. నాకు జరిగిన ఈ ఘోర విషాదం తెలిసి, సీత తల్లి దండ్రులు వచ్చారు మమ్మల్ని పరామర్శించ టానికి. ఇద్దరం వాళ్ళను ఆదరంగానే ఆహ్వానించాము. అలాటి కష్టంలో స్నేహితుల, బంధువుల అండదండలు మాకు చాలా అవసరం అన్పించింది. సీతని ఒంటరిగా వదిలి వెళ్ళాలన్న బెంగ కూడా లేదు. హైదరాబాద్‌లో ఆ పనులన్నీ ఎన్నిరోజులు పడతాయోకూడా తెలియదు. సీత తల్లి దండ్రులు అక్కడ కొన్నిరోజులు వుండటానికి ఒప్పుకున్నారు. నేను వెనక దిగులు లేకుండా హైదరాబాద్ వెళ్ళాను.

బోసిగా వున్న మా ఇల్లు, నా మనసు లానే చిన్నబోయి వుంది. అమ్మా, నాన్న నివసించిన ఆ ఇల్లు ప్రతి వస్తువు వాళ్ళను గుర్తుచేస్తోంది.

మా ప్లీడర్ సలహాతోను, నా ఉద్దేశ్యాల ప్రకారం, ఆస్తిపాస్తుల వ్యవహారాలన్నీ తేల్చేసరికి పది, పదిహేనురోజులు పట్టింది. వున్న అప్పులు తీర్చి, బిజినెస్‌లో మా షేర్లు మిగిలిన పార్ట్‌నర్స్‌కి అమ్మేసి, ఆ వచ్చిన డబ్బుబ్యాంక్‌లో వేసాను. మా ఇంటిలోఅమ్మా, నాన్న పేరుతో అనాథాశ్రమం పెట్టించి, ఆ హోమ్ నడపటానికి, బ్యాంక్ నుంచి వడ్డీ అందేలా ఏర్పాటుచేసి, బరువెక్కిన హృదయంతో హైదరాబాద్ వదిలి వచ్చేసాను.

ఆ రోజు భోజనం చేసి, వాకిట్లో వాలుకుర్చీలో కూర్చున్నాను. సీత అమ్మగారు రావటం నేనెందుకో గమనించలేదు

"బాబూ! సీతని కొన్నాళ్ళు మేము తీసుకెళదాం, అనుకుంటున్నాం. అది వట్టిమనిషి కూడా కాదు, ఏదో మా ముద్దు ముచ్చట తీరుతుంది..." అంటూ ఆవిడ ఏదో చెప్పుకుబోతుంటే నేను అర్థం కానట్లు చూసాను. "సీత ఒట్టిమనిషి కాదు"

ప్రేమ తీర్థం

అంటే... ఒక్కసారి ఆనందంతో, హృదయం దడదడ కొట్టుకొంది.

"అలాగే, మీ ఇష్టం..." అని గబుక్కున లోపలికి పరిగెత్తాను.

సీత పడకగదిలోనే వుంది... తన చీర ఇస్త్రీ చేసుకుంటోంది. ఒక్క ఉదుటన ఆమెను కౌగిలిలో బిగించాను.

"ఏమిటిది... హఠాత్తుగా!" అంది సీత మెల్లగా నా చేతులు విడిపించుకుంటూ.

"చెప్పు... ఇంత మంచి "గుడ్ న్యూస్" నాతో చెప్పకుండా, దాచిపెట్టావా? ఇప్పుడైనా నాకు మీ అమ్మగారు చెప్పబట్టి తెలిసింది కాని, ఎన్నాళ్ళు దాచేదానివి!" అన్నాను తెచ్చిపెట్టుకున్న కోపంతో నిష్ఠూరంగా!

సీత నొచ్చికొంది. "అలా అనకు చంద్రా! తల్లీతండ్రీ పోగొట్టుకొని గుండె బరువెక్కి నువ్వుంటే, నేను ఏ మొహం పెట్టుకుని ఈ శుభవార్త చెప్పను." అంటూ కన్నీళ్ళు కార్చేసింది.

"సీతా!" ఒక్కసారి ఆమెను నా హృదయం మీదకు లాక్కుని "దేనికదే సీతా! బాధ, ఆనందం దేనికదే అనుభవించగలదు మనసు. మనం ఆనందంగానే రాబోయే మన బుజ్జి పాపకు స్వాగతం చెప్పాలి సీతా! చెప్పు, ఏకు ఎన్నో నెల. ఇంక ఎన్నాళ్ళు నేను ఓపిక పట్టాలి."

ఇటీవల హైదరాబాద్‌లో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ డి.వి.యస్. రాజుకు సన్మానం జరిగింది. చిత్రంలో లక్ష్మీచిత్ర హరికృష్ణ ఆయనకు పూలమాల వేస్తున్నారు.



సీత చాలారోజుల తరువాత సిగ్గుపడింది. తన ఐదువేళ్ళు చూపించింది.

"ఐదవ నెలా?"

ఔనన్నట్లు తల ఆడించింది.

"ఇంకా ఎన్నాళ్ళు వెయిట్ చేయాలో!..."

మళ్ళీ తన ఐదువేళ్ళు చూపించింది సీత.

"బాబోయ్, చాలా రోజులే! సరే ఇంతటి తీయని వార్త చెప్పినందుకు ఏం కావాలి?"

"ఏం వద్దు!"

"కాడ్‌బరీస్ చాక్‌లేట్స్!"

"ఏయ్! ... ఏడిపిస్తున్నావ్!"

"ఈమధ్య తింటున్నట్లు లేదు. నేను కొన్నవి అలాగే వున్నాయి. మన పాపకోసం దాస్తున్నావా!"

"ఏం కాదు. ఏమి తినబుద్ధి కావటం లేదు."

"అయితే ముందు లేడీడాక్టర్ దగ్గరకు వెళ్ళాలి సీతా మనం ... ఆ తరువాతే మీ వూరికి వెళ్ళేదీ ... నువ్వు వెళ్ళాలనుకుంటున్నావా!"

"నీ ఇష్టం అయితే!"

"నువ్వు వెళ్తానంటే నేను కాదనటం కూడానా! కాని ఒక విన్నపం. ఈ దీనుడిని మరిచిపోయి అక్కడే వుండిపోవద్దు ..."

మరునాడు సీతను తీసుకువెళ్ళి విజయవాడలో లేడీడాక్టర్‌కి చూపించాను. "ఎనిమిక్‌గా వుంది" — అంటూ ఐరన్ కాప్స్యూల్స్, కాల్షియమ్ వ్రాసి ప్రతినెల చకప్‌కి రమ్మంది. సీతను ఆ వూరు పంపటం నాకేమాత్రం ఇష్టంలేదు. పొత్తిగా ఏ మాత్రం వైద్యసదుపాయంలేని పల్లెటూరు. కాని సీత మనసు వెళ్ళాలని ఉబలాట పడుతుంటే వద్దని చెప్పలేక పోయాను. మందులని జాగ్రత్తగా పుచ్చుకోమని, పది, పదిహేనురోజుల్లో వచ్చేసెయ్యమని చెప్పి పంపాను. సీత అన్నిటికి తలూపింది. కాని సీత చెప్పినట్లు పది, పదిహేనురోజులు గడిచినా రాలేదు. నేనే వుండబట్టలేక వాళ్ళ వూరు వెళ్ళాను. "సీతకు ఆ మధ్యే కొంచెం జ్వరం వచ్చి తగ్గిందనీ ఇప్పుడు ప్రయాణం చేయటం అంత మంచిది కాదనీ, ఎలాగు ఆరు నెలలు, వచ్చాయి కాబట్టి, పురుడు



daCunha-S-22 TL

పోనుకువి పంపుతాము'' అన్నారు సీత తల్లి దండ్రులు.

''అలా వీలుకాదు, నాతోనే తీసుకు వెళతాను''అని మొండిగాచెప్పటం బాగుండదని మొహమాటంగా వూరుకున్నాను... కాని, సీత డెలివరీ టైమ్‌కి బందర్ తీసుకెళ్ళాలని మాత్రం చెప్పాను.

''ఆ విషయం మాకు తెలియదా!'' అన్నట్లు చూసారు నా వంక.

''ఇంకా ఎన్నాళ్ళు, మూడు నెలల్లో ఇంటికొచ్చేసెయ్యనూ'' అంటూ సీత నన్ను ఓదార్చింది.

చివరకు నిరాశగానే ఇంటికి చేరాను. నా శరీరం ఏదో పనులు చేస్తూ తిరుగుతున్నా, సీతచుట్టే నా పంచప్రాణాలుచుట్టుకుపోయేవి. కొన్నాళ్ళలో బుజ్జిపాపతో వస్తుందిలే! అప్పుడంతా సందడే! అని నన్ను నేనే ఓదార్చుకొనే వాడిని.

అయితే ఇక్కడ కూడా భగవంతుడు తన కక్ష తీర్చుకున్నాడు. ''ఎనిమిది నిండుతుండగానే, సీతకు నొప్పులు రావటం, పల్లెటూరు నుంచి బందర్ తీసుకొస్తుండగానే దారిలో ఒక మృత శిశువుని కని మరణించింది.'' అన్న వార్త పిడుగుపాటులాగ తాకింది నన్ను! ఒక దెబ్బ నుండి హృదయం ఇంకా కోలుకోలేదు. మరో విఘాతం...పిచ్చిపట్టిన వాడిలా, సీత వూరు వెళ్ళాను. ఎవరైనా నన్ను ఏడిపించటానికి అబద్ధం చెప్పారేమో అనిపించింది. కాని వాకిట్లో ఎదురైంది సీత శవం! కన్నీళ్ళు కార్చే దుఃఖం కాదది. ఏడిస్తే తీరే బాధకాదు నాది ... ఎవరైనా బలమైన దానితో నెత్తిమీద కొడితే ఎలా దిమ్మెరబోతామో, అలా నాకీ ప్రపంచం అర్థం కాకుండా, ఏం జరిగిందో ఏం జరగబోతోందో తెలియలేదు.

''సీతా! ఎందుకిలా చేసావ్! నా కోసం నీ వాళ్ళందర్నీ వదులుకొని వచ్చేసావే! అంత తేలిగ్గా మన బంధం తెంచుకొని పారిపోయావా! నేను కసాయివాడిననుకున్నావా, ఈ దుఃఖాన్ని నేనెలా భరించగలను'' అంటూ రోదించాను చాలారోజులు. నా సీత కోసం కుమిలిపోయాను.

''ఆనాడు సీతాదేవి కనుమరుగు కాగానే, రాముడు పిచ్చివాడిలా విలపించాడుట—మరి నా సీత శాశ్వతంగా దూరం అయింది. మళ్ళీ ఆమె రూపునే చూడలేను కూడా ... మానవమాత్రుడిని, నా మాట ఏమిటి స్వామి''

ప్రేమ తీర్థం

అని పలకని దైవానికి కూడా నా బాధ చెప్పుకున్నాను.

సీత కోసం అందంగా కట్టుకున్న మా ఇల్లు పాడుబడ్డట్లైంది! ఆ ఇంట్లో తిరగాలంటే మనసు అంగీకరించలేదు. ఎప్పుడైనా హఠాత్తుగా సీతవచ్చి తలుపు కొడుతుందేమో అనిపించేది! ప్రతి వస్తువు సీత రాకకోసం ఎదురుచూస్తున్నట్టుగానే వుండేది.... సీత సగం అల్లిన వైర్ బ్యాగ్, తినకుండా దాచిపెట్టిన కాడ్‌బరీస్ చాక్‌లేట్స్, హేంగర్స్‌కి వేలాడుతున్న సీత చీరలు — తమ యజమానురాలిని కోల్పోయామని తెలియనట్లే వుండేవి.

పై వారమే

స్పందన

కొత్త సీరియల్

''కొన్నిరోజులు ఎట్లైనా తిరిగిరా చంద్రం. బొత్తిగా పిచ్చివాడివౌతున్నావ్!'' అని మీ పెద్దమ్మగారు సలహా ఇవ్వటం వలన, మేము నడుపుతున్న హోమ్ కార్యదర్శి ''ఒకసారి వచ్చి ఈ హోమ్ చూసివెళ్ళండి'' అని వ్రాయటం వలన హైదరాబాద్ వెళ్ళాను. అప్పటికి ఏ పాతికమందో చిన్నపిల్లలు చేరారు. అక్కడే నెలరోజులున్నాను. వాళ్ళు నాలాగే అనాథలు, నా అన్నవాళ్ళను కోల్పోయిన నిర్భాగ్యులు అని తలుచుకున్నప్పుడల్లా నా హృదయం గాఢంగా నిట్టూర్చేది! రోజూ ఆ పిల్లలతో ఆడుకోవటం, బయటకు తీసుకువెళ్ళి వాళ్ళక్కావాల్సిన చిన్నచిన్న కోరికలు తీర్చటం చేసేవాడిని. అంతా నన్ను 'మామ' అని ఆపేక్షగా పిలిచేవాళ్ళు!

నేను వెళ్ళిన పదిరోజులకు ఆ హోమ్ మెట్లమీద, ఒక చిన్న బాబుని వదిలివెళ్ళారు ఎవరో. ఏడుపు విని నేను, మా కార్యదర్శి పరిగెత్తుకొచ్చాం. సరిగ్గా నెలకూడా నిండని బాబు పచ్చగా, ఆరోగ్యంగానే వున్నాడు. ఇంత అందమైన బాబుని పెంచుకోలేని ఆ తల్లి అశక్తతకు జాలివేసింది. సంఘం ధిగించిన ప్రేమలోపడి ఎంతమంది హృదయాలు నిశ్శబ్దంగానే రోదించాలో కదా! బాబును చూస్తుండగానే మళ్ళీ సీత గుర్తు వచ్చింది. సీత బతికుంటే, ఈపాటికి నాకు ఇలాంటి బాబుని అందిచ్చేది అనుకున్నాను. ఆ పుట్టబోయే బాబుకోసం మేము కన్న కలలు గుర్తువచ్చాయి.

''మరొకరికి జన్మ నివ్వటం అంటే చావు బతుకుల మధ్య ఊగులాడటం...అంత కష్టపడి కని ఈ బాబుని ఇలా వదిలెయ్యటానికి 'ఆమె' ఎంత గుండెరాయి చేసుకుందో.''

''బాబు పేరేం వ్రాయమంటారు రిజిష్టర్‌లో!''

''కిరణ్'' అన్నాను ఆలోచిస్తూనే.

''బాగుంది ...'' అంటూ — 'ఆయా' అని కేకలేసారు కార్యదర్శి.

''ఈ బాబుని జాగ్రత్తగా చూడు. పాలు కావాలేమో పట్టు'' అంటూ నా చేతుల్లోంచి బాబుని తీసుకొని ఆయాకి అందించారు.

ఆయా ''ఎంత చక్కగా వున్నాడో! ఎవరికి కళ్ళు మూసుకుపోయాయో!'' అంటూ తీసుకెళ్ళింది లోపలికి.

ఆ హోమ్‌లో వున్నన్నాళ్ళు రోజులు తెలియకుండా గడిచిపోయాయి. ముక్కలు ముక్కలు అయిన నా హృదయం ఎవరో అతికించినట్లైంది. ఆనాడే ఒక నిశ్చయానికి వచ్చాను. ''ఓపిక వున్నన్నాళ్ళు ఏదో వ్యవసాయం చేసి, ముసలితనంలో ఈ పసివాళ్ళ మధ్య హాయిగా గడపాలి'' అని.

''చెప్పు దీపా! నీకు పుట్టబోయే ఆ పసికందుని నా కిమ్మని అడిగానంటే అది అర్థం లేని కోరికా! ఒక చిన్న మొక్కని నీళ్ళుపోసి పెంచుకుంటుంటే, అది పూలు, కాయలతో కళకళలాడుతుంటేనే ఆనందంగా వుంటుందే! మన పిల్లల్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతూ వాళ్ళను పెంచుతుంటే చాలదా ఆ సంతోషం ... దురదృష్టవశాత్తూ నువ్వు పెంచలేని స్థితిలో వున్నావు. ఆ అవకాశం నా కివ్వమని ప్రార్థిస్తున్నాను ...''

దీప చెక్కిళ్ళు చల్లగా తడిసివున్నాయి.

చంద్రం మనసులో అంత విషాదం గూడు కట్టుకున్నదని దీప ఊహించలేదు.

''ఏం నా కథ చెప్పి నిన్ను కూడా

బాధించావా!'' మృదువుగా నవ్వుతూ అన్నాడు చంద్రం.

''హౌ సాడ్ చంద్రం ? నీది గుండె కాదు. ఎలా భరించావ్. నాలాటిదయితే పిచ్చిదై యుండేది.''

''ఇంతకీ ... నా కోరిక కాదనవుగా !''


''అలాగే... నా కెటువంటి అభ్యంతరమూ లేదు. ఎక్కడ పెరిగినా ఒకటే. తప్పకుండా నువ్వు తీసుకో.''

''చాలా థాంక్స్ దీపా!'' బరువుగా అన్నాడు చంద్రం.

(ఇంకా వుంది)

శాంసన్ - డిలైలా

'జ్యేష్ఠ'



'రక్తి కెమికల్స్' లాకౌట్‌లో వుంది.

'రక్తి కెమికల్స్' లేబర్ యూనియన్ ఆఫీసు దెబ్బతిన్న తేనె పట్టులా వెలవెలపోతోంది. మొగాల ఎండా ఆకలి మసిలో దీనంగా, మౌనంగా, పాపం పుణ్యం ప్రపంచ మార్గం ఏమీ తెలియని అయిదారేడుల పాపల్లా తమ నాయకుల వద్దకు వస్తూ పోతున్నారు కార్మికులు. పిల్లలకి తిండి పెట్టలేని తల్లుల్లా నాయకులు వాళ్ళని సముదా యిస్తున్నారు, కసురుతున్నారు, తలలు బాదు కుంటున్నారు, చర్చలు చేస్తున్నారు. రక్తి కెమికల్స్ యాజమాన్యం వాళ్ళకి ఇంటర్‌వ్యూ కూడా ఇవ్వటం లేదు.

రెండు నెలల క్రితం ఆనాడు --

రక్తి కెమికల్స్ ఉషారుగా, యువ్వనోత్సాహంలా, బోయిలర్లు, టర్బైనులు, పంప్‌లు, కంప్రెసర్లు, మోటార్లు, మెషిన్‌లు, కార్మికులు, సూపర్ వైజర్లు, ఆఫీసర్లు, టెలిఫోన్లు అందరూ కలిసి శంకర్‌జైకిషన్ ఆర్కెస్ట్రాలా అందమైన అల్లరి చేస్తూండగా, యంత్రాల క్రమశిక్షణనీ, మానవ సృజనా శక్తినీ ప్రకటిస్తూ, గగనమంతా నిండి పొగ కమ్ముతున్న పొడుగాటి చిమ్నీల జయపతాకలతో జయమాలిని డాన్స్‌లా, ఒలింపిక్ మారథాన్ రన్నర్లలా వచ్చేపోయే గూడ్స్ ట్రెయిన్ల చక్ర పద ఘట్టనలతో, శ్రమవేడికి ఉబ్బి పదింతలవుతున్న పెట్టుబడి ఘుమఘుమలతో, ఆరువేల మంది కార్మికుల, ఉద్యోగుల పెంపుడు బిడ్డగా గారాలు, వయ్యారాలు పోలికిస్తూ, మానవ పరిణామం, జీవన వికాసం, నిత్య పురోగమనం వేయి గొంతుకలతో చాటుతూ, రాష్ట్రమంతటికీ శక్తి కేంద్రమై దేశ అంతర్జాతీయ వ్యాపారంలో భాగ స్వామినిగా వెలిగిపోతుండగా --

ఇంట్లో ఈగలమోతగా, గ్రౌతితోకవాటంగా, పరదాలో ఇల్లాలిలా, ఎన్నేళ్ళయినా యెదగని ఆదాయాలతో, అలసటతో, ఆకలితో, తమ శ్రమలో బాధనే తప్ప 'శ్రమైక జీవన సౌందర్యాన్ని' చూసి ఆనందించలేని కార్మికులు అద్దం లేని ఇంట్లోని అందమైన ఆడపిల్లల్లా, పెళ్ళికాని తల్లుల్లా బ్రతుకే బరువై బ్రతుకులు కొనసాగిస్తూండగా --

యూనియన్ నాయకులకీ మేనేజ్‌మెంట్‌కీ సంప్రదింపులు జరుగుతూండగా --

యూనియన్ నాయకుడు జగన్నాధం కాన్ఫరెన్స్ హాల్‌లోంచి బయటకు వచ్చి 'మెరుపు సమ్మె'కు పిలుపునిచ్చాడు. అది సరిగ్గా కార్మికులు 'షిఫ్టు' మారే సమయం. రెండో షిఫ్టు కార్మికులు మూసివున్న ఫ్యాక్టరీ గేట్ల కెదురుగా పోగై సిగరెట్లు, బీడీలు కాల్చుకుంటూ, ముతక హాస్యంతో చికాకుని మరచిపోతూ, కాడి మెడకి తగుల్చుకోడానికి సిద్ధమవుతుండగా --

'మెరుపు సమ్మె' నినాదాన్ని అందుకుని లోపలున్న కార్మికులు ఎక్కడి పని అక్కడ విడిచిపెట్టి, ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కెరటాలుగా అవతలకి వెళ్ళిపోయారు. మెయిన్ గేట్ దగ్గర రెండు షిఫ్టులవాళ్ళూ ఏకమవడం, సమ్మె వార్త నలువైపులా పాకిపోవడం, ప్రక్కనే వున్న మైదానంలో సభ జరగడం... అంతా క్షణాల్లోనే. ఎక్కణ్ణించో ఒక మైక్‌సెట్ వచ్చి జగన్నాధం కాళ్ళ దగ్గర నిలపడింది. "కామ్రేడ్స్, మన ఐక్యతే మన శక్తి; గతంలో మనం ఎన్నిసార్లు సమ్మె చేసినా ప్రతిసారీ విఫలమయ్యాం. అందుకే ఈ మెరుపు సమ్మె అవసరమైంది. మనం మన వర్గ చైతన్యాన్ని సంఘీభావాన్ని ఇంత శక్తితో చూపితే తప్ప యజమాన్యం లొంగదు..." మాట మాటకీ కార్మికులు జయ జయ ధ్వనులు చేశారు.

నోటీసు ఇవ్వకుండా సమ్మె చేయడంలో ఒక 'థ్రిల్' వుంది, విజయావకాశం యెక్కువ. అదొక అహింసాయుత గెరిల్లా దాడి! యాజమాన్యం దాన్ని ఎదుర్కోలేదు. ఎందుకంటే 'రక్తి కెమికల్స్'లో ఉత్పత్తి అలాంటిది. అది ప్రవహిస్తూనే వుంటుంది -- ఇరవైనాలుగ్గంటలూ, మూడు షిఫ్టులూ. పనిలో ఒక్కగంట అవరోధం వచ్చినా కంపెనీకి లక్షల్లో నష్టం వస్తుంది. రసాయన ముడిపదార్థాల పాళ్ళు మారినా, ప్రెషర్లూ టెంపరేచర్లూ అటూ యిటూ అయినా తయారయ్యే సరుకు ఎందుకూ పనికిరాదు. పైగా ప్రమాదాల అవకాశం చాలా యెక్కువ. చూసే నాథుడు లేకపోతే ఎక్విప్‌మెంట్‌లో కొన్ని ప్రేలడమో, కాలడమో, కరగడమో, విరగడమో జరగవచ్చు.

అదే కార్మికుల ధీమా -- ప్లాంట్ ధ్వంసం కావటానికీ ప్రోడక్ట్స్ పాడవడానికీ అవకాశాలు పుష్కలంగా ఉండటంచేత యాజమాన్యం భయపడి కాళ్ళ బేరానికి వస్తుందని! మహా అయితే గంటో, అరగంటో బింకం చూపిస్తారు. తరువాత పనిలోకి రండని తమని బ్రతిమలాడతారు!

కాని వాళ్ళనుకున్నట్లుగా జరగలేదు. గంటల్లో కాదు సరికదా రోజులు గడిచాక కూడా యాజమాన్యం కరగలేదు.

కార్మికులు పని వదలి సమ్మెకు పోగానే భయంతో కొన్ని నిముషాలు 'మూర్ఛ పోయిన' యాజమాన్యం వెంటనే తేరుకుని రంగంలోకి దిగింది. మేనేజర్లతో సహా ఆఫీసర్లు, యూనియన్‌కి చెందని కొన్ని డజన్లమంది కార్మికులు, ఉద్యోగులు ప్లాంటంతా పరుగులు పెట్టారు. భద్రతా చర్యలు తీసుకున్నారు. సూట్లూ, టెరిలిన్ దుస్తులూ విప్పి పడేశారు. బనీన్లు, డ్రాయర్లు, తువ్వాళ్ళు ధరించి అర్జంటు పనులలో దిగిపోయారు. ముఖ్యంగా విదేశాల నుంచి వచ్చి ఎదురుచూస్తున్న ఓడలకి కావలసిన సరుకు తయారీ ఆగకుండా చూసుకున్నారు. రెండు గూడ్స్ రైళ్ళని నింపారు. 'విధేయుల'కు బస, భోజనం ఫ్యాక్టరీలోనే. జీతం మామూలు దానికి మూడు రెట్లు!

అలా గండం గడిచింది.

విజయ గర్వంతో నిషాతో యాజమాన్యం బిగిసి పోయింది. చర్చలు ఆగిపోయాయి. లాకౌట్ ప్రకటించారు.

రోజులు గడిచేకొద్దీ సమ్మెకట్టిన కూలీలు, సమ్మెకట్టిన కూలీల భార్యల బిడ్డల ఆకలి చీకటి చిమ్ముల హాహాకారం, ఆర్తారావం అంటే యేమిటో

కూరంతటికీ తెలిసిపోయింది. ఫ్యాక్టరీ లోపల్నే నివసిస్తూ అత్యవసర ఉత్పత్తుల్ని కొనసాగిస్తున్న ఉద్యోగుల ఇళ్ల ముందర కార్మికులు నిరసన ప్రదర్శనలు చేస్తుంటే లాఠీ చార్జి జరిగింది. పని విసుగెత్తి రిలీఫ్ కోసం సినిమాకి వెళ్లిన ఇద్దరు అలాంటి విధేయులను తన్ని, బట్టలు విప్పేసి బజార్లో వాళ్లచేత పరుగులెత్తించిన పదిహేను మంది కార్మికుల్ని పోలీసులు అరెస్టు చేశారు.

ఫ్యాక్టరీ చుట్టూ బందోబస్తు ఎక్కువైంది.

*　　*　　*

ఈ పరిణామాలకి జగన్నాథం కుమిలిపోయాడు. అతను ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు; కార్మిక, ఉద్యోగ సంఘాల జాయింట్ ఏక్షన్ కమిటీ చైర్మన్. అతను నిప్పులాంటి మనిషి అనీ, యూనియన్ నాయకుడైనా యాజమాన్యం డబ్బు అలా ఉంచి, కార్మికుల డబ్బుకూడా పైసా తినడనీ పేరుపడ్డాడు. అందుకే జీతాలు అందక తనవాళ్లందరూ (ఆరువేలమందీ) మాడిపోతుంటే చూడలేక పోతున్నాడు. యూనియన్ ఎంత ప్రయత్నించినా చర్చల కంగీకరించని యాజమాన్యాన్ని యెలా కలవడమో, లాకౌట్ యెలా ఎత్తించడమో అనునిత్యం ఆలోచిస్తూ నిద్రా తిండీ మానేసి క్షీణించిపోయాడు...

నడుస్తుంటే రోడ్లూ, ఇళ్లూ, చెట్లూ రవి నగాయిచ్ ట్రిక్కులు చేస్తున్న సినిమా దృశ్యాల్లా కనిపిస్తున్నాయి జగన్నాథం కళ్లకి. మనిషి తూలిపోతున్నాడు. ఎలాగో నడిచి రక్త కెమికల్స్ వ్యవస్థాపకుడు, సి అండ్ ఎండి అయిన కిషోర్‌సేన్ ఇల్లు చేరాడతను. 'రక్త భారతి' చాలా పెద్ద ఇల్లు. గేట్ దగ్గరే ఘూర్ఖా ఎదురై జగన్నాథాన్ని అడ్డేశాడు. "సాబ్ లేడు ఇంటిలో". జగన్నాథం కాంపౌండ్‌లోకి చూస్తూ ఉండిపోయాడు. అలా రెండు నిమిషాలు గడిచాయి.

ఒక నాజూకైన స్త్రీ కుక్కపిల్లలతో పరుగులు తీస్తూ ఆడుతోంది లాన్‌లో. ఆ లాన్ నిగనిగలాడుతున్న యవ్వనవతి జుట్టులా నీట్‌గా గర్వంగా ఆమె వొంటి వెలుగుల్లో మెరిసిపోతోంది. దాని మధ్యలో సూటిగా పోతున్న కారుబాట వుంది. బాట చివర గులాబీరంగు వేసివున్న మూడంతస్తుల మేడ; దానిచుట్టూ విరగపూసిన పువ్వులమొక్కలు.

నీరసంతో కళ్ళు బైర్లుకమ్మిన జగన్నాథానికి ఆ స్త్రీ ఎవరో తెలీలేదు. ఆమె మాత్రం ఒక కుక్కపిల్లని తరుముతూ గేట్‌వైపు పరుగెత్తుకొచ్చి జగన్నాథాన్ని చూడగానే ఆగిపోయింది. అతన్ని పోల్చింది. అరనిమిషంసేపు తటపటాయించి, తరువాత సరిగానేవున్న పైట సవరించుకుంటూ గేటుదగ్గరకొచ్చి అతనివైపు బిడియంగా నవ్వింది. గేటు తెరిపించి అతన్ని ఆహ్వానించింది.

జగన్నాథం గొంతు పెగుల్చుకుని "నువ్వేనా భారతీ, కులాసా ?" అన్నాడు. "తప్పదుగా !" నవ్వింది భారతి. ఇద్దరూ ఇంటి దిశగా నడిచారు.

భారతి కిషోర్ భార్య. జగన్నాథానికి కాలేజీలో క్లాస్‌మేట్. ఆమెకు అతనంటే హీరోవర్‌షిప్ వుండేది ఆ రోజుల్లో. ఇప్పుడామె ఒక లక్షాధికారి భార్య. అతను యూనియన్ రాజకీయాల్లో నలిగి నలిగి సన్నపడిన చిన్న ఉద్యోగి కావటంతో ఇద్దరూ కంగారుపడుతూ తడబడుతూ మాట్లాడుతున్నారు ఎన్నో యేళ్ల తర్వాత కలిసి.

లాన్‌లో పేముకుర్చీల్లో ఇద్దరూ కూర్చుని రెండు నిమిషాలు చిన్న చిన్న మాటలేవో చెప్పుకున్నాక, "ఈ సమ్మె యేమిటి జగ్గూ. నోటీస్ లేకుండా మొదలెట్టారుట, దారుణం కదూ" అంది భారతి అందంగా కళ్లు చిట్లించి.

"తప్పలేదు. కిషోర్‌గారు మరోలా మా డిమాండ్స్‌ని అంగీకరించరు. అది సరేగాని రెండు నెల్లుగా లాకౌట్ సాగుతోంది. దివాలా తీయాలని ఆయన ఉద్దేశమా ?"

"ఇప్పుడవన్నీ యెందుకు జగ్గూ. నాకు ఫ్యాక్టరీ గొడవలేమీ తెలియవు" అవలీలగా అబద్ధమాడింది భారతి. నిజానికి కిషోర్ ఏం తలపెట్టినా ఆమెతో క్షుణ్ణంగా చర్చిస్తాడు. ఆ చర్చలలోనే అతనికి తన ఉద్దేశాలూ, ఆలోచనలూ స్పష్టంగా తెలుస్తాయి.

జగన్నాథం ఒకప్పుడు ఆమె హీరో. భారతి ఒక సామాన్య ఉద్యోగుల కుటుంబంలో పుట్టింది. ఇంట్లో స్థితి దుర్భరంగా వుండేదామెకు. ఇంట్లో అందరూ ఎప్పుడూ డబ్బు సమస్యలు, ఆచారాలు, సంప్రదాయాలు, అప్పులు, వడ్డీలు, పెళ్లిళ్ళు, లాంఛనాలు . . అవే మాట్లాడుతూ నిట్టూరుస్తూ అడపాతడపా యేడుస్తూవుండే రోజులవి. కాలేజీ వాతావరణమూ అంతే.

జీవితం ఆముదంలో ఈదుతున్నట్లుండేది. నూతిలో కప్పలా, కుళ్లు కాతవలా వున్న తన జీవితంలోకి ఊహించని వెలుగూ, మరో ప్రపంచమూ తెచ్చాడు జగన్నాథం ఓ రోజున కాలేజీ వేదికమీద, మరో లోకం నుంచి దిగిన మహావీరుడిలా శ్రీశ్రీ గీతాలు ఆవేశంగా పాడుతున్న జగన్నాథాన్ని చూసి అప్రయత్నంగా, స్లీప్ వాకర్‌లా వేదికపైకి నడిచిపోయింది భారతి. అది సెక్స్‌ని మించిన ఆకర్షణ. మద్యపానాన్ని మించిన దివ్య మధుపానం. జగన్నాథం తొణక్కుండా తనపాట పాడేసి, ఆమెచేత మరో గేయం చదివించాడు.

అలా స్నేహితులై, సహచరులై వాళ్లిద్దరూ కాలేజీలో చదివారు. అంతటితో తెగింది తీగ. జగన్నాథం బియ్యే పూర్తిగా ఫెయిలయ్యాడు. భారతికి కిషోర్‌తో పెళ్లైంది. ఆమె సహకారంతో కిషోర్ చిన్న వర్క్‌షాప్ పెట్టాడు. పదేళ్ల తర్వాత 'రక్త కెమికల్స్' పుట్టింది వాళ్లకి. రక్త ప్రొడక్ట్స్ చాలా పరిశ్రమలకి – పేపర్, పెయింట్స్, ఔషధాలు వగైరాలు – కావాలి. కిషోర్ కొన్నేళ్లలో పెద్ద పారిశ్రామికవేత్త అయ్యాడు.

కిషోర్‌ని యెలాగో వొప్పించి కార్మిక సంఘంతో చర్చలకు పంపుతానంది భారతి. జగన్నాథం తృప్తిగా ఊపిరి పీల్చి సెలవు తీసుకున్నాడు.


*　　*　　*

రక్త కెమికల్స్ యాజమాన్యానికీ, యూనియన్ లీడర్లకీ మధ్య చర్చలు మొదలయ్యాయి. ఎంత చెట్టుకి అంతగాలి అన్నట్లు లక్షాధికారి కిషోర్ సేన్‌కి ఫ్యాక్టరీ లాకౌట్‌వల్ల కోటీశ్వరిత్వం దూరమవుతోందనే బెంగవుంది. ప్లాంట్ ఏడుస్తోంది. కాని 'మెయింట్‌నెన్స్' జరగటంలేదు, ఎప్పుడో ఉన్నట్టుండి చతికిలపడుతుంది. ఈ సంగతి అక్కడ సమావేశమైన అందరికీ తెలుసు. కాన్ఫరెన్స్ జరుగుతున్న కిషోర్ మేడమీది హాల్లో ఇరుపక్షం వాళ్లు విసురుతున్న బాణాలు అందుకే చాలా జాగ్రత్తగా కదులుతున్నాయి.

దేశంలోని మిగతా పెద్ద కెమికల్ ఇండస్ట్రీస్ ఇస్తున్న స్థాయికి తమ జీతాలను పెంచాలని ఉద్యోగుల, కార్మికుల డిమాండ్. అడిగినదాంట్లో సగమే పెంచుతామని యాజమాన్యం. కుస్తీ సుదీర్ఘంగా సాగుతోంది

ఉన్నట్టుండి ఉద్యోగుల సంఘపు జాయింట్ సెక్రటరీ అంబాజీ శాయాజీ శాతకర్ణి (ఏ యెస్ యస్) నిలపడి ఉద్రేకంగా ఉపన్యసించసాగాడు. అతను తీవ్రవాదిగా ప్రత్యేకతను పొందుతున్న

[42వ పేజీలో]





'గజదొంగ'లో
ఎన్. టి. ఆర్.



'మానవుడు—మహనీయుడు'లో
శోభన్ బాబు

బంగారులక్ష్మిలో పొట్టేలు పున్నమ్మ హీరో హీరోయిన్‌లు


దేవర్ ఫిలిమ్స్ తొలి తెలుగు చిత్రం "పొట్టేలు పున్నమ్మ"లో నాయకా నాయికలుగా నటించిన మురళీమోహన్, శ్రీప్రియ ఆ సంస్థ తాజా చిత్రం "బంగారులక్ష్మి"లో గెస్ట్‌లుగా నటిస్తున్నట్లు నిర్వహణ బాధ్యతలు వహించే చిత్తూరు ఆనంద నాయుడు తెలియజేశారు. ఆనందనాయుడు స్వస్థలం చిత్తూరు. బి. ఎ., పట్టభద్రుడు. సినిమాలంటే చిన్నప్పట్నుంచీ పిచ్చి. చిత్తూరులో ఔట్‌డోర్ షూటింగ్‌కు ఎవరొచ్చినా — ఈయన తోడ్పడు తూండేవారు. అలా తోడ్పడిన తొలి చిత్రం జగపతివారి 'పిచ్చిమారాజు'. తరువాత చిత్రం యువ చిత్రవారి 'సీతామాలక్ష్మి'. ఈయన తండ్రి మునుస్వామినాయుడుగారు ప్రముఖ వర్తకులు; బెల్లం వ్యాపారం. కొడుక్కి సినిమాల వంక దృష్టి మరలడం ఆయనకి ఇష్టంలేదు. ఒక్కగాని ఒక్క కొడుకని తల్లి ఆదిలక్ష్మిగారు మాత్రం కొడుకు ఆశ తీర్చాలని తాపత్రయపడేవారు. ఆనందనాయుడు మొదట చిత్తూరులో వెంకటేశ్వర థియేటర్ నిర్మించారు. ఆ తర్వాత కొంతమంది మిత్రులతో కలిసి 'శ్రీనివాస పిక్చర్స్' అనే పంపిణీ సంస్థను నెలకొల్పారు. 16 చిత్రాలు రిలీజ్ చేశారు. కాని, ఆర్థికంగా బాగా దెబ్బతిన్నారు. ఆ సమయంలో నటుడు మోహన్‌బాబు ఈయన్ని స్వర్గీయ శాండో చిన్నప్పదేవర్‌కు పరిచయం చేశారు. వారి 'రామా నీ గెలుపు నీదే' చిత్రాన్ని తెలుగులో డబ్ చేశారు నాయుడు. అది మంచి లాభాలు తెచ్చిపెట్టింది. దాంతో చిత్ర నిర్మాణ రంగంలో స్థిరపడిపోయారు. "దేవర్ ఫిలిమ్స్‌లో నేను 'బంగారు లక్ష్మి' చిత్రానికి భాగస్థుడ్ని అవుతాననిగాని, ఆదినుంచీ బెంగళూరులోని నా మిత్రుడు గుత్తా రాధాకృష్ణ అండదండలు నాకుంటాయనిగాని — నేను కలలోనైనా అనుకోలేదు. నేడు దేవర్‌గారు లేకపోయినా వారి అల్లుడు డైరెక్టర్ త్యాగరాజన్‌గారు, కుమారుడు — నిర్మాత దండాయుధపాణిగారు, సోదరుడు మరియప్పన్‌గారు— నన్ను వారి కుటుంబంలో ఒక సభ్యుడుగా ఎంతో ఆప్యాయంగా చూసుకుంటున్నారు. వీళ్ళందరికీ నేను జీవితాంతం ఋణపడి ఉంటాను. సినిమా రంగంలో అడుగిడితే, నేను కష్టపడి చెడిపోతానని మావాళ్ళెవ్వరూ ప్రోత్సహించలేదు. నాపట్ల అనవసరంగా దుష్ప్రచారం సాగించినవారుకూడా ఉన్నారు. నేను వెంకటేశ్వరస్వామినే నమ్ముకొని ఉన్నాను. అందుకే ముందంజ వేయగల్గుతున్నాను. ఎట్టి పరిస్థితిలోనూ దేవర్ సంస్థ నుంచి విడిపోను. 'పెద్ద కుటుంబం' పేరున మిత్రుడు మోహన్‌బాబుతో కలిసి మా ఇంటి కథనే ఓ చిత్రంగా తీయాలని ఉంది. మా జిల్లాకే మాది ఆదర్శ కుటుంబం అనిపించుకుంది. ఏతేనేం — కొంతమంది అన్యాయంగా పన్నిన కుట్రలవల్ల మా కుటుంబంలో కలతలు ఏర్పడ్డాయి. అశాంతి ఏర్పడింది," అని వివరించిన ఆనందనాయుడు చిత్తూరులో 'ఆనంద్ థియేటర్' అనే కొత్త థియేటర్‌ను కూడా నిర్మిస్తున్నారు. "చలనచిత్ర నిర్మాణ రంగంలో నేను నిలదొక్కుకోడానికి తోడ్పడిన దేవర్ కుటుంబంలోని వారిదీ; 'బంగారులక్ష్మి' (నిర్మాణత) గుత్తా రాధాకృష్ణదీ 'బంగారు మనసులు'. అందుకే మా 'బంగారులక్ష్మి' చిత్రం తప్పకుండా 'పొట్టేలు పున్నమ్మ'లా బంగారు పంట పండిస్తుంది," అన్నారు ఆనందనాయుడు.

'పెళ్ళిగోల'లో గాయత్రి



అక్టోబర్‌లో గ్రహణం విడిచింది

"ఈ నెల 23న విడుదల చేయాలనుకుంటున్నాం," అన్నారు కల్యాణ చక్రవర్తి పిక్చర్స్ వారి పై చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించిన వి. బోస్. మురళీమోహన్, కవిత, నూతన్‌ప్రసాద్, గోకిన రామారావు, సాక్షి రంగారావు, సారథి, లక్ష్మిశ్రీ, ఝాన్సి, కాకినాడ శ్యామల పాల్గొన్నారు. దాసం గోపాలకృష్ణ, రమేష్‌నాయుడు, ఎస్. ఎస్. లాల్, కళాధర్, అంకిరెడ్డి, రావ్‌మూరి, కోటేశ్వరరావు ప్రభృత సాంకేతికవర్గంతో డి. ఎం. రెడ్డి, కె. తేజేశ్వరరావు నిర్మాతలు.


నటభూషణ శోభన్ బాబు
ద్విపాత్రాభినయంతో..
తప్పక చూడండి!
సురేష్ ఫైనార్ట్స
రాముడు
పరశురాముడు
నిర్మాత: బి.భువనేశ్వరి
నిర్వహణ: బి.కృష్ణమూర్తి
సంగీతం: సత్యం
పాటలు: డా.సి.నారాయణరెడ్డి
ఈస్ట్మన్ కలర్
దర్శకత్వం: ఎమ్.ఎస్.గోపీనాథ్
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర
SREE PUBS

సినిమా

—జి. ఎ. జి.

ఊరుకి మొనగాడులో ఊరికెనే ఊళ్ళపేర్లు ఊతపదాల్లా ఊదే వ్యక్తి!



'ప్రేమ నాటకం'లో రాజ్యలక్ష్మి, మురళీమోహన్, ముక్కామల

"ఈ పిక్చర్‌లో నే చెప్పే ప్రతి డైలాగ్‌కూ ప్రతి ఊళ్ళో క్లాప్స్ తప్పవు. నా మాటమీద మీకు నమ్మకముందా? లేదనండి...శాంపిల్ చూపిస్తాను" అంటూ ముందుకు నడిచారు అల్లు రామలింగయ్య—కోటలింగం వేషంలో.

సర్వే ప్రాంతం... గుడ్లు మిటకరిస్తున్న కోటలింగంను చూసి కృష్ణ (కృష్ణ) "నేను వచ్చింది గోడవున్స్‌కి అన్నివిధాలా అనుకూలమైన స్థలాన్ని సెలెక్ట్ చేయడానికి. అంతేగాని, అడ్డమైన వాళ్ళు అడిగే స్థలాన్ని గవర్నమెంట్‌కి అంటగట్టడానికి కాదు," అన్నాడు.

"మా పాపారావుగారి మాట కాదంటే, తమ పని త్వరేడయిపోగల్దు," అన్నాడు కోటలింగం.

కృష్ణ వెటకారంగా "ఇక అట్టే మాట్లాడితే, తమ పని అడ్డతీగల అయిపోగల్దు," అన్నాడు.

కోటలింగం రెచ్చిపోయాడు. "ఏమిటోయ్, నేనెలాఅంటే—అలాఅంటున్నావ్? ఇలామాటలువుంటే పేట దాటితే, నీ సంగతి సత్తెనపల్లి అవగలదు."

"ఇంకానేను నువ్విక్కడుంటే, నీ సంగతి - గద్దనాపల్లి మీదుగా గన్నవరం దాటి, పిఠాపురం పక్కగా — పెద్దాపురం దగ్గరగా రైలుగేటు దాటి, ఫిరంగిపురంగుండా పాట్నా చేరి, పేలిపోగల్దు జాగ్రత్త!" అని కృష్ణ అనేసరికి ఉక్రోషంగా బయలుదేరాడు కోటలింగం.

షాట్ అయ్యాక "ఎలా ఉంది?" అడిగారు అల్లు రామలింగయ్య.

"బరంపురంలా బ్రహ్మాండంగా ఉంది," అన్నారు డైరెక్టర్ కె. రాఘవేంద్రరావు.

"అయ్యా, ఇదీ విషయం... ఇలా మన రాష్ట్రంలోని కొన్ని ఊళ్ళ పేర్లను ఈ పిక్చర్‌లో నేను ఊతపదంలా ఏకరువు పెట్టేస్తాను. మచ్చుకి—మరికొన్ని వింటారా? హీరో గురించి నేను పాపారావు (రావు గోపాలరావు)తో చెప్తా, 'చూడబోతే — వీడు మన బతుకులు బర్మారి చేసేలా ఉన్నాడు,' అంటాను. మరోసారి 'అనవసరంగా మీరు బెంబేలుపడి, బెజవాడ అయిపోకండి... మన ఇద్దరి పని కూడా దివ్యంగా ధర్మవరంలా ఉంటుంది,' అంటాను... ప్రస్తుతానికి ఇవి చాలులెండి... ప్రతి ఊళ్ళోనూ కాకినాడలాగా క్లాప్సే కదా?" అన్నారు అల్లు రామలింగయ్య.

"తాడేపల్లిగూడెంలాగా తప్పదు," అన్నారు నిర్మాత ఎ. గోపాలకృష్ణ నవ్వుతూ.


గోపీ మూవీస్ "ఊరుకి మొనగాడు" చిత్రంలో తెరముందు — కృష్ణ, జయప్రద, చంద్రమోహన్, రాజ్యలక్ష్మి, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, కాంతారావు, గీత, ప్రసాద్‌బాబు, మూర్తి — తెరవెనుక — సత్యానంద్, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, శ్రీనివాసరాజు, కోటగిరి వెంకటేశ్వరరావు, జాస్తి, చలసాని శరత్, శేఖర్ కృషి చేశారు.

[38 వ పేజీ చూడండి]

బ్రూక్ బాండ్
గ్రీన్ లేబిల్


మంచి కాఫీకి సారవంతమైన రుచికి
ఎల్లప్పుడూ నమ్మవచ్చును





గ్రీన్ లేబిల్ యొక్క రుచి మీరు దీనిని కొన్ని సంవత్సరంలుగా ఇష్టపడేలా చేసింది. సువాసన మరియు సంతృప్తి నిస్తుంది.

మీ కుటుంబ సాంప్రదాయకంగా వచ్చున రుచి



'సర్దార్ పాపారాయుడు'లో ఎన్. టి. ఆర్., శ్రీదేవి

'గ్రహణం విడిచింది'లో నూతన్



సినిమా

మనసా కవ్వించకేలో నవ్వించిన మరిది

"వదినా !" అంటూ రమేష్ (జయభాస్కర్) ప్రవేశించాడు.

ప్రతిమ (సంగీత) చకితురాలైంది. "ఈ వదిన నీ కింకా గుర్తుందా ?"

"అమ్మమ్మ ! అంత మాటనకు, వదినా ! అసలే ఆపదలో ఉన్నాను... నేను పెళ్లి చేసుకోబోతున్నాను."

ప్రతిమ ఫక్కున నవ్వింది. "భలే వాడివే! శుభమా అని పెళ్లిచేసుకుంటూ, ఆపదంటావేం?"

"మరంతే కదా ? నాకేమో అమ్మగాని, చెల్లిగాని – ఏ ఆడదిక్కూ లేదు. ఇప్పుడు ఈ కోపంతో నువ్వు కూడా పెళ్ళికి రావనుకో. అప్పుడు నా గతేం కాను ?"

"సరేలే ... ఏం తీసుకుంటావ్ ?"

"ముందు నీ ఆశీర్వాదాలు. తర్వాతే ఏదైనా?"

"ఇంతకీ, ఆ అమ్మాయి పేరు ?"

"నిర్మల."

"స్వీట్ నేమ్ ... లవ్ మేరేజా ?"

"లేదొదినా ! ముందు మేరేజ్. తర్వాత మెల్లగా లవ్‌కి ట్రై చెయ్యాలి."


"చాలా సంతోషం. మర్చిపోకుండా వచ్చి పిలిచావు."

"అదేం మాటొదినా. నాకున్న ఆత్మీయులు ఇద్దరే – నువ్వూ, అన్నయ్యా."

"ఎవరొచ్చినా రాకపోయినా – నీ పెళ్లికి నేను తప్పకుండా వస్తాను, రమేష్ !"

"నాకు తెలుసు, వదినా ! నా నమ్మకం ఎప్పుడూ వృథాకాలేదు," అంటున్నప్పుడు రమేష్ కనుకొలకుల ఆనందాశ్రువులు నిలిచాయి.

గోపి రచన, దర్శకత్వంలో కె. సాంబశివరావు, ఎ. జగన్నాథరావు నిర్మించే సుప్రభాత ఆర్ట్స్ "మనసా కవ్వించకే" చిత్రానికి జె. వి. రాఘవులు సంగీత దర్శకుడు. ఆర్. మధుసూదన్ ఛాయాగ్రాహకుడు. పి. నరసింహారావు నిర్వాహకుడు.



"సిగరెట్లు మాని, కిళ్ళీలు మాని అని. బతకడమే మానేస్తే సరి!" అని నాన్న అనగానే అమ్మ —

"నాదీ ఒక బతుకేనా? ఓ అచ్చటా, ముచ్చటా? ఓ మంచిచీరకి కాని, నగకి కాని ఏనాడన్నా నోచుకున్నానా? ఎప్పుడూ లేదు, లేదు. లేదనే పాట! రోజులూ, నెలలూ వెళ్ళిపోతున్నాయి, ఎంత డబ్బు తెచ్చుకున్నా, ఎక్కడున్నావు గొంగళీ అంటే వేసిన చోటే ఉన్నాను అన్నట్టయిపోతోంది బతుకు!" అంటూ ఆపకుండా నస! అరిగిపోయిన గ్రాంఫోన్‌రికార్డులా అదే పాట!

"అమ్మా! ఊరుకోవే!" అని అరవాలని పిస్తుంది చంపకి. కాని ఆ మాటనగానే అమ్మ ఎక్కువ చేస్తుంది సణుగుడు.

"చద్దికుండ పెట్టుకుని అందరూ పొద్దున్నే 'చద్ది వణ్ణం' తింటే, డబ్బు ఖర్చు తగ్గుతుంది, అందరి ఆరోగ్యమూ బాగుపడుతుంది!" అంటూ నాన్నమ్మ తలమీది పైన పంచను సరిదిద్దుకుంటూ సలహా ఇస్తుంది కలగజేసుకొని.

నాన్నమ్మ అలా గుండూ, పైన పంచెతోనే పుట్టిందా అనిపిస్తుంది చంపకి. తాతయ్య బతికి ఉండే రోజుల్లో తను ఎలా ఉండేదో చెప్పేది నాన్నమ్మ. ఆ రోజుల ముచ్చట్లూ, తాతయ్య ఘన కార్యాలూ సాయంకాలం వేళ కూర్చోపెట్టి చెప్తుంది. అవే సంగతులు విని, విని మరి వినలేక వినడం మానేసింది చంప.

నెలకు పదిహేను రూపాయలు తెచ్చుకొనే తాతయ్య ఎలా ఇల్లు కట్టేడో, ఎలా ఏనమండుగురు కూతుళ్ళకి పెళ్ళిళ్ళు చేసేడో ... ఇంట్లో ఎప్పుడూ రెండావుల పాడి అది ఎలా ఉండేదో ... గడ్డ పెరుగూ, ఆవునెయ్యి తినలేక తినలేక ఎలా మొహం మొత్తేదో ... నాన్న ఆ చిన్నతనంలో ఎంత బలంగా, పసిమి ఛాయతో అందంగా ఉండేవాడో ... ఇవన్నీ ఏకరువు పెడితే అన్నీ విని విని... ప్రస్తుత పరిస్థితి తలచుకుంటే నమ్మశక్యం కాకుండా ఉండేది! అన్నీ కట్టుకథల్లా అనిపించేవి. ఆ దుబారాకీ, పెద్ద చేతికీ అలవాటుపడ్డ నాన్నమ్మ, వంటింట్లోకి వెళ్తోందంటే అమ్మకి భయం. నాన్నమ్మకి పొదుపు అనలే తెలీదని అమ్మ పిర్యాదు. మూడు రోజులకని తెచ్చిన కూరలు ఒక్కపూటకే వండేసి, అంతంత వడ్డించేస్తుంది. అమ్మ కలగజేసుకొనేది కాదు మొదట. కాని తరవాత, తరవాత కలగజేసుకొని —

"అలా కాదత్తా! రోజురోజుకీ, రోజులు మండి పోతున్నాయి. వంకాయలు ఏనాడన్నా కిలో రూపాయిచ్చి కొన్నామా? నీకే అలాటి కొన్ని రోజులుండేవంటే ఎవరు నమ్ముతారిప్పుడు? అవాడలా దొరికేవి ... తినేవారు! ఇప్పుడు కరువు రోజులొచ్చి పడ్డాయి. ఉన్నదాంతో మనం సరిపెట్టుకోవాలి!"

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



పరిశుద్ధమైన గ్లిసరిన్ సబ్బు ఇదే మీ చర్మాన్ని యవ్వనంగా
ఉంచుతుంది, చర్మం ఆరకుండాను, ముడతలు పడకుండా సదా ఉంచుతూ
చర్మాన్ని కాపాడుతుంది. ఇంత పరిశుద్ధమైనది మరి ఏ యితర
గ్లిసరిన్ సబ్బు దీనిలా లేదు—మృదువైన హిమానీ



ఎక్కువ నురుగుతో హిమానీ మీ ప్రతీ అంగాలలో నున్న మురికిని నిర్మూలించగలదు.

మీ చర్మాన్ని ఏ విధంగా వుంచాలో అటువంటిదే హిమానీ ఒక స్వచ్ఛమైన పారదర్శకమైన సబ్బు.

ఇప్పుడు మీ పట్టణానికి కూడా వచ్చింది.

గ్యారంటీ

60 సంవత్సరముల నుండి హిమానీ గ్లిసరిన్ సబ్బు ప్రకృతి శుద్ధమైన నూనెలతో తయారు చేయబడుతుంది ధరలు బాగా హెచ్చింప
బడుతున్నాయి అయినా

'8/1 TEL

అల్లరిబావ రోడ్డుమీద అల్లరి!

రాజా (కృష్ణ) కారు డ్రయివ్ చేస్తున్నాడు. అతనికేసి రివాల్వర్ గురిచేసి – బురఖా సన్నగా వేసుకొని ఘోషాస్త్రీలా కూర్చొనివున్నాడు విక్టర్. ఈ కారుకు కాస్త దూరంలో జానీ (ప్రభాకరరెడ్డి) మరో కారులో అనుసరిస్తున్నాడు. ఇంతలో చెక్ పోస్ట్ వచ్చేసింది. అక్కడ ఇన్‌స్పెక్టర్ శేఖర్ (జయభాస్కర్), కానిస్టేబుల్స్‌తో ఉన్నాడు. "హలో, రాజా! ఎక్కడికి వెడుతున్నావ్?" అడిగాడు శేఖర్.

"గెస్ట్‌హౌస్‌కేసి. కొత్త గెస్ట్ వస్తే, కాస్సేపు ఎంటర్‌టైన్ చేద్దామని," అన్నాడు రాజా.

"ఇంకా ఈ సరసాలు, సరదాలు పోలేదన్న మాట నీకు? ఓ–కే–కేరీ ఆన్!" శేఖర్ నవ్వాడు.

రాజా కారు స్టార్ట్ చేయడానికి విఫలప్రయత్నం చేస్తున్నట్లు నటించి, "ఇది ఆగితే స్టార్ట్ కాదు; స్టార్ట్ అయితే ఆగదు, బ్రదర్!" అంటూ దిగి, బోనెట్ ఎత్తాడు. "కొత్త కారు తీసుకోక పోయావా?" అంటూ దగ్గరగా వచ్చిన శేఖర్‌తో "నా కార్లో ఉన్నది విక్టర్. ఆ వెనక కార్లో ఉన్న జానీ – వీడ్ని దాటించాలని చూస్తున్నాడు. అరెస్ట్ చెయ్!" బోనెట్ చాటుగా మెల్లగా చెప్పాడు రాజా.

"నీకేమిటి, రాజా—అమ్మేసి ఏ న్యూ మోడల్ తీసుకోక?" అంటూ శేఖర్ పక్కకు వెళ్ళి, కానిస్టేబుల్స్‌తో ఏదో చెప్పాక, చివాలున జానీ కారు కేసి నడిచాడు. పిస్టల్ తీసి, "హలో, మిస్టర్ జానీ! మాకు, మా రైఫిల్స్‌కు శ్రమ కలిగించకుండా నువ్వు, విక్టర్ లొంగిపోండి!" అన్నాడు.

జానీ రివాల్వర్ తీయబోయాడు. వెనక నుంచి రాజా, ఆ రివాల్వర్‌ను ఎగరగొట్టి, కానిస్టేబుల్స్ ముందు పడేలా చేశాడు. విక్టర్‌ని, జానీని పోలీసులు అరెస్ట్ చేశారు. జానీ ఉక్రోషంతో "రాజా! నమ్మించి మోసం చేశావ్ కదూ? ఓ–కే! నేను జైలునుంచి తిరిగి రాకపోను; నీ అంతం చూడక పోను!" అన్నాడు.

"షటప్! పండాకి నీ క్లబ్‌కు వస్తున్నానని –



నన్ను చీప్‌గా అంచనా వేసి, డబ్బుతో కొనాలని చూస్తారా, రాస్కెల్స్? నా చేత ఇలాంటి తప్పుడు పని చేయించాలని ప్రయత్నిస్తారా, ఇడియట్స్!" అన్నాడు రాజా. శేఖర్ వచ్చి అయిలో కరచాలనం చేశాడు.

స్టార్స్ ఇంటర్నేషనల్ "అల్లరిబావ" చిత్రాన్ని పి. సాంబశివరావు దర్శకత్వంలో ఎ. బాలకృష్ణ నిర్మిస్తున్నారు.

మనసులు మారాలిలో జ్యేష్ఠాదేవి

కాళిదాసు (నారాయణరావు) కవిత్వం రాస్తూ క్రోధంగా కొట్టేస్తూ, జుట్టు పీక్కుంటూ, సిగరెట్ పొగ గుప్పుగుప్పుమని వదులుతున్నాడు "ఛ ఛా! హీరో కౌగిట్లో హీరోయిన్ ఇరుక్కుపోయింది మాంచి డైలాగు పారేసి విడదీద్దామంటే — ఐడియానే రాదు రాక రాక వస్తే, పనికి రాదు" ఇంతలో తండ్రి వీరభద్రం (చలం) రావడం చూసి కళాదాసు సిగరెట్‌ను కింద పడేసి, కాలితో తొక్కాడు

"యేందబ్బయ్యా, అదనేదో పొగొస్తుందదే! యేదన్నా తగలడ్తుందదా? నిప్పులేందే పొగొస్తదా? యేందిరా? ఓ రబ్బయ్యా! నేను కన్న తండ్రిని నేనేడ అడుగుతనో అనేగదా పది పైసల సిగరెట్టు దాసిపెట్టుకున్నావ్! రేపు నాకు కాలో పెయ్యో అడిపోతే, నువ్వు నాకు కూడెడతావంటరా?" అన్నాడు వీరభద్రం

"నీ నెత్తిన జ్యేష్ఠాదేవి తిష్టవేసుక్కూసుంది నేను పెట్టినా నీకు ఒంటబట్టదు"

"నాకు నెత్తిమీన ఓం కాదే గదూ జ్యేష్ఠాదేవి కూకుండి? నీకు ఒళ్ళంతా అదే ఆయెనే అసలు నువ్వే జ్యేష్ఠాదేవివి గదో?"

ఇంతలో సరోజ (సుమతి) వచ్చింది "జ్యేష్ఠాదేవి అంటే?"

"యేందీ! యింతింత పొస్తకాలు రోజూ సంకనేసుకుపోతావే — జ్యేష్ఠాదేవి అంటేనే తెల్దా? లచ్చిందేవి అక్కగదో! దరిందరపెద్దమ్మ మా అబ్బా కొడుకుల వల్లనే — లచ్చిందేవికీ, అక్కకీ సుక్కెదురు," అన్నాడు వీరభద్రం

"యెట్టా!" సరోజ ముక్కుమీద వేలు వేసుకుంది

"ఓ పారి యిట్టాంటి దరిద్దుర్ని సూసిన పాలి—లచ్చిందేవికి జాలేసి, యీడిని బాగుజేత్తాను— ఆ మాటా అనే అక్క జ్యేష్ఠాదేవి అది యినే ఇసి వూరుకుండదా యెట్టా బాగుజేత్తావో నే సూద్దాంటే — అనే అక్కాసెల్లెళ్ళు పందేలు కసుకుంటిరి ఆ పొట్న — యీడు యెల్తుండగా సూసి లచ్చిందేవి, ఆడిదారిలో ఓ దనం మూట పడేసె జ్యేష్ఠాదేవి గమ్మునుందా? యీడి నెత్తి నెక్కి కూసుని అన్నాడు 'యీ కాసింత దూరం కళ్ళు మూసుకుపోతా యేమౌతదో సూస్తా!' అని పోయె యేమౌతది? ఆ డబ్బు మూట ఆడనే వుండే ఆడు కళ్ళుమూసుకు పోయె ఆడి దరిద్దరం అట్టేవుండే జ్యేష్ఠాదేవికి అంత పవరుండది"

"ఆహా!" అని ఆలోచించుకుంటూ కదిలింది సరోజ వీరభద్రం కింద సగం ఆరి పడున్న సిగరెట్ తీసుకొని పీలుస్తూ వెళ్లిపోయాడు కళాదాసు పళ్ళు పటపటలాడించాడు

వై సత్యనారాయణ సమర్పించే గీతాకృష్ణా క్రియేషన్స్ "మనసులు మారాలి" చిత్రాన్ని వి మధుసూదనరావు దర్శకత్వంలో సి హెచ్ వి సూర్యనారాయణ, కె వెంకటేశ్వరరావు, యు చినవీర్రాజు నిర్మిస్తున్నార బొల్లిముంత, మహదేవన్, వి ఎస్ ఆర్ స్వామి, ఎం రామారావు ప్రభృతి సాంకేతికవర్గం



'సంసారం—సంతానం'లో ఒక దృశ్యం

శాయికృష్ణా ఫిలిమ్స్ విడుదల చేసే దాసరి చిత్రాలు

సమర్థత, కార్యదక్షత, అనుభవం గల వ్యక్తులతో స్థాపించబడిన 'శాయికృష్ణ ఫిలిమ్స్' సంపెణి సంస్థకు అక్టోబర్ 3న డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ఆవిష్కరణ జరిపిన విషయం సర్వవిదితమే అందరు దర్శకుల, హీరోల చిత్రాలను ఈ సంస్థ విడుదల చేస్తుంది దాసరి రచన, దర్శకత్వంలో ఎన్ టి ఆర్ హీరోగా క్రాంతికుమార్ నిర్మించిన శ్రీ అన్నపూర్ణా ఇంటర్నేషనల్‌వారి "సర్దార్ పాపారాయుడు" చిత్రం త్వరలో విడుదలవుతుంది ఎన్ టి ఆర్ దాసరి కాంబినేషన్‌తో మాతన వత్సరారంభంలో మొదలయ్యే కవిరత్న మూవీస్ చిత్రాన్ని 'జానపద కవిసార్వభౌమ' కొసరాజు సమర్పణలో ఆయన పుత్రుడు కె భానుప్రసాద్ ఎం ఎ, బి ఎల్ నిర్మిస్తార

ఎ ఎన్ ఆర్ — దాసరి కాంబినేషన్‌తో తారకప్రభు ఫిలిమ్స్ నిర్మించే "మేఘ సందేశం" ఎ ఎన్ ఆర్ 200వ చిత్రం అదే సంస్థ సమర్పణలో కొడాలి బోసుబాబు నిర్మించే పిరదాణి ఎంటర్‌ప్రైసెస్ చిత్రంలో కూడా ఎ ఎన్ ఆర్, హీరో

"బలిపీఠం, గోరింటాకు, దీపారాధన" తర్వాత దాసరి రచన, దర్శకత్వంలో శోభన్‌బాబు నటించే చిత్రం లక్ష్మీగణేశ్ చిత్రవారి "స్వయంవరం" పి సుబ్రహ్మణ్యం నిర్వహణలో డి సత్యనారాయణ రాజు సమర్పించే ఈ చిత్రానికి డి రామరాజు, డి విజయరామరాజు నిర్మాతల

మురళీమోహన్‌తో ఎ పి రంగారావు నిర్వహణలో అంజనీకుమార్ నిర్మించే విజయశ్రీ ఆర్ట్ పిక్చర్స్ "ఊరుకొక్కడు" చిత్రానికి రాజన్—నాగేంద్ర సంగీత దర్శకులు

శ్రీ ఉమా ప్రొడక్షన్స్

"అక్టోబర్ 17 నుంచి 23 వరకు ఫస్ట్ షెడ్యూల్ జరుగుతుంది," అన్నారు భట్ ఈయన కె ఎస్ ఆర్ దాస్ దర్శకత్వంలో నిర్మించే చిత్రానికి దాసరి నారాయణరావు కథ సమకూర్చారు కృష్ణ, శ్రీదేవి, మోహన్‌బాబు, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, జమున, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, త్యాగరాజ ప్రభృతి నటువర్గం రాజశ్రీ, చక్రవర్తి, పుష్పాల గోపీకృష్ణ, బి నాగరాజన్ వగైరా సాంకేతికవర్గం

సినిమా

సంధ్యలో డాలీ దాపరికం !

సంధ్య (సుజాత), తన తమ్ముడు మధు (చంద్రమోహన్)ని వెతుక్కుంటూ రావు ఇంటికి వచ్చింది. తమ్ముడి భార్య డాలీ (గీత) "ఏం కావాలి ?" అంది.

"కులాసానామ్మా ? ఇంకా నా మీద కోపం పోలేదనుకుంటాను ? ఆ రోజు —"

"సంజాయిషీలు అనవసరం," అంది డాలీ ముఖం పక్కకు తిప్పుకొని.

సంధ్య నవ్వింది. ఆ నవ్వులో ఎంతో బాధ ఉంది. "మధు లేడామ్మా ?" జాలిగా అడిగింది.

"బయటకు వెళ్లారు."


"ఎప్పుడొస్తాడు ?"

"తెలీదు."



'సంసారం–సంతానం'లో జయసుధ, కె. వి. చలం

"చూడమ్మా! లతకి, జ్యోతికి పెళ్ళిళ్ళు నిశ్చయించేశాను. నాకు బంధువులు, ఆత్మీయులు అంటూ ఉన్నది మీరిద్దరేనమ్మా. అందుకే మొదటి శుభలేఖ స్వయంగా మీకు అందించి, పిలుద్దామని వచ్చాను. ఒక్కదాన్నే అన్నీ చేసుకోవాలి కదా ? ఆ హడావిడిలో మళ్ళీ రావడానికి కుదరదేమో ! నువ్వు, మధు పెళ్ళికి నాలుగురోజుల ముందొచ్చి మీ చేతుల మీదుగా ఆ శుభకార్యాలు జరిపించాలి," అంటూ సంధ్య ఇచ్చిన శుభలేఖను డాలీ నిర్లక్ష్యంగా పుచ్చుకుంది. సంధ్య నిట్టూరుస్తూ, "వస్తానమ్మా," అని అలా వెళ్లిందో — లేదో మేడమీద నుంచి మధు వచ్చాడు. శుభలేఖను డాలీ అక్కడున్న ఓ ఫైల్లో దాచేసింది.



'మానవుడు–మహనీయుడు'లో ఒక దృశ్యం

"మాటలు వినిపించాయి; ఎవరైనా వచ్చారా, డాలీ ?" మధు అడిగాడు.

"ఎవరో ఓ ఆవిడ ధర్మం చెయ్యమంటూ వచ్చింది. మామూలే కదా?" అంది డాలీ తాపీగానే.

"సరే ... ఆఫీస్‌కి వెడుతున్నాను," అంటూ మధు బయలుదేరాడు.

డాలీ తనలో తాను నవ్వుకుంది.

"తపస్య" హిందీ చిత్రం ఆధారంగా ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో ఎ.ఆర్.ఎస్. శర్మ సమర్పించే శ్రీ సావరిన్ ఫిలిమ్స్ "సంధ్య" చిత్రానికి కంచర్ల పూర్ణచంద్రరావు నిర్మాత.

వాడని మల్లి

"మూడు షెడ్యూల్స్‌లో డిసెంబర్‌కల్లా పూర్తవుతుంది. అక్టోబర్ 18న పూజ చేసి, 19న షూటింగ్ మొదలెడుతున్నాం," అన్నారు దర్శక నిర్మాత ఎ. వి. ఎం. మురుగన్. ఈయన రూపొందించే "వాడని మల్లి" చిత్రానికి డి. హరనాథరెడ్డి నవల "చీకటోళ్ళు" ఆధారం. విజయవాడలోని సుప్రసిద్ధ ఫొటోగ్రాఫర్ వీరన్న కుమార్తె సుప్రియ ఈ చిత్రంలో నాయిక. ఇప్పుడామె స్టెల్లా మేరీస్ కాలేజీలో బి. ఎ., ఫైనల్ ఇయర్ చదువుతోంది. మిగతా పాత్రలకు కూడా కొత్తవారిని ఎన్నుకుంటారు. ఎ. వి. ఎం. మురుగన్ అండ్ కో బానర్‌లో తయారౌతుంది చిత్రం.

సినిమా విశేషాలు



'మనసా కవ్వించకే'లో కవిత, శ్రీధర్

ప్రేమనాటకంలో ప్రమాదాల ప్రహసనం!

చందాల కోసం వచ్చిన ప్రమదామణులతో "అయితే, అనాథ పిల్లలందరికీ మీరొక ఆశ్రమం కట్టించి పెంచుతారన్న మాట?" అడిగింది సుందరమ్మ (గిరిజ).

'దో షైతాన్'లో జీనత్ అమన్



"అవునండి. అదే మా లేడీస్ క్లబ్ ఆశయం," అంది ఓ మహిళ.

మిస్టర్ సుందరమ్మ — అంటే, గోపాలం (పి. ఎల్. నారాయణ) "మీరిలా ఇరవై నాలుగ్గంటలూ అనాథ పిల్లల్ని పెంచుతూ ఉంటే, మరి — మీ పిల్లల్నెవరు పెంచుతారు?" అని ప్రశ్నించాడు.

"మా పనిమనుషులు పెంచుతారండి. అనాథాశ్రమం నడిపించడంతోపాటు వరదబాధితులకు కూడా సహాయం చేస్తామండి," అంది మరొకామె. "అలాంటి పనులు నిత్యం చెయ్యకపోతే, మాకు నిద్రే పట్టదండి," అందుకుంది ఇంకో స్త్రీ.

"అయితే, మీకు నిద్రపట్టడానికి దేశంలో ఎప్పుడూ వరదలొస్తూ ఉండాలి — ఇళ్ళన్నీ బర్నింగ్స్ అయిపోతూ ఉండాలన్న మాట?" అన్నాడు గోపాలం.

"అది కాదండీ... మా ఉద్దేశ్యం —" అని మరో వనిత సంజాయిషీ చెప్పేలోగా "ఊరికే లాఫింగ్ కోసం జోకింగ్ చేస్తున్నానంతే... డోంట్ వర్రీ, డోంట్ వర్రీ!" అంటూ సుందరమ్మ వంక తిరిగాడు గోపాలం.

అమరనాథ్ నిర్వహణలో తయారవుతున్న పరిమళ ఆర్ట్స్ క్రియేషన్స్ "ప్రేమనాటకం" చిత్రాన్ని కట్టా సుబ్బారావు దర్శకత్వంలో నందకుమార్, స్వామి, బాలనాగయ్య, శంకరయ్య నిర్మిస్తున్నారు.


పసిడిమొగ్గలులో ముసలి తలపులు!

లక్ష్మి దిగ్గ్రమతో చూసింది. "నేను మీకేం తక్కువ చేశానని రెండోపెళ్ళి గురించి ఆలోచిస్తున్నారు?" అంది.

"నన్నేం సుఖపెట్టావని తక్షణం ఆలోచించుకో. జవాబు నీకే తెలుస్తుంది. జబ్బుతో మూల్గుతూ ముక్కుతూ పడుండే రోగిష్టి దాన్ని కట్టుకుని నేనేం బావుకున్నానో తెలీదా నీకు? ఈ విషయం మీ నాన్నతో మాట్లాడి తేల్చు. భర్త చెప్పిన మాట వినడం భార్య కనీస ధర్మం," ఒక్కసారిగా మనస్సులో విది కక్కేశాడు భూషణం (సత్యనారాయణ).

"ఏమి, తన మెడకు తనే ఉరి బిగించుకోవడం కూడా భార్య కనీస ధర్మమేనాండీ? మా నాన్న బిదరికం మీకీ చొరవ తీసుకునే ధైర్యాన్నిచ్చిందండీ!" లక్ష్మి (అశ్విని)కి ఉప్పెనలా దుఃఖం ముంచుకొచ్చింది. కళ్ళు తుడుచుకొని చూసేసరికి ఎదురుగా భర్త లేడు.

కేశవరావ్ అండ్ కో సమర్పించే రవిరాజ్ పిక్చర్స్ "పసిడిమొగ్గలు" చిత్రాన్ని దుర్గా నాగేశ్వరరావు దర్శకత్వంలో కేశవబాబురావ్ నిర్మించారు. జంధ్యాల సంభాషణలకర్త. ఇళయరాజా సంగీత దర్శకుడు. లక్ష్మణ్ గోరే ఛాయాగ్రాహకుడు. గురుదేవ్ సహదర్శకుడు.



'స్వప్న'లో సునీత, రాంజీ

నవంబర్ 5న జగమొండి

"పిక్చర్ చాలా బాగా వచ్చింది. చూసి మీరే చెప్తారుగా?" అన్నారు సమతా మూవీస్ అధినేత కె. ఛటర్జీ సంతృప్తిగా నవ్వుతూ. ఈయన వి. మధుసూదనరావు దర్శకత్వంలో నిర్మించిన "జగమొండి" చిత్రంలో శోభన్‌బాబు, రతి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, జానకి, రాళ్ళపల్లి, రాజ్‌కుమార్, సురేష్, గీత, రాజ్యలక్ష్మి, మాస్టర్ క్రాంతి పాల్గొన్నారు. ఎం. వి. ఎల్., చక్రవర్తి, వెంకట్, ఎస్. కృష్ణారావు, అంకిరెడ్డి తెరవెనుక కృషి చేశారు.



'కృష్ణ'లో రాణి, కృష్ణ

సినిమా

గడసరి అత్త – సొగసరి కోడలు

"ఫస్ట్ షెడ్యూల్ అక్టోబర్ 20 నుంచి 25 వరకు మద్రాసులో జరుగుతుంది," అన్నారు కట్టా సుబ్బారావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో గోరంట్ల వీరయ్య చౌదరి, సోమిశెట్టి సుబ్బారావు నిర్మించే రాధాకృష్ణ క్రియేషన్స్ వారి పై చిత్రంలో కృష్ణ, శ్రీదేవి, నాగభూషణం, రావు గోపాలరావు, మాతవ్ ప్రసాద్, అల్లు రామలింగయ్య, హరనాథ్, కె. వి. చలం, మాడా, జానకి, జమున, రాజసులోచన, రమాప్రభ, మమత నటిస్తారు. సినిశెట్టి రచయిత. వేటూరి గీతాలకు సత్యం సంగీతమిస్తారు. పుష్పాల గోపీకృష్ణ ఛాయాగ్రాహకుడు. వీరప్ప పంకజనకర్త.

శోభన్ బాబు

"జగమొండి" అనంతరం శోభన్‌బాబుతో పై చిత్రాన్ని మొదలెట్టబోతున్నట్లు సమతా మూవీస్ అధినేత కె. చటర్జీ చెప్పారు.

మాలపల్లి

నాటి బ్రిటిష్ ప్రభుత్వంచే 1922లో నిషేధించబడిన ఉన్నవ లక్ష్మీనారాయణ విరచిత "మాలపల్లి" నవల మన రాష్ట్ర రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థితులను కళ్ళకు కట్టినట్లుగా చిత్రించిన విషయం అందరూ ఎరిగినదే. దేవదాస్ కనకాల దర్శకత్వంలో సోమరాజు, సత్యనారాయణ ఈ నవలను తెరకెక్కిస్తారు. మందేశ్వర్ నిర్వహణలో భూపతి నారాయణమూర్తి సమర్పించే ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు శ్రీశ్రీ సమకూరుస్తున్నారు. బి. గోపాలం సంగీత దర్శకుడు. "నవంబర్ ఆఖరి వారంలో సాంగ్స్ రికార్డ్ చేస్తాం. జనవరి నుంచి మన రాష్ట్రంలో షూటింగ్ జరుగుతుంది," అన్నారు దేవదాస్ కనకాల. అరుణోదయ ఫిలిమ్స్ పతాకంతో నిర్మాణం.



హిందీ చిత్రాల్లో కొత్తగా ఇద్దరు తెలుగు తారలు

★ "బొంబాయిలో 'తిలక్' అనే హిందీ చిత్రంలో హీరోయిన్ ఇవాళే ఫ్లయిట్‌లో వచ్చాను," అంది సంగీత. బి. ఎస్. నారాయణ దర్శకత్వంలో తయారయ్యే ఆ చిత్ర నిర్మాత ధర్మేంద్ర గోయెల్ మొదట జయప్రదనుగాని, రతినిగాని హీరోయిన్ పాత్రకు బుక్ చేయాలనుకొని మద్రాసుకు వచ్చాడట. ఒక రోజు వాహినీ స్టూడియోలో 'ప్రేమనాటకం' సెట్‌లోకి వెళ్తున్న సంగీతను చూసి, ఆమె ఎవరని బి. ఎస్. నారాయణను అడిగాడట ధర్మేంద్రగోయెల్. "అప్పుడు హీరో ఆనందకుమార్ కూడా వాళ్ళతో పాటు ఉన్నారు. హీరోయిన్‌గా నన్నే బుక్ చేస్తే బావుంటుందనిపించిందట వాళ్ళ ముగ్గురికీ. మర్నాడు వాళ్ళు మా ఇంటికి వచ్చి ఈ శుభవార్త చెప్పేసరికి ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయిపోయాను. నాకు హిందీ చదవడం, రాయడం బాగావచ్చు. చాలా కాలంగా హిందీ పిక్చర్‌లో నటించాలని ఒక కోరిక ఉండేది. అది ఇంతకాలానికి నెరవేరింది. విజయ్ అరోరా, అమ్జాలాంటి పేరుమోసిన నటీనటులున్న ఆ చిత్రంలో హీరోయిన్ ఛాన్స్ నాకు లభించడం పూర్వజన్మ సుకృతమే కదా? దక్షిణాది నుంచి ఒక కొత్తతార వచ్చిందంటే బొంబాయిలో ఒకటే ప్రచారం సాగిపోతుంది. తారాచంద్ బర్జాత్యా, బి. ఆర్. చోప్రాగారిలాంటి ప్రముఖుల దగ్గర్నించి కూడా నాకు ఆఫర్లు వచ్చాయి. ఎన్ని హిందీ చిత్రాలొచ్చినా – తెలుగు చిత్రాల్లో నటించడం మాత్రం మానను," అంది సంగీత.

★ "గురు ఎంటర్‌ప్రైజెస్ వారు నిర్మించే 'హారిభగత్' అనే చిత్రంలో బుక్ అయ్యాను," అంది కవిత. "అక్టోబర్ 29 నుంచి కాల్‌షీట్ ఉంది. బొంబాయిలో షూటింగ్ గనుక అక్టోబర్ 26న మద్రాసులో నా పుట్టినరోజు పండుగను జరుపుకోలేకపోతున్నందుకు బాధగా ఉంది," అని బాధతో అంటూ పాత్రికేయుల శుభాకాంక్షలను ముందుగానే స్వీకరించేసింది కవిత. ★

"ఇల్లాలు"లో శ్రీదేవి



'ఊరికి మొనగాడు'లో ఒక దృశ్యం

()



'ఆకాశజ్యోతి'లో సుజాత

ప్రశ్నావళి * ప్రశ్నావళి * పశ్నావళి * ప్రశ్నావళి * ప్రశ్నావళి

ఆర్. ఎమ్. — కరీంనగరు.

'ఎ' సర్టిఫికెట్ పిక్చర్లు అంటే పెద్దలకు మాత్రమేనని నేను. కాదు క్వాలిటీ పిక్చర్ అని నా ఫ్రెండ్ అంటున్నాడు ?

★ క్వాలిటీ ? మన సినిమాల్లోనా ? మీది మరీ అత్యాశగా వుంది! ఎ "ఎడల్టు" అనే అర్థం— (ఎడల్ట్రేటెడ్ అని ముద్దుగా అంటూ వుంటుంది— ఓ సెన్సారు సభ్యురాలు!) క్వాలిటీకి 'క్యూ' యిద్దామనుకున్నారు. ఆ మాటకీ, కోటకీ ఒకటేనా వస్తుందో రాదో అనుకున్నారో ఏమో! దొంగని తేలు కుట్టినట్టు వూరుకొని, ఆ వూసే ఎత్తడంలేదు.

వేణి — విజయవాడ.

అమ్మా — యదా యదాహి ... యుగే యుగే అన్నాడు కదా గీతలో గోవిందుడు. మరింకా అవతరించకపోవడం ఆశ్చర్యంగా వుంది. మీరేమంటారో ?

★ ఎక్కడో అవతరించి వుండబట్టే యీ సంక్షోభాలని నా నమ్మకం ... సినిమాల్లో మాదిరా — పాపం పండేముందే కదా రవికాంత్ ట్రిక్ ఫొటోగ్రఫీ, స్వామినాథన్‌గారి 'ఎక్కో ధ్వనులు' అన్నీ విజృంభించేది ? తరవాతే కద ... నరసింహుడో, కృష్ణుడో పాపులని వెంటపడి తరిమేది ? ... యీ ఉత్సుత్తున లేన్ని దారుణాలకి — అదే ముగింపు కావాలి — కథ ప్రకారం !

జి. పి. కర్నూలు.

అక్కయ్యా! మీ ప్రశ్నావళి నాకెంతో ఇష్టం. మీ జవాబులు అంటే అబ్బాయిలకు ఎందుకు అంత కోపం ? మీ విజయ సీరియల్ కడుపులిపి బాగుంది?

★ అప్పుడే సీరియల్ బాగుందనేయకు చిట్టి చెల్లీ. కథ ముగిసాక చెప్పు. ఇక, అమ్మాయిల కెందు కిష్టమో — అబ్బాయిలకి అందుకే కోపం! 'కాకిలు! కావ్ కావ్ కూతలు ! 'ఇద'ట ! చెప్పడంట ! మేం వినడంట ! ఫో.' అని వాళ్ల సొద. అంతే — హేట్ కూడా ఒక రకం లైకింగే.

టి. జి. ఆర్. — అక్కుపల్లి.

మనిషి సంతోషంగా వుండాలి అంటే ప్రేమించిన వ్యక్తి అయినా వుండాలి. లేక ఆదరించి అభిమానించే తల్లితండ్రులైనా వుండాలి అనుకుంటున్నాను ?

★ అలాగా ? మీరు ప్రేమించే వ్యక్తి వున్నా మీ కోసమే మీ తల్లితండ్రులున్నా మీ కోసమే నన్నమాట ! నా దృష్టిలో సంతోషంగా వుండాలంటే — కాస్త స్వార్థచింతన తగ్గాలి. కొంచెమేనా తృప్తి అనేది వుండాలి.

ఎమ్. ఎన్. ఆర్. — సికింద్రాబాదు.

ఏదో ఉద్యోగం వుంది. వెళ్లిరావడమేగాని — నిజంగా ఇష్టం లేదు. ఏం చేయాలి ?

★ కొత్తగా ఏ నిర్వాకం చెయ్యక్కరలేదు నారాయణరావుగారూ ! చేసే పనిలో శ్రద్ధ చూపించాలి. అప్పుడు అదే మిమ్మల్ని ఓ రోజు అడుకొంటుంది నిస్సందేహంగా.

ఎమ్. ఎన్. ఆర్. ఎమ్. బి. ఆర్. — బైపల్లి

ఏమండీ. ప్రేమించుకున్న ప్రతివారూ కల్సుకుంటే ప్రేమకు విలువ లేదంటాను. మీరు ? అయితే యీ ప్రేమ లేకుండా మనిషి బ్రతకలేడా ? ఎందువల్ల ? ఇప్పుడే పత్రిక చూసినా ప్రేమించాను, మోసపోయాను — ప్రేమించాను. వంచించింది అన్న విషయాలేగాని, ప్రేమించుకున్నాం. పెళ్లి చేసుకున్నాం, సుఖంగా వున్నాం — అని ఒక్కరూ వ్రాయరేం. ఏది ప్రేమ ?

★ ప్రేమించుకుని కలుసుకోకపోతే అమర ప్రేమ. ప్రేమించుకుని ఆరాధనలో ఆగితే అమరిన ప్రేమ. ప్రేమించుకుని పెళ్లి చేసుకుని సుఖంగా వుంటే — మామూలు ప్రేమ. మామూలు ప్రేమ న్యూసు కాదు. అందుకే మీ చెవికి వినబడదు.

పంతులు, గోపి — కర్లేపల్లి


దెయ్యాలున్నాయా ? ముఖ్యంగా స్త్రీలు దెయ్యాలవుతారట, నిజమేనా ?

★ నిజమే. వాళ్లకేమిద — తీరని కోరికలా! ఆవేదనలే కాదు — మనిషి కాని మనిషి బ్రతుకు కూడా రాసిపెట్టాడు మనువుగాడు ! అందుకే చచ్చేనా ధర్మశాస్త్రం మారుద్దామని ఆడాళ్లు దెయ్యాలవుతారు! బ్రతికుండే దెయ్యాలవుతారు కొందరు ! సర్వయివల్ కోసం.

ఇ. ఆర్. కె. ఆర్. — కంతేరు

ప్రపంచంలోకెల్లా విలువ కట్టలేని వస్తువు పేరు చెప్పగలరా ?

★ ఇహిహి... తల్లిప్రేమ ! !


CHARMINAR
SPECIAL
THE VAZIR SULTAN TOBACCO CO. LTD.
AZAMABAD, HYDERABAD
10 CIGARETTES
MADE IN INDIA
మీలాంటి
మగవానికి
తృప్తినిచ్చేది-చార్మినార్!
విశ్రాంతి పొందండి! సాటిలేనిది చార్మినార్!!



ఆప్కాబ్ డిపాజిట్ల సేకరణ ఉద్యమం సందర్భంగా ఆఖరి రోజున రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన ఉత్సవంలో పాల్గొన్న కళాకారులతో సినీనటుడు శ్రీ కృష్ణంరాజు, నృత్య ప్రదర్శన ఇచ్చిన కుమారి జయంతి రాజగోపాల్‌తో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి, ఆప్కాబ్ చైర్మన్ శ్రీ బి. కె. రావు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బి. కుమారస్వామి రెడ్డి, జనరల్ మేనేజరు శ్రీ ఎస్. వి. ఎస్. ఎన్. రాజు ఈ చిత్రంలో ఉన్నారు.

త్వరలో
రాగలహరి
సీరియల్

ప్రశ్నావళి

సి.హెచ్. ఎస్. ఆర్. -- మిట్టపల్లి

ప్రేమ గుడ్డిదంటారెందుకు ?

★ మీ కంటికి రంభ. ఎదుటి కంటికి శూర్పణఖగా తోచడంవల్ల.

వై. హెచ్. ఎస్. ఆర్. -- డోర్నకల్

లోకంలో ప్రతి మానవుడు సుఖాన్నే ఆశిస్తాడెందుకు ?

★ కష్టాలని గడపడానికి అదొక మార్గం.

ఎ. ఎస్. ఆర్. -- వేంసూరు

పురుషుని పాలేరుగా చూస్తారని ఇల్లరికం పోరు. కాని స్త్రీని దాసిగా చూస్తూ కోడలిగా తెస్తారు. స్త్రీలు వస్తారెందుకని. ఈ వ్యవస్థ మారదా ?

★ 'పిల్ల -- పిల్లాడు' ముఖ్యం అనుకునే రోజు వచ్చేదాకా యింతే !

ఎమ్. టి. ఆర్. -- వేతంచెర్ల

ప్రేమలో ఓడిపోయిన మగవాడికి మగువ, మధువు దేవుడిచ్చిన వరాలు. మరి స్త్రీలకు ఏమిటి ?

★ స్త్రీ పురుషునిలా పిరికిది కాదు -- పలాయనవాదం పఠించడానికి. తనకై దక్కినవాడిని ప్రేమిస్తుంది ఆడది. అలాంటి ప్రేమకి ఓటమి వుండదు. మీ మగవాళ్లు దానినే 'సర్దుకుపోయే తనం' అని హేళనచేస్తారు. కాని అదే -- జీవితం సాగించడానికి -- సరైన దారి. సహజీవనం సర్దుకుపోవడం నాణేనికి రెండు పక్కలు.

వివాహం చేసుకోడానికి చట్టంతో పనిలేదు గాని, విడాకులు కెందుకింత హంగామా ?

★ బాగా చెప్పారు. అందుకే కదా -- రెండో, మూడో పెళ్లిళ్ళు చక్కగా సరదాగా చేసేసుకుంటున్నారు ! విడాకులూ యింత సులభం అయితే -- ఎంత బాగుండునో -- రోజూ పెళ్లే కదూ ? !

-- కె. రామలక్ష్మి

"ఏమండీ ! నాకు రిజర్వేషన్ చేయించండి ! పెళ్లి పురుడు అవగానే వచ్చేస్తాను" అంది నరేంద్రతో.

ఆలోచనలతో బుర్ర వేడెక్కివున్న నరేంద్ర భార్య మాటలకి తెల్లబోయి చూసాడు. "మరి వెయ్యి రూపాయలెక్కడినుంచి తేను ?" అన్నాడు.

"మీ ఆఫీసులో ఎవరినన్నా అడగండి. నేనెలాగూ వెళ్తున్నాను కదా ? నా ఖర్చు తగ్గుతుందిగా ! మెల్లగా ఆ డబ్బుతో తీర్చేద్దురు గాని" అంది.

"భార్య మంచితనానికి మరో నిదర్శనం" అనుకుంటూ ఆప్యాయంగా ఆమె భుజంమీద చెయ్యి వేస్తూ — "నీ చేదోడు లేకపోతే నేను ఈ భారాన్ని మొయ్యగలిగే వాడినా కల్యాణీ ? నన్ను కట్టుకుని ఏం సుఖపడుతున్నావు ? ఒక్క ముద్దూ—ముచ్చటా లేదు సరికదా ! నే బ్రతికుండగా తీర్చలేనేమో కూడా ..." అంటూ వుండగానే, అతని నోటిని తన చేత్తో మూసి—"ఏమిటా అపశకునాలు !" అంది చిరుకోపంతో.

* * *

పెళ్లయ్యాక అత్తవారింట్లో ఇన్నాళ్లుండటం ఇదే తొలిసారి. ఈ మూడేళ్ళల్లో భర్తతో కలిసి వెళ్లి అత్తింటా, పుట్టింటా చెరో పదిహేనేసి రోజులూ వుండి, తిరిగి అతనితో కలిసి వెళ్లిపోయేది. ఇదివరకు కన్నా ఇప్పుడు ఆ ఇంటి గురించి ఇంకా ఎన్నో తెలియని విషయాలు తెలుసుకుంటోంది. ఈసారి ఇంటెడు చాకిరీ కల్యాణి నెత్తినపడింది. మంచం దిగని అత్తగారికి అన్నీ మంచం దగ్గరకి అందివ్వాలి. కోడలొచ్చేరోజు వరకూ వంటచేసుకునే అత్తగారికి, కల్యాణిని చూడగానే మరీ నీరసం వచ్చి పూర్తిగా మంచమెక్కేసింది. కొద్దోగొప్పో ఆడ, మగా తల్లికి సహాయం చేస్తున్న పిల్లలికి కూడా వదినరావడంతో తమకింకేం బాధ్యత లేనట్లుగా ఇంటిని పట్టించుకునేవారు కాదు. ఇరవై ఏళ్ళు నిండిన కల్యాణి ఇంటెడు చాకిరీతో సతమతమయి పోయేది. రాత్రి పదకొండు దాకా చాకిరీ చేసి పడుకునేసరికి, అత్తగారికి ఏ నీరసమో అంటూ పళ్లరసాలూ, హార్లిక్సులూ ఇవ్వడానికి రాత్రిళ్ళు కూడా లేవవలసి వచ్చేది. పగలూ, రాత్రికూడా విశ్రాంతి లేకుండా చాకిరీతో సతమతమవుతుంటే, ఇంట్లో ఏ ఒక్కరి మొహంలోనూ జాలీ, దయా అన్నది కనపడేదికాదు. కనీసం నువ్వు తిన్నావా ? తాగేవా ? అనే దిక్కుకూడా లేకపోయేది. ఇంత గొడ్డుచాకిరీ చేస్తున్నా ఏఒక్కరిలోనూ తృప్తి కనపడేది కాదు. పైగా ఏదో లోటొచ్చినట్లు వెటకారాలూ, సాధింపులూ ఎక్కువయిపోతున్నాయి.

భర్తతో వచ్చినప్పుడు వీరి రంగు బయట పడలేదు. ఇప్పుడు ఆ ఇల్లు నరకంలా వుంది కల్యాణికి. ఎంత త్వరగా అత్తగారికి పురుడొస్తుందా? ఎప్పుడు భర్త దగ్గరికి వెళ్లిపోదామా ? అని ఎదురు చూడసాగింది. రోజులూ నిముషాలు, లెక్కపెట్టేది.

* * *

నరేంద్ర దగ్గరనుంచి తనకో వుత్తరం, మామగారికో వుత్తరం వచ్చింది. తన వుత్తరంలో ఎప్పటి విషయాలే వ్రాశారు.

మామగారు మాత్రం తన వుత్తరాన్ని చదివి చిందులు తొక్కుతున్నాడు. "ఇందుకేనా ఈ వెధవల్ని కని, చచ్చి చెడి పెంచి చదివించాం. వీళ్లని ఎంత కష్టపడి పెంచకపోతే ఇంతింతవాళ్లయ్యారు? మన సుఖం, సంతోషాలు మానుకొని, ఎకరం భూమి కూడా అమ్మి చదివిస్తే ఆ వెధవ అయిదొందలు కావాలంటే పంపలేనని రాస్తాడా ? ఎనిమిదొందలు సంపాదిస్తున్నాడు, ముష్టి మూడొందలు ఇంత మందిని సద్దుకోమని పంపి వాడొక్కడూ అయిదొందలేం చేస్తున్నాడు ? ఇష్టం లేకపోతే రాసెయ్యొచ్చుగా ? ఏవేవో వంకలెట్టడమెందుకు ?" అంటూ కల్యాణికి వినపడేలా రంకెలేస్తున్నాడు.

కాఫీ ఇవ్వడానికి వెళ్లిన కల్యాణితో అత్తగారు, "చూశావుటే కల్యాణీ ! నీ మొగుడి రాతలూ ! ఎంత ధైర్యమే ? ఏనాడేనా మేమలా జవాబులు చెప్పేమా ? ఇందుకేనా మేము వీళ్లని పెంచింది ? వీడేదో చదువుకుని తమ్ముళ్లనీ, చెల్లెళ్ళనీ చదివించి, చెల్లెళ్ల పెళ్లిళ్ళు చేస్తాడని ఆశపడ్డాం. తల్లి తండ్రులకే పెట్టనివాడు ఇంక వాళ్లనేంచూస్తాడే?" అంటూ రాగాలు తీయడం ప్రారంభించింది.

అత్తగారితో మెల్లిగా పట్నవాసపు ఖర్చుల గురించి, అక్కడ తమ ఇబ్బందుల గురించి చెప్ప ప్రయత్నించింది. అన్నీ విన్న అత్తగారు కల్యాణిమీద వ్వరున లేచి, "అంత కష్టపడిపోతూ మాకు మీరేం పెట్టనక్కరలేదమ్మా ! మీరు పంపే ముష్టి మూడొందల్తోటే మా బతుకులు తెల్లారి పోతాయా ? అయినా పెళ్లాలు అల్లాలూ, బెల్లాలూ ! మీరూ, మీ సదుపాయాలూ, విలాసాలూ చూసుకుని మీకు మిగిలింది మాకు పంపిస్తారు. అక్కరలేదమ్మా ! ఆ మూడొందలూ మీరే దాచుకోండి" అంటూ సాధించడం ప్రారంభించింది.

ఇంక అత్తగారికి ఏం చెప్పీ లాభంలేదనుకొన్న కల్యాణి మౌనంగా వంటింట్లోకి వెళ్లిపోయింది. "ఛీ, ఏం మనుష్యులు ! ఎంత చేస్తే మెప్పు పొందగలం ? ఎంత పెడితే సరిపోతుంది ? ఇలా ఇంకా పిల్లల్ని కంటూ వాళ్లని పెంచలేక బాధ పడుతూ, వాళ్ల కష్టాలకి తమని బాధ్యుల్ని చేసి నిందిస్తారేమిటి ? కాలాన్నిబట్టి నడుచుకోవాలన్న జ్ఞానం పిల్లలకి లేకపోగా, తన కొడుకు డబ్బు దొరకక పంపలేనని రాశాడని, తల్లితండ్రుల్ని ఖాతరు చెయ్యటంలేదని నిందిస్తారేమిటి ?"

ఆనాటినుంచి తమ కష్టాలకి కల్యాణే కారకురాలని, కల్యాణే నరేంద్రని మార్చేసిందనీ, తల్లితండ్రులకి కాకుండా చేసిందనీ, మొగుణ్ణి కొంగుని కట్టేసుకుందనీ, సాధించే సాధింపులు రోజు రోజుకి ఎక్కువయ్యాయి. "పెళ్లానికి అన్నం పెట్టడమే ఎక్కువనుకునే వాళ్లు కొడుక్కి పెళ్లెందుకు చేశారు ?" అనుకునేది కల్యాణి. ఇంట్లో చాకిరీ బాధకన్నా అత్తగారి సాధింపుల బాధ ఎక్కువయిపోయింది.

* * *

అత్తగారికి తొమ్మిదో నెల నిండింది. డాక్టర్ త్వరలోనే పురుడు రావచ్చని చెప్పేడు. నీరసంగా వున్నందున హాస్పిటల్లో పురుడు పోసుకోవడం మంచిదన్నాడు. ఆ రాత్రి పన్నెండింటికి కల్యాణి బాత్‌రూమ్‌కని లేచింది. మామగారు అత్తగారి గదిలోకి వెళ్లి తలుపేసుకోవడం కళ్లారా చూసింది. కల్యాణి వళ్లు గగుర్పొడిచింది. అసహ్యంతో వళ్లంతా జలదరించింది. తన గదిలోకి వెళ్లి తలుపేసుకుంది.

పావుగంట పోయాక మామగారు కల్యాణి గది తలుపు తట్టి, "మీ అత్తగారికి నీరసం వచ్చిందిటే ! కాస్త గ్లూకోజో, హార్లిక్సో ఇయ్యి !" అంటూ వెళ్లిపోయాడు. కల్యాణికి మామగారిని చూస్తే చెప్పలేని అసహ్యం వేసింది. "అత్తగారికి నీరసం తెప్పించేది తనూ, సపర్యలు చెయ్యవలసింది నేనూ" అనుకుంటూనే వెళ్లి హార్లిక్సు ఇచ్చి వచ్చింది.

"రోజూ అత్తగారికి రాత్రిళ్ళు నీరసం రావడానికి కారణం ఇప్పుడర్థమయింది. ఆరోగ్యం గురించిన శ్రద్ధ ఇద్దరికీ లేదా ? ఇంత వయసొచ్చిన వాళ్లే కోరికల్ని అదుపులో పెట్టుకోలేకపోతూ, తమని నిందిస్తారెందుకు ? కుటుంబానికీ, దేశానికీ భారాన్ని పెంచుతున్నారు. వాళ్లని పెంచలేక బాధ పడుతున్నారు. పైగ "ఎంత కష్టపడి పెంచామో" అంటారు."

* * *

అత్తగారిని ఆసుపత్రిలో చేర్పించారు. పురుడొచ్చింది, మళ్లీ ఆడపిల్ల. కానుపు "చావు తప్పి..." అన్నట్లు అయింది. ఆమె ఆరోగ్యం గురించి ఆమె అక్కడ ఇంకా పది రోజులపాటు వుండాలన్నారు డాక్టర్లు.

* * *

తండ్రిచ్చిన టెలిగ్రాము అందుకుని ఖంగారు పడుతూ వచ్చాడు నరేంద్ర. తండ్రి చెప్పిన మాటలన్నీ విన్న నరేంద్ర "ఇది నిజమేనా ? నిజమే అయివుంటుందా ?" అని తన్నుతాను పదే పదే ప్రశ్నించుకుంటున్నాడు.

కల్యాణి వైఖరి తమకేం నచ్చలేదనీ, చాలా పెంకెదనీ, నీ డబ్బంతా మేం తినేస్తున్నామని అస్తమానూ దెప్పేదనీ, ఇంట్లో అత్తగారిని, ఆడబిడ్డల్ని అనరాని మాటలు అనేదనీ, ఆమె చాలా పొగరుమోతనీ, తమ లేమితనాన్ని నిందిస్తూ, ఛీత్కరించుకునేదనీ చెప్పి, ఆమె గుణం కూడా మంచిదికాదనీ, అత్తగారు ఆసుపత్రిలో వున్న సమయంలో పొరుగింట్లోఅద్దెకుంటున్న అబ్బాయితో పరాచికాలాడేదనీ, ఓ రోజు పట్టుకుని తిట్టగానే ఇంట్లో పిల్లలు బడికెళ్లిన టైములో, తను లేని సమయం చూసి పారిపోయిందని చెప్తుంటే తన చెవుల్ని తానే నమ్మలేకపోయాడు. మూడేళ్ల తమ దాంపత్య జీవితంలోకూడా ఆమెలో ఒక దుర్గుణం గానీ, ఒకర్ని దూషించడంగానీ ఎరుగడు. అలాంటి కల్యాణి ఇంతలా ఎలా మారిపోతుంది ? అన్నదే



మామ పోరు

అతని ఆవేదన. ఇటు పిల్లని ఏమీ అనలేని అసమర్థత, ఏం చెయ్యలేని నిస్సహాయత, అన్నీ కలిసిన వేదన. అసలు జరిగిందేమిటో రాబట్టాలని ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఇంట్లో అందరి నోట తండ్రి ఆడిన మాటలకి పర్యాయ పదాలే వచ్చేవి తప్ప ఒక్కరూ కల్యాణి గురించి మంచి చెప్పలేదు. అన్నీ వింటుంటే తనలోనూ అనుమానం కలిగింది. కానీ మనస్సు ఏమాత్రం అంగీకరించనివ్వలేదు. ఓ ప్రక్క అనుమానం, ఓ ప్రక్క అంతులేని ఆలోచనలు నరేంద్రని పిచ్చెక్కించేస్తున్నాయి.

శలవు లేదంటూ వెళ్ళిన మర్నాడే నరేంద్ర తిరిగి పట్నం వచ్చేశాడు. ఇంటి తాళం తీసి లోపలికి వెళ్ళేడు. గాడ్రేజ్ కుర్చీ దగ్గర నేలమీద చిన్న కవరు వుంది. ఆదుర్దాగా విప్పి చూశాడు. ఆ వుత్తరం తలుపు క్రిందనుంచి త్రోశారెవరో! అది కల్యాణి రాసింది.

శ్రీవారికి, నమస్కారాలు.

నేను అనుకున్నట్లుగానే మీరు మీ వూరు వెళ్ళినట్లు ఈ లాశంకప్ప చెప్పింది. నా వుత్తరం చూసి ఆశ్చర్యపోతున్నారు కదూ? మీవాళ్ళు — ముఖ్యంగా మీ నాన్నగారు నా గురించి మీకు ఏంచెప్పిందీ నేను ఊహించుకోగలను. మీరు ఆ విషయాన్ని ఎంతవరకూ నమ్ముతారోకూడా నాకు తెలుసు. అందుకే నిజానిజాలు తెల్పడానికి మీకీ వుత్తరం రాస్తున్నాను.

మీ కుటుంబంలోకి కోడలిగా వచ్చినా, కూతురి స్థానాన్ని సంపాదించుకోవాలని నేను పడ్డ శ్రమంతా వృధా అయింది. కట్నం కోసం కొడుక్కి పెళ్లి చేశారేగాని కోడలికి కానీ ఖర్చు చెయ్యకూడదనే మనస్తత్వాలు గల మీ కుటుంబంలోవారి మధ్య మసలడం నాకు చేతనవలేదు. నావల్ల మీరు మీవాళ్ళందరికీ దూరమయ్యారని, నేనే మీ వాళ్ళకి కాకుండా చేస్తున్నానన్న నిందల్ని మౌనంగా భరించాను. మన సాధక బాధకాల్ని అర్థం చేసుకోక, తమ తప్పనడవడికల్ని అరికట్టుకోలేక అన్నింటికీ పరాయి ఇంటినుంచి వచ్చిన నన్ను నిందించేవారు. మీ కుటుంబంలోని సుఖ, సంతోషాల్ని లాక్కున్న పిశాచిలా మీవాళ్ళకి కనపడుతున్నాను. నేను పిల్లలు లేనిదాన్నవడంచేత వాళ్ల కష్టాలని అర్థం చేసుకోలేక పోతున్నానని నిందించడమేకాక, నేను గొడ్రాలినని అందరికీ చెప్పేవారు. అందుకు కారణం మనిద్దరికీ తెల్సు. మనకి పిల్లలు పుడితే మీ కుటుంబానికి సహాయపడలేమన్న భయంతో మీరు ఆపరేషన్ చేయించుకుంటానంటే వద్దనలేను. మరుదులూ, ఆడబిడ్డలే మన పిల్లలనుకున్నాము. ఈ నిజాన్ని మీవాళ్లతో చెప్పకుండా మౌనంగా వాళ్ళనేవన్నీ సహిస్తున్నకొద్దీ వాళ్ళు నన్ను చాతకానిదానిగా, దోషిగా చూశారేతప్ప నన్నర్థం చేసుకోలేదు.

ఏ స్త్రీ అయినా తను చేసిన పనిని మెచ్చుకుని, ఆమెని కొంచెం పొగిడితే ఆమె మనస్సు పులకరించి, ఆనందంతో ఆమె ఆ వ్యక్తులకి జీవితాన్నంతా ధారపోస్తుంది. కానీ నా విషయంలో విరుద్ధంగా జరిగింది. ముఖ్యంగా ఆ కుటుంబంలోని అశాంతికి కారణం మీ నాన్నగారి 'కామం' అయినప్పటికీ, అది వాళ్ళు గుర్తించటంలేదు. పురిటినొప్పులు ప్రారంభమయ్యేవరకూ భార్య మంచం వదలని మీ నాన్నగారిని తల్చుకుంటే ఎంతలా అసహ్యం కలిగేదో వ్రాయలేను. ఆఖరికి మీ నాన్నగారి కామం ఎక్కడికి దారితీసిందంటే, ఆసుపత్రిలో మీ అమ్మగారు వున్నన్ని రోజులూ భార్యకి దూరంగా వుండలేక పిచ్చివానిలా తయారయి, నాతో సరసాలాడటం ప్రారంభించడంతో నాకు ఒక విధమైన భీతి, అసహ్యం కలిగేయి. ఒకరోజు పిల్లలు బడికి వెళ్ళిన సమయంలో మధ్యాహ్నం నేను నిద్రపోతుండగా నా గదిలోకి వచ్చిన మీ నాన్నగారి ప్రవర్తన, రాయడానికి అసహ్యంవేసి వ్రాయలేకపోతున్నాను. ఆయనలోని కామపిశాచికి నేను బలైపోయాను.


ఇదంతా రాసి మీవాళ్లమీద మీకు ద్వేషాన్ని కలిగించాలని నా వుద్దేశం కాదు. మీరు నా గురించి మరోలా భావించకుండ వుండటానికిగాను, నిజాన్ని తెలియజేస్తున్నాను. నన్ను మన్నించండి. ఇక మీకు ఇంక ఎప్పుడూ కనబడను. కల్యాణి ఓడిపోయింది. నిస్సహాయురాలు. చెడిపోయింది. ఈ నిజాన్ని చెప్తే నవ్వేది మన కుటుంబాన్నే గనక మీ కుటుంబం పరువు కాపాడుకోడం మంచిది. ఆఖరిసారిగా కోరేది మిమ్మల్ని ఒక్కటే! మీరు మళ్ళీ వివాహం చేసుకుని నాలాంటి పరిస్థితి మరొక స్త్రీకి రానివ్వవద్దని కోరుతున్నాను. మీ ఇంటి బాధ్యతలు తీరిపోయి, మీవాళ్ళకి మీ అవసరం తీరేకా మీరు మళ్ళీ పెళ్లి చేసుకోండి. మీ అమ్మగారిలాంటి అత్తగారిని, మీ నాన్నగారిలాంటి మామగార్ని కూడా వేడుకునే దేమంటే తమ తమ కొడుకులకి వివాహం చేసి కొడుకుల్ని తమకి దూరం చేసుకోవద్దని, తమ అవసరాలన్నీ తీరేకే వారికి వివాహాలు చెయ్యమని చెప్పండి.

ఇటువంటి కాముకులు తమ తమ తప్పులవల్ల దేశానికి బరువుని పెంచడమే కాకుండా ఇంట్లో వాళ్ళని కూడా సుఖపడనివ్వకుండా ఎదుటివారి జీవితాలని నాశనం చేస్తున్నారని తెలుసుకోమన్నానని చెప్పండి. వారి ఎదుటపడి మాటలతో చెప్పలేని అశక్తురాలిని. అందువల్ల రాతలతో తెలియచేస్తున్నాను. దేశంలో మనలాంటి కుటుంబాలు ఎన్నో వున్నాయి. అందులో నా కథ విన్నవాళ్ళల్లో కొందరన్నా కళ్ళు తెరుస్తారని ఆశిస్తున్నాను. ఇట్లు,

ఓడిపోయిన మీ కల్యాణి.

స్థాణువులా నిలబడిపోయిన నరేంద్ర కాళ్ళూ, చేతులూ వణుకుతున్నాయి. ఉత్తరాన్ని మడిచి చమటపట్టిన ముఖాన్ని కడుక్కుందామని దొడ్లో వున్న బాత్‌రూమ్‌లోకి వెళ్ళేడు. బాత్‌రూమ్ తలుపు తీసిన నరేంద్ర కొయ్యబారిపోయి, కెవ్వున వేసిన కేకకి ఇరుగుపొరుగు పరిగెత్తుకొని వచ్చారు.

బాత్‌రూమ్‌లో ఉరిపోసుకున్న కల్యాణి శవం భయంకరంగా, 'మీ ఆడవాళ్ళకి నా గతి పట్టనివ్వకండేం!' అన్నట్లు అందర్నీ చూసినవ్వింది. ●



సుందరాంగుల సుందరస్వప్నాలకు
సౌందర్యరూపకల్పన...
రాజ్‌కమల్ చీరలు
RAJKAMAL
కన్నులు చెదరే రంగులలో
వెన్నెల పువ్వుల హంగులతో
ప్రతి షాపులోను మీకోసం
ఎదురు చూస్తున్నై
మీకు స్వాగతం పలుకుతున్నై
"రాజ్ కమల్"
కాటన్ ప్రింటెడ్ చీరెలు
దక్షిణ భారత ప్రాంతానికి ఏజంట్ :
బాబులాల్ శివశంకర్ ఏజన్సీస్.
ఇందర్ బాగ్, సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫోన్ : 45950

ఉద్యోగి : ''ఇది కేపిటలిజం మరణవేదనలో వుండి దాని పొట్ట చీల్చుకుని సోషలిజం ఉదయిస్తున్న అసురసంధ్య — సారీ — యుగసంధి. మిస్టర్ కిషోర్, మీ ధనం — నిజానికి అది మీదికాదు, ప్రతి పైసా మా నెత్తురుది, చెమటది — మీ న్యాయస్థానాలు, రక్షకభటవర్గాలు మా విజయాన్ని ఆపలేవు. నడుస్తున్న ఫ్యాక్టరీని ఎలా వున్నదాన్ని అలా వదిలేసి వచ్చేశారు మా కార్మికులు. వాళ్ల సాహసం, చొరవ, సంఘీభావం అలాంటిది. మా సత్తా తెలిసింది కదా... అందుకే కొత్త రక్తాన్ని ఇంజెక్ట్ చేస్తున్నాను...'' అంటూ. జగన్నాథమూ వాళ్లూ ఎంత ఆపినా అతను ఆగటంలేదు. వాళ్లకి తమ మెరుపు సమ్మె ఒక పీడకలలా వుంది. ఎందుకంటే అది ఫెయిలయింది. బుద్ధున్నవాడెవడూ తన ఓటమిని కావాలని శత్రువుకి గుర్తుచేయడు. అయినా ఏ. యస్. శాతకర్ణి సరిగ్గా ఆ పనే ఎందుకు చేస్తున్నాడో బోధపడక, చేతికందుతున్నట్లున్న రాజీ మళ్లీ దూరమవుతుందేమోననే భయంతో వాళ్ళు తల్లడిల్లిపోతున్నారు.

ఏ. యస్. యస్. అంత బాధ్యతారహితంగా ఎందుకు మాట్లాడుతున్నాడో మిగతా లీడర్లకి తెలీకపోవచ్చు కాని, కిషోర్‌సేన్‌కి దాని గుట్టంతా తెలుసు. ఎందుకంటే ఏ. యస్. యస్. అని పేరున్నా, శ్రమశీలత లేదు శాతకర్ణికి. కాగితానికి పిన్ను గుచ్చమని యిస్తే పిన్ను విరిచేసి కాగితం పీలికలు చేసేంత నేర్పుంది అతనికి. అతని ప్రతిభను గుర్తించి, విప్లవ పదజాలం నేర్పించి, ఉద్యోగుల యూనియన్‌లో దూర్చినవాడు కిషోర్! చర్చలని యిలా బెడిసికొట్టించడం వాళ్లిద్దరూ ముందుగా వేసుకున్న పథకమే.

ఏ. యస్. యస్. లెక్చర్‌ని 'బలవంతం'గా ఆపి ఉద్రేకంగా అతని ఆరోపణలను ఖండించాడు కిషోర్. ఆ ఉద్రేకంలో కొంత నిజం కూడా వుంది. ఎందుకంటే సమ్మె మొదలైన మొదటి గంటా యంత్రసామగ్రి నాశనమవుతుందనే భయంతో వణికిపోయాడు కిషోర్. ఇప్పుడు ఏ. యస్. యస్. యిచ్చింది కేవలం డ్రమెటిక్ 'క్యూ', అంతే. దాన్నందుకుని నిప్పులు కురిశాడు కిషోర్ — ''మీరు దేశద్రోహులు. రక్తి కెమికల్స్ దేశసంపదని పెంచుతోంది; విదేశీ మారకద్రవ్యం తెస్తోంది మీ ఆరువేల మందికేకాక మరెందరికో అన్నం పెడుతోంది. దాన్ని శాబటేజ్ చేశారు మీరు. విద్రోహచర్యకై క్రిమినల్ కేస్ పెట్టొచ్చు మీమీద...'' అలా తాండవమాడాడు.

యూనియన్ నాయకులు నోరెత్తలేకపోయారు. శాతకర్ణి లెక్చర్‌తో వాళ్ల తప్పు మరోసారి బయటకు వచ్చి యాజమాన్యానికి నైతిక విజయం వచ్చింది. ''మేం జీతాలు పెంచుతాం. మీరడిగినంత కాదు. దివాలా తీయాలనే ఉద్దేశం లేదు మాకు. లాభాలు యీ విధంగా వున్నాయి...'' అని కిషోర్ చెప్తుంటే జగన్నాథం తగ్గ అస్త్రం విసిరాడు. అదే ఎకౌంట్స్. కొందరు ప్రొఫెసర్ల సాయంతో కాస్ట్ ఎకౌంట్స్ స్టడీ జరిపించి కిషోర్ చూపే లాభాలకంటే కంపెనీకి ఎక్కువ లాభాలు వచ్చాయనే రిపోర్ట్ తయారుచేశాడు జగన్నాథం. ఆ ఫైల్‌ని చూడగానే కిషోర్ గుండె కొన్నిక్షణాలు ఆగిపోయింది.

శాంసన్-డిలైలా

కాని అతను స్వయం కృషితో, ఎద్దు శ్రమతో, ఉడుం పట్టుదలతో, పులి నిర్దాక్షిణ్యతతో పైకొచ్చినవాడు వెంటనే తేరుకున్నాడు. ''మీరు చేసిన సమ్మె విద్రోహ చర్యని ఒప్పుకుని, మరో పదేళ్లదాకా ఎలాంటి సమ్మెలూ జరపబోమని హామీ యిస్తేనే మన చర్చలు సాగుతాయి'' అన్నాడు.

సభ అర్ధాంతరంగా ముగిసింది.

* * *

ఆ మరునాడు జగన్నాథం తన బ్రహ్మచారి కొంపలో ఒక్కడూ వుండగా ఖరీదైన అమెరికన్ కారొకటి వచ్చి గుమ్మంలో ఆగింది. యూనిఫారంలో వున్న డ్రైవర్ వచ్చి శాల్యూట్ చేసి భారతి పిలుస్తోందని చెప్పాడు. ఎందుకో తెలీదన్నాడు. ఒక నిముషం తటపటాయించి కారెక్కాడు జగన్నాథం ...

లాన్‌లో రెండు సోఫాలమధ్య ఖరీదైన టీ టేబుల్ వుంది. దానిమీద 'రాయల్ శాల్యూట్' సీసావుంది. ఓ సోఫాలో భారతి వుంది. ఎదురుగా వున్నదాంట్లో జగన్నాథాన్ని కూర్చోమంది. 'బోయ్' వచ్చి బాటిల్ మూతతీసి గ్లాసులు నింపివెళ్లాడు.

తన గ్లాసు సుతారంగా పట్టుకుని గాలిలోకి ఎత్తి 'ఛీర్స్' అని సిగ్గుగా నవ్వింది భారతి. జగన్నాథానికి మద్యం రుచి తెలుసు. కాని అభిరుచి లేదు. ''ఏమిటిది'' అన్నట్లు చూశాడు. ''తీసుకో జగ్గూ. పార్టీ స్పిరిట్. ఇది మనిద్దరి పార్టీ. ఊఁ'' అందామె. జగన్నాథం గ్లాసందుకున్నాడు.

జగన్నాథం నిప్పులాంటి మనిషి. అతను ఆకలితో కార్మికుల్ని మాడ్చి చంపుతున్న కిషోర్ భార్యతో కలిసి తాగుతాడంటే వింతగా కనిపిస్తుంది. కాని వార్తాపత్రికల్ని చదివి కాస్త ఆలోచించేవాళ్లకి వాస్తవమింతేనని తెలుస్తూనేవుంది. కాకపోతే దేశ దుస్థితికి కారణమేముంది? రాజకీయాలు, వర్తకాలు, వుద్యోగాలు, బహుమానాలు... యిలాంటి పర్టీలు లేకపోతే యింత విచిత్రంగా వుంటాయా!

''ప్రజలే యేలే రాజ్యం''లో ఆశ పోలేదు జగన్నాథానికి. ఎదురు చూస్తూనే వున్నాడు కూడాను — ప్రతి వృద్ధకన్యా తన వయస్సుని లెక్కచేయకుండా తనని ప్రేమించే శృంగార నాయకుడుండేవుంటాడని కలలుగంటున్నట్లు! అలా యిరవై యేళ్ళు ఎదురుచూడ్డంతో అతని ఆరోగ్యం, ఆత్మ విశ్వాసం క్షీణిస్తూ వచ్చాయి. అందుకే భారతి ఆహ్వానానికి తలవొంచాడు.

భారతి పైకి చాలా అదృష్టవంతురాలు, లక్షాధికారిణి. కాని ఆమె కాలేజీ రోజుల్లో జగన్నాథంతో పంచుకున్న భావాలలో పొందినలాంటి అతిలోకానుభూతి తరువాత లవలేశమైనా అనుభవించలేదు. ఇరవై యేళ్ల కాపురంలో ఆమెకు పిల్లలూ కలగలేదు. జీవితంలో పోగొట్టుకున్న నిషా కోసం ఆమె ఈ పార్టీ ఏర్పాటు చేసింది.

అరగంటలో ఇద్దరికీ పూర్తి నిషా వచ్చేసింది. కార్మికులతోబాటు తిండి యెగేస్తున్న జగన్నాథం ఒళ్లు దీంతో గిరగిరా తిరగసాగింది. జగన్నాథమూ, భారతీ ఆ మైకంలో తమ బాధలనీ కలలనీ పంచుకున్నారు. జగన్నాథం చెప్పేశాడు: తమ మెరుపు సమ్మె 'పార్టీ' ఆదేశంపై జరిగిందనీ, ఎన్నికలు రాబోతున్నాయి కనుక ఇలా సమ్మె చేసి విజయం సాధిస్తే పార్టీ కేండిడేట్ గెలిచే అవకాశం పెరుగుతుందనీ, ఆదేశం వచ్చినందునే తానా సమ్మె చేయించాడు.

ఆ మాటలు చెవిని పడగానే భారతి నిషా మాయమైంది. ఆమె కళ్లు ఎరని చూసిన పులి కళ్లలా మెరిశాయి. పార్టీ పూర్తయింది.

* * *

మూడురోజుల తర్వాత మళ్లా చర్చలు జరిగాయి. అస్త్రాలు, ప్రతి అస్త్రాలు, ఎత్తిపొడుపులూ, లెక్చర్లూ...అన్నీ యధావిధిగా సాగాయి.

''జీతాలు పెంచుతాం మా యిష్టం వచ్చినంత. మీరు మరో పదేళ్లదాకా సమ్మెలూ, ఆందోళనలూ జరపబోమని రాసివ్వాలి. లేకపోతే ఇంతే.'' అన్నాడు కిషోర్.

''ఆకలితో మాడుతున్న కార్మికుల ఓర్పుని పరీక్షకు పెట్టకండి. కంపెనీ లాభాల్లో వాళ్లకీ వాటావుంది. మీరు మరీ మొరాయిస్తే ఆరువేల మందీ ఒక్క మనిషిలా దూకుతారు రంగంలోకి...'' జగన్నాథం బెదిరించాడు.

కిషోర్ మాట్లాడకుండా బ్రీఫ్‌కేస్ తెరచి అందులోంచి ఒక కాగితాల బొత్తి తీసి అందరికీ పంచాడు. అవి జగన్నాథానికి ''పార్టీ'' కేంద్రం నుంచి వచ్చిన సీక్రెట్ లెటర్ తాలూకు జెరాక్స్ కాపీలు. ఎన్నికలలో ''పార్టీ'' విజయం కోసం ''తీవ్రచర్య'' జరపమని దాని సారాంశం.

ఆ ఉత్తరాన్ని చదివిన యాజమాన్యం వాళ్లు పొంగిపోయారు. కాని తమ ఆనందాన్ని అణిచేసుకుని జగన్నాథాన్ని తిట్టసాగారు. ''ఘోరం. మీరు చేసిన సమ్మె మీ పార్టీకోసమే తప్ప, కార్మికుల కోసం కాదన్నమాట! ఎంత దారుణం! కార్మికులు మాడి చచ్చినా ఫర్వాలేదు, మీకో పార్లమెంటు సీటొచ్చే మాటుంటే. ఎంత సినికల్!'' యూనియన్ నాయకులలోని ఇతర పార్టీలవాళ్లకీ జగన్నాథంమీద కోపం వచ్చింది.

''ఈ రహస్యం ఎలా బయటపడింది? నేనెవరికీ చెప్పలేదే'' అని గిజగిజలాడిపోయాడు జగన్నాథం. అతనికి భారతి ఇచ్చిన పార్టీ గుర్తురానేలేదు

రోడ్డుమీద వందలాది కార్మికులు పోగై ''కార్మిక ద్రోహి జగన్నాథం ముర్దాబాద్'' అని అరుస్తున్నారు. మేడ కిటికీలోంచి వాళ్లనీ, అక్కడ లేకపోయినా వాళ్లనలా అరిపిస్తున్న శాతకర్ణినీ తృప్తిగా చూసి, ''జగన్నాథం! మీ కార్మికులు మీరు కావాలంటున్నారు. వెళ్ళొస్తారా'' అని గేటు చూపించాడు కిషోర్‌సేన్. ★


Non-soggy blue detergent cake
Washes dirt out, puts whiteness in
AVIX
"చూడండి! నేను ఎవిక్స్‌ని చిట్టచివరిదాకా వాడవచ్చు!"
ఎవిక్స్ నీలి డిటర్జెంట్ బిళ్ళ గట్టిగా పడుండేటందుకు, ఎక్కువకాలం మన్నేందుకు, ఎక్కువ బట్టలను ఉతికేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది.
మీ బట్టలకు ఇంతకు మునుపెన్నడూలేని తెల్లదనాన్ని, తళతళలనూ సమకూర్చేందుకు ఎవిక్స్‌లో తెల్లదనాన్నిచ్చే శక్తివంతమైన పదార్థం ఉంది, మీరిక ముందు ఏ నీలిమందూ కలిపే పనిలేదు.
ముద్దగా అయిపోని ఎవిక్స్ నీలి డిటర్జెంట్ బిళ్ళ మురికిని లాగి పారేస్తుంది, అదనంగా తెల్లదనాన్ని ఇస్తుంది.
గోద్రెజ్
ఉత్పాదన
CHAITRA-G-123 TE

★ వారఫలం ★

31-10-1980 శుక్రవారం మొదలు
6-11-1980 గురువారం వరకు

మేషం : మంచి ఆలోచనలకు నిలయమైనవారం. శనిగ్రహానుకూలత గల వారం. అన్ని రంగాలలో ఫలితం పొందగలరు. వ్యవహార విజయం సంభవం. ఉద్యోగంలో గౌరవం సంభవం. శుక్ర, శనివారాలలో మీకు కార్యవిజయమున్నది. గురువారం నిరుత్సాహం కనిపిస్తుంది. స్త్రీలకు : ఉత్తమ ఫలప్రాప్తి, ఉద్యోగానుకూలత, ద్రవ్యాదాయం గలవారం.

వృషభం : మీ వృత్తి వ్యాపారాలు బాగుంటవి. మీ ఆలోచనలు ఫలింపగలవు. కుటుంబంలో శుభ కార్యం నిమిత్తం శ్రమించగలరు. నౌకర్లతో ఇబ్బందులుండగలవు. వాహనాలు, విలువగల వస్తుసేకరణకు అనుకూలకాలం. చాలమందికి క్రీడారంగంలో విలువ పెరిగే అవకాశాలుండగలవు. స్త్రీలకు: కళారంగ ప్రగతి, నూతన వస్తు సేకరణకు అనుకూలమైనవారం.

మిధునం : గ్రహబలం బాగున్నది. కృషి లోపం చేయకండి. మీ వస్తు వాహనాలకు యిబ్బంది రాకుండా చూచుకోండి. కోర్టు కచ్చేరీ వ్యవహారాలలో మీదే పైచేయి. వ్యవహార రంగంలో మధ్యవర్తి ద్వారా పరిష్కార మార్గమున్నది. స్త్రీలకు: విద్యావినోదాలతో కాలక్షేపం చేయుగలరు. సభా గౌరవం చెప్పదగిన సమయం.

కర్కాటకం : మిక్కిలి పట్టుదలతో, సౌమ్య స్వభావంతో, ఓర్పుతో మీ కార్యానుకూలత గావించుకోండి. కృషిలోపం చేయకండి. నాలుగు విధాల ధనాదాయ ముండగలదు. అప్రయత్నంగా ధనలబ్ధి ఉండే అవకాశమున్నది. కళారంగంలో మీకు గుర్తింపు సంభవం. స్త్రీలకు : దైవానుగ్రహం, మిత్ర సహాయం, కొందరకు ఉద్యోగలాభం, వృత్తిలో ప్రగతి కనిపించగలవారం.

సింహం : బాగా యిబ్బందికి గురియైన బంధువో, మిత్రుడో, మీ సహాయమర్థించి రాగలడు. మీ మేలు కోరినవారున్నారు. మీ సహాయం కోరినవారుండగలరు. వస్తు వాహనాలో విలువగల వస్తువులో, విలాస వస్తువులో కొనే అవకాశమున్నది. మీరు చేసే వ్యాపారంలో అనుకూలత గలదు. ముందుకు పోవటమే ధ్యేయంగా పెట్టుకోండి. స్త్రీలకు : విద్యా వైజ్ఞానిక రంగాలలో ఆదాయమున్నది.

కన్య : చిక్కుల నుండి క్రమంగా తప్పుకొంటారు. ఆపద మబ్బులు క్రమంగా విచ్చి పోగలవు. బాలభానుడు ప్రకాశించినట్లు కుటుంబ వ్యవహారాలు పరిష్కరించుకొనిమీరు ప్రకాశింపగలరు. అయినా మీ వస్తు వాహనాలకు యిబ్బంది రానున్నది. స్త్రీలకు : పరుల వద్ద నుండి రావలసిన ధనం అందక పోవటం, పరుల కివ్వవలసిన మొత్తాన్ని గూర్చి వత్తిడి సంభవం.

తుల : ఆరోగ్యలోపంలేదు. తలచిన పనులందు విజయమున్నది. సర్వానుకూలత గల వారం. విశిష్టమైన కార్యాల్లో మీకు చొరవ లభింపనున్నది. వ్యయ భారం కూడా మీకు చెప్ప దగిన వారమే. రాబడి మించిన కుటుంబ ఖర్చులుండగలవని తాత్పర్యం. స్త్రీలకు : ఆస్తి సంపాదనకు, ఉద్యోగ వృత్తులందు ప్రగతికి అనుకూలమైన వారం.

వృశ్చికం : ఈ వారం చాల ఉత్సాహవంతంగా జరుగుతుంది. ఆరోగ్యలోపం వలన యిబ్బందిపడిన రోజులు చాలనిపించగలవు. మిత్ర సహాయం ఆశింపరానివారం. బంధువుల యిబ్బందులను తీర్చవలసిన కాలం. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి. సొమ్ములు చేయించే ప్రయత్నం, యిప్పట్లో సాగే మార్గంలేదు. స్త్రీలకు : ప్రయాణానుకూలత, ఉత్సాహవంతమైన జీవనం చెప్పదగినవారం.

ధనుస్సు : మాటల నేర్పువల్ల, పని చాకచక్యం వల్ల, ఇతరులకు మేలు చేయుటవల్ల, శుభకార్యాలోచనలవల్ల, మీరు సతమత మవుతారు. కార్యభార నిర్వహణ అసాధ్యంగాకనిపించగలదు. వ్యాపారానుకూలత, నూతన పద్ధతిలో కలసి రానున్నది. స్త్రీలకు : చాల మందికి, ప్రయత్నించాలి గాని ఉద్యోగాలు దొరికే గ్రహానుకూలతగలదు.

మకరం : ఉద్యోగ వృత్తులలో బాగా వృద్ధికి వస్తారు. ఈ వారంలో మీ ప్రజ్ఞ రాణించే అవకాశమున్నది. మీకు కళారంగంలో అవకాశాలుంటాయి. చిత్రరంగంలో చాల మంది "అగ్రిమెంట్లు" చేసే రకంగా అవకాశం లభింపనున్నది. పత్రికా ప్రకటనకర్తలకు లాభదాయకమైన వారం. స్త్రీలకు : డబ్బును గూర్చిన యిబ్బందులు, ఆరోగ్యలోపం, కుటుంబ శ్రమాధిక్యతను గూర్చిన యిబ్బందులు చెప్పదగినవారం.

కుంభం : మీతో కలిసి మెలిసి తిరిగే వారితో, మీ ఆప్త బంధువులతో మీ మిత్రులతో, హితులతో మాట పట్టింపులుండగలవు. ఖర్చులధికం కావటం మూలాన, రాబడిని గూర్చిన యిబ్బంది కనిపించగలదు. ఇందుకుతోడు ఆరోగ్యాన్ని గూర్చిన ఆందోళన చెప్పదగినదినాలు. స్త్రీలకు : విద్యార్జనకు, ఉద్యోగ వృత్తులందు అనుకూలతకు మేలైనవారం.

మీనం : మీ కుటుంబంలో శుభ కార్యాచరణ గలదు. వారం చివరి రోజులలో మీకు ధనాదాయం కనిపిస్తుంది. అనుకోకుండా అనవసర ఖర్చులు నెత్తిన పడతాయి. ఆలోచనలు కార్యరూపం ధరించే మార్గంలేదు. స్త్రీలకు : వివాహయోగ్యత గలవారికి అనుకూలదినాలు. వృత్తిలో ప్రగతిని సూచించే దినాలు. ఆరోగ్యలోపంలేదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి


ఈ
దీపావళికి
రాశీ
శిల్కుచీరలు
కట్టండి
EP-RASI-138
రాశీ
శిల్కులు మీకు
అందాన్ని
ఇస్తాయి
రాధాశిల్కు
ఎంపోరియమ్
సన్నిధిస్ట్రీటు
మైలాపూరు, మద్రాసు–600 004
రాధాశిల్క్స్
ధన్ బిల్డింగ్స్
మౌంటు రోడ్డు, మద్రాసు-600 002
దీపావళివరకు ఆదివారాలలోగూడ మా షాపులు తెరచివుంచబడును.

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

ఆర్. ఎస్. వి. — రామచంద్రాపురం

ప్రకృతిలో పూచిన ప్రతి పూవూ వికసించి, విరిసిన నీలి కురుల్లో అందంగా, ఆకర్షణీయంగా అలంకరింప బడాలను కొంటుంది.

ఇది మరీ విడ్డూరంగా వుందిసార్! ఏ అరిటి పువ్వో అలా అనుకుందంటే ఎంత కష్టం ?! చెట్లు చేమలు వాటికి సహజం కనుక పూస్తాయి. కాస్తాయి. అంతేగాని నీలవేణి కురుల కోసం కాదు! (అయినా సవరం జడల్లో పువ్వులాగవని ప్లాస్టిక్ పువ్వులు పెట్టేసుకుంటున్నారు— నీలవేణులు!)

ఎ. కె. జి. ఆర్. — ఆదోని

ఆడవాళ్లు కన్నీటితో మగవాళ్లను వశపరచుకుంటారు.

నోనో, కన్నీళ్ళెందుకు? వాలు చూపు చాలదా?

సృష్టికి ప్రతి సృష్టి చేయగల స్త్రీ గొప్పదా లేక కారణమయిన పురుషుడు గొప్పవాడా?

స్త్రీ, పురుషులిద్దరూ కలిస్తేనే సృష్టి. అంచేత ఎవరికి వారు గొప్పవారు కారు. ఎవరికంటే ఎవరూ తక్కువా కాదు!

వెంకట్ — ఉరవకొండ

అభ్యుదయ పథం వైపు పయనించే వాళ్లని చూసి అవహేళన చేసే వాళ్లలో ప్రథములు ఆడవాళ్లు, అంటే ఒప్పుకుంటారా?

పయనించడం వేరు. పయనిస్తున్నామని చెప్పే వాళ్లను చూసి ఆడాళ్లే ఏమిటి, అంతా చెవులు కొరుక్కుంటారు వెనక!

బి. సి. ఎల్. — ఆదోని

పెళ్లి అయిన ఆడదానికి స్వేచ్ఛ వస్తుంది, అదే మగవానికైతే స్వేచ్ఛ పోతుంది ఎందుకు ?

ఇద్దరికీ పోతుందా పోయే స్వేచ్ఛ ఏదో.

డి. కె. ఎస్. — సికింద్రాబాదు

తెగే దాకా తెంపకూడదన్న సామెత మీరు విన్నారా?

ఆఁ విన్నాను. ముడి విప్పకలిగే అవకాశం ఉంటే తెంపక్కర్లేదనే నా నమ్మకము. కాని, సహృదయంతో పది మంది చేతులేసి ఒక్కొక్కప్పుడు ముడి మరీ బిగిస్తారు. అలాంటప్పుడు కత్తిరించడమే అటు దారానికీ, ఇటు మనకీ న్యాయం. మీరు దూకుడుగా మాట్లాడి పశ్చాత్తాపపడ్డారెప్పుడేనా?

చాలాసార్లు మాట్లాడిన దానికి పశ్చాత్తాపపడ్డానేమోగాని, చెప్పకుండా పూరుకున్నందుకు మాత్రం కాదు.

సుధ — బసంత్ నగరు

ఆడదానికి శీలం ముఖ్యం, మగవారికి?

వారికీ శీలమే ముఖ్యం. ఆడదైనా మగవాడైనా ఒకటే, శీలం పోగొట్టుకుంటే.

వి. కె. ఆర్. — హైదరాబాదు

శత్రువులపట్ల మీ ప్రవర్తన ఎలా ఉంటుంది? మీరు శత్రువుని శత్రుత్వంతో జయించాలనుకుంటారా ?

అది నాకు తెలియదు కాని శత్రువుని ప్రేమించే కంటే స్నేహితులని బాగా చూసుకుంటే చాలని నమ్ముతాను!

ఎస్. ఎల్. ఆర్. — పనపాకం

ఆడదాని జీవితం అద్దాల మేడ, అరిటాకు అంటారు ఎందుకు?

అద్దాల మేడ మీద రాయి పడినా, మేడే రాయి మీద పడినా— చితికేది మేడే. అరిటాకు ముల్లు మీద వాలినా, ముల్లే అరిటాకుకు తగిలినా చీలికలు వాలికలు అయ్యేది అరిటాకే! స్త్రీ జీవితాన్ని కూడా సంప్రదాయాల పేరిట, అలవాటు పేరిట, ఆదర్శం పేరిట, పవిత్రత పేరిట, పాతివ్రత్యం పేరిట, పారమార్థం పేరిట, అరిటాకుగా , అద్దాల మేడగా నిలబెట్టేశారు! దానికేమాత్రం విభిన్నంగా వున్న ఆడదాన్నయినా వింత వింతగా ఆడి పోసుకుంటారు చుట్టూ జనాలు.!!

ఎ. ఎమ్. ఎమ్. — నల్గొండ

గాంధీగారు కులమత బేధాలను విడనాడాలని బోధించాడు. కాని వారి సిద్ధాంతాలను ఆచరిస్తున్న మన రాజకీయ నాయకులు రిజర్వేషన్ల కాలం పొడిగించేస్తున్నారేమిటి ?

రాజకీయ రంగంలో నేడు పబ్బం గడుపుకొందు కదొకటే దారి కనుక!

పి. ఎస్. ఎస్. బి. — హైదరాబాదు

దాసరిగారు దర్శకత్వం వహించినంత కాలమూ మీ "స్త్రీ" పాత్రలకు డోకా లేదు. ఉదా: గోరింటాకులో సుజాత. కాన్వెంట్ ప్లీస్.

రాఘవేంద్రుడున్నంత కాలం మీ కోరికా తీరుతోందిగా— మోసగాడిలో శ్రీదేవి, వపుడీరాముడులో ఎన్. టి. ఆర్, శ్రీదేవి, వేటూరి మీ చెవులూరిస్తూ, "నా యెంటపడక నీ యమ్మ కొడక" అంటున్నంత కాలం మీ మగ పాత్రలకేనా డోకా?!

జె. పి. — అలంపూరు

అస్తవ్యస్తంగా తయారైన నేటి సామాజిక వ్యవస్థ కబంధ హస్తాల్లో చిక్కుకున్న మన దేశ రాజకీయాల పై మీ అభిప్రాయం?

మనుషులు కలుషితం కాక పోతే— రాజకీయాలకేం— అవి బాగానే వుంటాయి. ఈ రాజకీయ పెత్తందార్ల కబంధ హస్తాల్లో చిక్కుకున్నది భారత స్త్రీ గాని మరేం కాదు.

కె. జి. ఎస్. కె. — కుప్పం

పెండ్లిండ్లు స్వర్గంలోనే ఒవుతాయి. మరి విడాకులు?

మీరన్నట్లు అవి స్వర్గంలో జరిగితే— యివీ అక్కడే నిర్ణయింప బడి వుండాలి.

దేవుడు కూడా న్యాయం విడచి ధనవంతుల పక్షమైతే!

ఐతే ఏమిటి? ఐపోయాడనండి. లేకపోతే మనకలడా? డబ్బుకి దెయ్యమే కాదు— దేవుడూ లొంగుతాడు!

నిజం నిలకడ మీద తెలుస్తుంది. మరి అబద్దం?


చేతల్లో తేలి పోతుంది కదా?!

చెడి పోయిన ఆడదానికీ పదవికోసం పార్టీలు మార్చే నాయకులుకీ తేడా ఏమిటి?

ఒకటి భుక్తికోసం చేస్తే— రెండోది అధికార దాహంతో చేసే పని. మొదటిది క్షమార్హం. రెండోది — కాదు.

మీరుచాలా చమత్కారంగామాట్లాడతారుట?

అబ్బో! ఎవరు చెప్పారు? విని వెళ్లిన వాళ్ళా? వినాలనుకుంటున్న వాళ్లా?!



మువ్వల మురళి

(18 వ పేజీ తరువాయి)

ఆ రోజు నన్ను కారులో అప్సరా హోటల్‌కి తీసుకు వెళ్ళి నా మనసులో వుద్దేశం కనుక్కున్నాడు కృష్ణసుమంత్, 'పెళ్ళి చేసుకునే వుద్దేశమా ? చదువు కుంటావా?' అని. నేను ఎటూ చెప్పలేక పోయాను. ఎంత నేను అతన్ని అన్నగా భావించినా, సిగ్గుపడటం సహజం. ఆ రోజు మాట్లాడిన మాటలు ఎంతో ఆప్యాయంగా వున్నాయి. ఆ ఆప్యాయత, ఆ ఆదరణ జీవితంలో మర్చిపోలేను. తరువాత ఆలో చించుకుని చెప్తాను అన్నాను.

అమ్మకు మాత్రం అతను బలభద్రరావు గారి కొడుకు ఏమో! అని అనుమానంగా వున్నా, పైకి ఆ మాట అతన్ని అడగలేక పోతూంది. ఏమో! తన ఊహ నిజమో! కాదో! అడిగితే మతిలేని దానిగా చూస్తా డేమో! అన్న భయం అమ్మకు. అమ్మకు నా మనసులో విషయం తెలుసు, అతన్ని అన్నయ్యగా ఆరాధిస్తున్నానని.

నేను ఆ చనువుతోనే అతనికి నా మన సులో మాట ఉత్తరం ద్వారా తెలియజేశాను. నేను ఒకర్ని ప్రేమించాననీ, నేను పేదదాన్ని ఆయన అయిశ్వర్యవంతుల ఏకైక పుత్రుడు అనీ.

48

అతను ఒక రోజు శాస్త్రి ద్వారా నాకు ఉత్తరం పంపించారు. ఆశ్చర్యంగా అందుకుని చదివాను.

సుదీర్ఘమైన ఆ ఉత్తరం చదవగానే నా సంతోషం ఇంతా అంతా కాదు. సంతోషం పట్టలేక కళ్లనీళ్లు జల జల రాలిపడ్డాయి. అతనునాకు పెద్దనాన్న కొడుకు. పరాయివాడు కాదు, అని తెలిసింది. నాకోసం ఏమైనా చెయ్యడానికి సిద్ధంగా వున్నాననీ, నా సుఖమే తన సుఖము అని వ్రాసిన ఆ మాటలు తలుచుకుంటుంటే నాకు దుఃఖం ఆగలేదు. భోరున ఏడ్చేను. నాకోసం అంతమాట అన్న వాళ్ళు ఎవ్వరూలేరు. తల్లితండ్రీ తప్ప నాకు ఎవ్వరూ తెలీదు. అదీ నా దుఃఖానికి కారణం.

అమ్మకు ఈ విషయం ఎలా చెప్పాలో నాకు తోచలేదు. చెపితే ఏవంటుందో అన్న భయం నాకు.

మర్నాడు అన్నయ్య వచ్చాడు. అమ్మతో చెప్పావా ? అని చాటుగా అడిగాడు. లేదు అన్నాను. అన్నయ్యను చెప్పమంటే అమ్మతో నన్నే చెప్పమన్నాడు. సరే అన్నాను.

ఆ రాత్రి అమ్మకు మెల్లగా అన్నయ్య వ్రాసిన వుత్తరం చదివి వినిపించాను.

ఆ వుత్తరంలో జరిగిన విషయాలు అన్నీ వ్రాస్తూ ఆకర్న ఇలా వ్రాశాడు—

"రోజా ! నువ్వు నా చెల్లెలివి అని తెలిసి నేను ఎంత పొంగిపోయానో ! నిన్ను చూసే వరకూ యింటికి వచ్చేవరకూ నా మనసు ఆగటంలేదు. నాకు ఒక చెల్లెలు వుంటే ! అని చిన్నప్పుడు అనుకునేవాడ్ని. చిన్నాన్న నన్ను ఎంత ప్రాణంగా చూసేవాడో నాకు ఇంకా గుర్తువుంది. నువ్వు చినాన్న కూతురివి అని తెలిసి నేను ఎంత సంతోషించానో చెప్పలేను. అమ్మా నాన్నకు ఈ సంగతి చెప్పాలని ఎంత గానో అనుకున్నాను. నాన్నగార్కి, చిన్నాన్నకు మధ్య వైరం వాళ్ళు మరిచిపోలేదు. ఎలాగ! నా తల పగిలిపోతూంది. మీకు జరిగిన అన్యాయం నాకు తెలుసు. చిన్నాన్న ఆస్తి నీకు అప్పగించడం ఎలాగ ! నిన్ను వాళ్ళకూతురుగా స్వీకరించేటట్లు చెయ్యటం ఎలా!


నువ్వు ప్రేమించిన అతను మన్‌మోహన్, ఎక్కడ వున్నా వెతికి గాలించి తెచ్చి నీకు వివాహం చేస్తాను. ఈ అన్నయ్య మాట నమ్ము. నీవు పేద పిల్లవు ఎందుకు అవుతావు? నువ్వు జోగయ్య నాయుడుగారి మనమరాలివి. లాయర్ కృష్ణసుమంత్ చెల్లెలివి. నీ పెళ్ళి అమ్మా, నాన్నగార్ల చేతులమీదగా జరిపిస్తాను.

రోజా! ఇప్పుడు నేను కొన్ని చిక్కుల్లో పడ్డాను. అమ్మా, నాన్న నా పెళ్ళి నిశ్చయిం చారు. హారితను నేను మనస్ఫూర్తిగా ఇష్ట పడినా, నాకు ఇంత త్వరలో వివాహం చేసు కోవాలని లేదు. చెల్లెలి బాధ్యత నాపై వుంది అని తెలుసుకున్నాక, ఏం చెయ్యాలో నాకు తెలియటం లేదు. అమ్మా, నాన్నగారు ఆ అమ్మాయినే చేసుకోమని ఒకటే పట్టు పడుతూంటే కాదనలేక పోతున్నాను. అసలు నేను అనుకున్నానూ, నీ పెళ్ళిచేసి నిన్ను ఒక ఇంటిదాన్ని చేశాక అప్పుడు చేసుకుందాం అని. పెళ్ళి నిశ్చయం అయిపోయింది. ముహూర్తం కూడా పెట్టేశారు.

అమ్మా, నాన్నగారితో నీ గురించి మెల్లగా సమయం చూసి చెప్పాలి. ఏమాత్రం తొందరపడినా కథ అడ్డం తిరుగుతుంది. అందుకే మన సంగతి ఎక్కడా ఎవ్వరితో ఇంకా చెప్పకూడదని నిశ్చయించుకున్నాను.

రోజా! ఈ విషయంలో నువ్వు నాకు ఒక్క మాట ఇవ్వాలి. మన గురించి నువ్వు ఎక్కడా ఎవ్వరితో అనకూడదు. మనం అన్నా చెల్లెళ్ళం అని ఎవ్వరికీ తెలియకూడదు, మీ వదినకు కూడా తెలియకూడదు. పెళ్ళి అయినా ఎవ్వరికీ తెలియకుండా వస్తూంటాను, వెళ్తూంటాను. నా వలన నీకు అన్యాయం జరుగుతుంది అని అనుకోవద్దు. కొద్ది రోజులు ఓపిక పడితే అమ్మా, నాన్నని ఒప్పిస్తాను. నీకు మన్‌మోహన్‌తో పెళ్ళి జరిపిస్తాను. అన్నయ్యగా నా బాధ్యత నేను నెరవేరుస్తాను. నన్ను నమ్ము. అమ్మకు ఈ విషయాలన్నీ చెప్పు. అమ్మకి ఇష్టమయితే యింటికి వస్తాను, లేదా వద్దంటే మానేస్తాను.

నీ అన్నయ్య,
కృష్ణసుమంత్."



మువ్వల మురళి

వుత్తరం చదివి వినిపించగానే అమ్మ ఏడ్చింది. నాకు అప్పుడే అనుమానం వచ్చింది. ఆ పోలికలు అవీ ఆ అన్నదమ్ముళ్ళవే అనీ, బలభద్రరావుగారి కొడుకే కృష్ణసుమంత్ అనీ తెలిసి కోపంతో ఎన్నో మాటలు అని ఏడ్చింది. అతనికి కనిపించకుండా ఎటు అయినా పారిపోదాం అంటూ పాతవిషయాలు గుర్తు తెచ్చుకుని ఏడ్చింది.

అప్పుడు నేను అమ్మకు అంతా నచ్చచెప్పి బ్రతిమాలుతూ ఏడ్చాను. అన్నయ్య మాటే వింటాను. ఇంకా అభిమానం, పంతాలు, పౌర్షాలు, పట్టుదలలు పట్టుకుని వెలాడితే మధ్య నా జీవితం నాశనం అవుతుంది. అన్నయ్యను చూడకుండా నేను వుండలేనని ఏడ్చాను

అమ్మ అంతా విని ఏమి ఆలోచించు కుందో! అప్పటికి వూరుకుంది. మర్నాడు అన్నయ్య వచ్చాక అన్నయ్యతో చాలాసేపు మాట్లాడింది. అమ్మ ఒక విధంగా చాలా ఆనందించింది పాత విషయాలు అన్నీ మర్చి పోవటానికే ప్రయత్నించింది. మంచానికి చెరో వైపూ మమ్మల్నిద్దర్నీ కూర్చోబెట్టుకుని మా ఇద్దరి చేతులూ కలిపింది.

మా అన్నా, చెల్లెళ్ల కళ్లు కాంతితో గర్వంగా మెరిశాయి.

జీవితం అంతా ఇలాగే వుండాలని నిశ్చ యించుకున్నాం.

ఆ తరువాత అన్నయ్య పెళ్లిశుభలేఖ పట్టుకుని మా యింటికి వచ్చాడు. నిజంగా నాకు చాలా బాధ అనిపించింది, కష్టం కలిగింది. ఒక్కగానొక్క అన్నయ్య పెళ్లికి వెళ్లే అదృష్టం నాకు లేదని కళ్లనీళ్లు గిర్రున తిరిగాయి

నా కళ్లలో నీరు చూసి అన్నయ్యకు కూడా బాధ అనిపించింది. పిన్నిని, చెల్లెల్ని తన పెళ్లికి తీసుకు వెళ్లలేక పోతున్నానే! అని, నేను కూర్చోమని అన్నా కూర్చోకుండా వెళ్లిపోయాడు.

ఆ తరువాత పెళ్లి అయ్యాక కూడా అన్నయ్య మామూలుగానే మా యింటికి వస్తుండేవాడు. నన్ను కాస్సేపు అలా కారులో ఎక్కడికి అయినా తిప్పి తీసుకువచ్చేవాడు

రోజులు గడుస్తున్నాయి అమ్మకు ఒంట్లో బాగుండటంలేదు. హాస్పటల్లో జాయిన్ చేశారు. ఒకరోజు అమ్మకు ఏం బాగోకపోతే శాస్త్రి వెళ్లి అన్నయ్యను తీసుకు వచ్చాడు. నువ్వు, అన్నయ్య ఆరోజు ఏదో రిసెప్షన్‌కి వెళ్ళారట. అన్నయ్య వెంటనే వచ్చేశాడు హాస్పటల్లోకి. కాసేపటికి అమ్మ కోలుకుంది. అన్నయ్య వెళ్లిపోయాడు.

అమ్మ హాస్పటల్లో ఇరవై రోజులుంది అమ్మ ప్రాణం పోయింది. అంతా అన్నయ్య చేతులమీదే చేశాడు. రోజులు అలా గడుస్తు న్నాయి. అన్నయ్య చాలాసేపు నాదగ్గరే నాకు ధైర్యం చెపుతూ కూర్చునేవాడు.

రోజూ అన్నయ్య ఇంటికి రావటం, రాతులు చాలాసేపు వుండటం ఇరుగూ పొరుగూ అంతా నాపై అనుమానంగా చూడసాగారు ఒకరోజు ఈ సంగతే అన్నయ్యతో చెప్పుకుని ఏడ్చాను, ఈ బంధిఖానా నాకు ఎన్నాళ్ళు అని! అన్నయ్య కూడా బాధపడ్డాడు. త్వర లోనే నా చెల్లెలిగా అందరికీ తెలియజేస్తాను అన్నాడు.

రోజులు అలా భారంగా గడుస్తున్నాయి. ఇరుగు పొరుగుతో ఒకరోజు చాలా గొడవ అయిపోయింది. ఇక ఆ వీధిలో తల ఎత్తుకో లేక పెట్టి తీసుకుని మీ యింటికి వచ్చేశాను. నీకు నేను ఎవరో తెలీదు. అన్నయ్యకు మాట యిచ్చాను, ఎవ్వరికీ ఈ విషయం చెప్పనని. నీకు నాపై అనుమానం వచ్చింది. నన్ను, అన్నయ్యను అనుమానించి, నీవు బెంగతో వుండసాగావు


ఆరోజు నన్నూ, నిన్నూ అన్నయ్య సినిమాకు తీసుకువెళ్తాను అంటే నీవు అన్నయ్యతో పోట్లాట పెట్టుకున్నావు నా గదిలో నేను ఏడుస్తూ పడుకున్నాను. అన్నయ్య నువ్వు పడుకున్నాక నా గదిలోకివచ్చి నన్ను ఓదార్చి, కళ్ళుతుడిచి ధైర్యంచెప్పాడు. వదిన మాటలు పట్టించుకోవద్దనీ, మన్‌మోహన్ అడ్రసు తెలిసింది అనీ, ఆ విష యాలు చాలాసేపు మాట్లాడుతూ నా గది లోనే కూర్చుండి పోయాడు. మాకు ఆ కబు ర్లలోపడి టైమే తెలియలేదు. కాస్సేపటికి అన్నయ్య వెళ్లిపోయాడు. మన్‌మోహన్‌గురించి ఆరాత్రి అంతా ఆలోచిస్తూ తీయనిఊహలతో గడిపేశాను.

ఒకరోజు అన్నయ్య తన తలకి క్రీమ్ రాయమని నిన్ను పిలిస్తే నువ్వు కోపంగా రాయనని అనటంతో, నన్ను పిలిచి రాయ మన్నాడు. ట్యూబ్ మూత తియ్యగానే ఒక్క సారి క్రీమ్ అంతా బైటకు వచ్చేసింది. నా చీరపై పడిపోయింది. చీరకు అంటుకు పోయింది అని గోలపెట్టాను. అన్నయ్య నవ్వి చీర మార్చేయ్ అన్నాడు. మేము ఇద్దరం గదిలో నవ్వుకుంటుంటే నువ్వు ఏమేమో ఊహించుకుని వుంటావు. నీవు తెలివితప్పి పడిపోయావు.

ఆ తరువాత నువ్వు నాపై చాలా కోపం పెంచుకున్నావు, నేను అంటే. అన్నయ్యకు, నీకు మాటలు లేవని తెలుసుకున్నాను.

49

ఒకరోజు అన్నయ్య కోర్టునుండి వస్తూనే నాకు చెప్పాడు— నువ్వు త్వరగా తయారయి నాకూడా రావాలి అని. నేను ఆశ్చర్య



పోయాను. ఎక్కడికి అని అడిగినా చెప్పలేదు. అన్నయ్యతో బయిలుదేరి వెళ్ళాను. కారు తిన్నగా విక్రమ్ హోటల్ ముందు ఆగింది. ఇదేమిటి? ఇక్కడికి ఎందుకు? అని అడిగాను. చెప్తాను. నాకూడా రా అంటూ హోటల్ లోపలికి తీసుకువెళ్ళాడు. హోటల్ రూమ్‌లో అడుగుపెట్టిన నేను అలాగే వుండి పోయాను. మన్‌మోహన్ చిరునవ్వుతో నావైపే చూస్తున్నాడు. కలా? నిజమా! అని ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయి పోయాను.

అన్నయ్యా, మన్‌మోహన్ ఇద్దరూ చాలా సేపు పెళ్ళి విషయాలు మాట్లాడుకున్నారు. అంతలోనే అన్నయ్యకు తెలిసిన అతను వస్తే అవతలకు వెళ్ళి మాట్లాడుతున్నాడు. మన్‌మోహన్ కొంటె మాటలు, కొంటె చూపులకి నేను చాలా సిగ్గుపడిపోయాను. మళ్ళీ అన్నయ్య ఆ గదిలో అడుగు పెట్టగానే గప్‌చిప్‌గా ఏం తెలియనట్టు బుద్ధిమంతుడిలా కూర్చున్నాడు. కారులోవచ్చేస్తుంటే అన్నయ్య అడిగాడు— ఇప్పుడు తెలిసిందా, నేనుఎక్కడికి తీసుకువెళ్ళానో! అని. అన్నయ్యతో ఏం మాట్లాడతాను! భోజనాల దగ్గర చెప్పాడు, మీ వదిన పడుకున్నాక నీ గదిలోకి వచ్చి చెప్తాను అని. అన్నయ్య నాతో ఏం రహస్యం మాట్లాడాలి అన్నా నువ్వు పడుకున్నాక నా గదిలోకి వచ్చేవాడు. చాలాసేపు ఆ విషయాల గురించి మాట్లాడుకునే వాళ్ళం. ఆ రోజు రాత్రి వచ్చి మన్‌మోహన్‌ని రిజిష్టర్ మ్యారేజ్ చేసుకోమని ఒప్పిస్తున్నాను. అతను ఒప్పుకుంటే మీకు ఇద్దరికీ ముందు రిజిష్టర్ మ్యారేజ్ చేయించేస్తాను అన్నాడు. నేను ఏం మాట్లాడలేదు.

వదినా! ఆ రోజు మన్‌మోహన్, నేనూ రిజిష్టర్ మ్యారేజ్ చేసుకునే రోజు. నేను ఎంత ఆనందించానో, అంత బాధ పడ్డాను నాకూడా నువ్వు వస్తే అని. అన్నయ్య అందుకు ఒప్పుకోలేదు. ఈ సంగతి మరొకళ్ళకి తెలియకూడదని కచ్చితంగా చెప్పేశాడు. నేను ఏమీ అనలేక పోయాను.

మన్‌మోహన్‌తో నాకు రిజిష్టర్ మ్యారేజ్ జరిగిపోయింది. అన్నయ్య కోర్టుకి, ఆయన హోటల్‌కి, నేను యింటికి వచ్చేశాం. మర్నాడు పెద్దనాన్న, పెద్దమ్మ వైజాగ్ వస్తున్నారని తెలిసి ఇప్పుడప్పుడే వాళ్ళకంట పడవద్దని చెప్పి, అన్నయ్య నన్ను ఆయన వుంటున్న హోటల్‌కి తీసుకు వెళ్ళి అక్కడ వుంచేడు. వాళ్ళు వెళ్ళంగానే మర్నాడు రాత్రి మీ యింట్లో డిన్నర్ ఏర్పాటు చేశాడు అన్నయ్య. ఆయనా, మరో ఫ్రెండ్స్ ఇద్దరూ మొత్తం ముగ్గురు వచ్చారు. మన్‌మోహన్‌కి నిన్నుచూస్తే చాలా జాలివేసింది అట. పాపం! అనవసరంగా బాధపెడుతున్నాం. మా వలనే కదా! అను కున్నారట నా మాటలు విని. అందుకే నీ వైపు అలా రెప్ప వాల్చకుండా చూస్తే నీవు ఏమైనా అనుకుని వుండవచ్చు. తరువాత నీవు ఆయనకు కనిపించలేదు అట. తరువాత పెద్దమ్మ, పెద్దనాన్న వెళ్ళిపోయారు. మన్ మోహన్ పూనా వెళ్ళిపోయాడు. నేను యింటికి వచ్చేశాను. అన్నయ్యకి ఎప్పుడైనా గుర్తువస్తే నన్ను ఏదోఒకటి అని ఉడికించే వాడు. నాకు ఆ యింట్లో భయంపోయింది. నేను ఆ యింటి ఆడపడుచుని, లాయర్ కృష్ణమూర్తి చెల్లెల్ని — నన్ను ఎవరు ఏమంటారు అన్న ధీమా వచ్చేసింది, నాలో!

జపానులో స్త్రీల షాపింగ్ అలవాట్లు!

జపాను స్త్రీల షాపింగ్ అలవాట్లు ఏ రకంగా వుంటాయి? ఈ ప్రశ్నకు సమాధానం అంత తేలికయినదికాదు. టోక్యోలోని డిపార్టుమెంట్స్ స్టోర్సువారు ఒక సర్వేచేసి యీ క్రింది విషయాలను కనుగొన్నారు. నూటికి 52 మంది స్త్రీలు నెలకు రెండు సార్లు లేక మూడుసార్లు షాపింగ్ చేస్తారు. 34 శాతం మంది వారానికి ఒకటి లేక రెండు సార్లు షాపింగ్ చేస్తారు. 51 శాతం మంది ఏదైనా ప్రత్యేకంగా కొనవలసి వుంటేనే షాపింగ్‌కు బయలుదేరుతారు. సరదాకోసం షాపింగ్ చేసేవారు నూటికి 25 మంది వరకూ వున్నట్లు తేలింది. అయితే ప్రతి ఐదుగురిలోనూ నలుగురు స్త్రీలు బేరం ఆడడం పట్ల కుతూహలం చూపిస్తున్నారు. చిన్నవారు రంగుకు, నాణ్యానికి మొగ్గు చూపిస్తారు. 30 నుండి 50 సంవత్సరాల వయసు గల వారు మాత్రం ధరనుబట్టి తమ మోజును ప్రకటిస్తారు.

[గ్లోబల్]

ఒకరోజు నువ్వు యిల్లు విడిచి వెళ్ళి పోయావు. అన్నయ్యా, నేనూ నిలువునా నీరైపోయాము. మీ అన్నయ్యా వాళ్ళూ వూళ్ళోలేరు. ఎక్కడికి వెళ్ళావు? ఇవే మా ఆలోచనలు. అన్నయ్య నీకోసం వూరు అంతా తిరిగాడు, పిచ్చివాడిలా. ఎవరో చెప్పారట —నువ్వు స్నేహితురాలి యింట్లో వున్నావని. వాళ్ళని నీకు తెలియకుండా అడిగితే 'నిజమే' అని చెప్తూ, "మేము జాగ్రత్తగా చూస్తాం. వాళ్ళ అన్నయ్య వాళ్ళు వూరునుండి వచ్చాక తీసుకువెళ్ళి వాళ్ళ యింటిదగ్గర దిగబెడ్తాము" అని చెప్పారు. తేలికయిన మనసుతో అన్నయ్య ఆ రాత్రి పన్నెండు గంటలకు వచ్చాడు. రావటంతోనే అలసిపోయినట్టు మంచంమీద పడుకుండి పోయాడు.

ఆ తరువాత మీ అన్నయ్య వచ్చి చాలా గొడవ పెట్టడం నీకు తెలిసిన విషయమే!

ఆ రాత్రి అన్నయ్య బాగా ఆలోచించి, ఏమైతే అయిందని నన్ను మద్రాసు యింటికి తీసుకువెళ్ళి అప్పగించేయాలని నిశ్చయించు కుని, నాలుగు రోజులు తరువాత నన్ను తీసుకుని, మద్రాసు ప్రయాణం అయ్యాడు. నాకు చాలా భయం కలగసాగింది. అక్కడ ఏం గొడవ జరుగుతుందో అని.

అన్నయ్యా, నేను యింట్లో అడుగు పెట్టగానే ఈ అమ్మాయి ఎవరు! హరిత రాలేదా! అంటూ అడిగారు.

'చెప్తా' అంటూ అన్నయ్య తాపీగా స్నానం అయి, భోజనాలు అయ్యాక తీరిగ్గా రాత్రికి పెద్దనాన్నతో పెద్దమ్మతో అంతా చెప్పేశాడు. మొదట వాళ్ళు నిశ్చేష్టు లయ్యారు. పెద్దనాన్న ముఖం గంభీరంగా మారిపోయింది. ఆయన మౌనం వహించారు.

అన్నయ్య పెదనాన్నకి చాలా విషయాలు బోధపరుస్తూ ఆఖరి మాటగా చెప్పాడు, రోజాకి ఈ యింట్లో స్థానం లేకపోతే నాకూ వద్దు. ఈ ఆస్తీ వద్దు! అంటూ ఖచ్చితంగా చెప్పాడు.

నేను దుఃఖం ఆపుకోలేక పెద్దనాన్న కాళ్ళమీద పడిపోయాను నాన్న, అమ్మా లేని నాకు మీరే అమ్మా, నాన్నా అంటూ.

(ఇంకా వుంది)

డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

బి. ఎ. ఆర్ — చాగల మర్రి

నా వయస్సు 60 సం.లు. నాకు అన్నము జీర్ణము కావటములేదు. అన్నము తింటే కడుపు ఉబికి వస్తున్నది. పది గజములు నడిస్తే ఆయాసం వస్తున్నది.

వయస్సునిబట్టి ఆహారవిధానాలలో కొద్దిమార్పులు చేయటం అవసరం. 60 వయస్సు పైబడిన వారు కొద్ది కొద్దిగా ఎక్కువ సార్లు ఆహారం తీసుకోవటం మంచిది.

నడిస్తే ఆయాసం రావటానికి వైద్యుల చేత హృదయం, ఊపిరితిత్తులు పరీక్ష చేయించుకోవటం అవసరం. కడుపు ఏమి తిన్నా ఉబ్బరంగా ఉంటే శస్త్ర చికిత్స చేసే వైద్యుల సలహా పొందటం మంచిది.

పి. ఎస్. - అనంతపురం

మా అబ్బాయి వయసు 15 సం.లు. చిన్న తనములో పోషణ సరిగ్గా లేక బలహీనంగా అయ్యారయినాడు. 7వ సంవత్సరములో ప్రైమరీ కాంప్లెక్స్ అని ఇంజక్షనులు, మందులు డాక్టరు సలహాపై వాడినాము. ఇప్పటికీ పక్కలు తడుపుతున్నాడు. మందులతో కంట్రోలు చెయ్యకూడదు, ప్రమాదము అంటున్నారు. హోమియో మందులు కొద్ది రోజులు వాడినాము. గుణం కనిపించలేదు. వర్షా కాలంలో రాత్రి 2,3 సార్లు ఆదమరచి నిద్రపోతే పగలుకూడా పక్కలో మూత్రం విసర్జిస్తున్నాడు. దయచేసి దీనికి నివారణోపాయం తెలియజేయండి.

మీ అబ్బాయికి వెన్నెనక ఎక్స్ — రే తీయించి వైద్యులకి చూపించండి. స్పైనా బైఫిడా అనే అవలక్షణం వెన్నెముకలో ఉంటే ఇలా జరిగే అవకాశం ఉన్నది.

నిద్ర పోయే ముందు నీళ్ళు ఎక్కువ ఇవ్వకండి. మందులతో కంట్రోలు చేయుటవల్ల పెద్ద ప్రమాదం ఏదీ లేదు.

సి. వి. ఆర్. ఆర్ — తలచేరు

నా వయస్సు 38 సం.లు. నాకు రెండు సంవత్సరముల నుండి ఎడమవైపు చెస్టు పెయిన్స్ వస్తున్నది. అప్పుడప్పుడు ఎడమ చెయ్యి కూడా నెప్పి వసున్నది. బి.పి. నార్మల్ కంటే కొంచెము ఎక్కువగా ఉన్నది. ఇక్కడి హార్టు స్పెషలిస్టు చేత అన్ని రకాల టెస్టులు చేయించుకొన్నాను. మందులు వాడుతున్నాను. ఇప్పుడు కూడ పూర్తిగా మాని వేసాను. కాని ఇప్పటి వరకూ పూర్తిగా తగ్గలేదు. ఏమి చెయ్యాలి?

ఎడమ వైపు ఛాతీ నెప్పి అనగానే హృదయం సంబంధమైన రోగమే అయి ఉండాలనేది తప్పు. ఈ నెప్పి రావటానికి చాలా కారణాలున్నాయి. ముఖ్యంగా కడుపులో పుండు వల్లగాని, కడుపు [స్టమక్] గోడలు వాయటం వల్లగాని నెప్పి ఏర్పడే అవకాశం ఉన్నది.

హార్టు స్పెషలిస్టు పరీక్ష చేసి ఏమీలేదన్నతరువాత ఇంకా నెప్పి వస్తుంటే, గాస్ట్రో ఎంటరాలజిస్టులకి చూపించండి.

జి. పి. — చాపర

మా తమ్మునకు 19 సం.లు. ఆరోగ్యముగానే ఉంటాడు. 6 సంవత్సరములనుండి రెటీనా డిటాచ్ మెంట్ వల్ల రెండు కళ్ళు కూడ కనిపించటము లేదు. మద్రాస్, కలకత్తా తీసుకొని వెళ్ళి చూపించాను. దృష్టి వచ్చే అవకాశము ఉన్నదా?

రెటినల్ డిటాచ్ మెంట్ ఏర్పడిన వారికి, రెటినల్ కోయాగులేటర్ అనే సాధనంతో వెనువెంటనే చికిత్స చేయవలసి ఉంటుంది. డిటాచ్ మెంట్ అయిన కొద్ది రోజులలో కొయాగులేషన్ చేయటం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి.

మీరు మద్రాసులో శంకర్ నేత్రాలయాలో ఉన్న డాక్టర్ బద్రీనాథ్ గారిని కలుసుకున్నారా?

వి. బి. ఎస్. ఆర్. — ఆత్మకూరు

నేను చిన్నప్పుడు 'పచ్చబొట్లు' పొడిపించుకున్నాను. చేతులమీద, నుదుటిమీద. ఈ పచ్చ బొట్లు లేకుండా పోయేటట్లు చేయాలంటే ఏమిచెయ్యాలి?

ఈ పచ్చ బొట్లు పోగొట్టడం చాలా కష్టం. అయినా హైదరాబాద్, విశాఖపట్నం, గుంటూరు మొదలయిన కేంద్రాలలోని సర్జరీ డిపార్టుమెంట్లలో చూపించండి. "స్కిన్ గ్రాఫ్టు" చేసేసమయంలో లాగానే ఆ ప్రాంతం నుంచి చర్మం తీసివేసి తొడ మీది చర్మం వేయటం వల్ల ఏమైనా ఫలితం కనిపించవచ్చును.


తెల్ల జుట్టు,
జుట్టుకు వేసే
రంగుల గురించి మీ
మూఢనమ్మకాలన్నిటినీ
తేలికగా కొట్టివేస్తున్నది
గోద్రెజ్
జుట్టు తెల్లబడడం సహజం
అవును, నిశ్చయంగా. కాని తెల్ల జుట్టును అలాగే వదిలేయడం మాత్రం అసహజం. ఎందుకంటే, గోద్రెజ్ వారు జుట్టుకు రంగు వేసుకోవడాన్ని షాంపూ చేసుకోవడమంత సహజంగా, అంతే సులభంగా రూపొందించారు.
తెల్ల జుట్టు ఉంటే 'కొట్టవచ్చినట్టుగా' కన్పిస్తుంది!
తెల్ల జుట్టు 'కొట్టవచ్చినట్టుగా' కన్పించడమే కాదు, అందువల్ల మీరు ఏళ్లు పైబడినట్టుగా కూడా కన్పిస్తారు. కావలిస్తే మీ స్నేహితుడి నడగండి.
ఎవరంత కష్టపడి జుట్టుకు రంగు వేసుకుంటారు?
ఎవ్వరూ చెయ్యరు. అందుకే గోద్రెజ్ వారు తనంతట తానే వ్యాపించే హెర్ డైని మీకందిస్తున్నారు. ఎంతో శ్రమపడి జుట్టును విడదీసి రంగు వేసుకోనక్కర్లేదు. మీరు చెయ్యవలసిందల్లా ఈ హెర్ డైని జుట్టుకు పట్టించి నురుగు వచ్చేలా రుద్దడమే. కాస్పేపు ఆగి తరవాత దాన్ని కడిగి వేయాలి. ఎంతో సులభం కదూ!
రంగు వేసుకోవడం వల్ల జుట్టుకు హాని కలగదా?
కొన్ని పాత రకం హెర్ డైల వల్ల తప్పకుండా హాని కలగవచ్చు అందుకే గోద్రెజ్ హెర్ డై ప్రత్యేకంగా రూపొందించబడింది. దీనిలోని 'హెర్ కండిషనర్' వల్ల మీ జుట్టు ఆరోగ్యంగా నిగనిగలాడుతూ ఉంటుంది.
భారతదేశపు
మొట్టమొదటి
తనంతట తానే
వ్యాపించే
హెర్ డై!
Godrej
Permanent
hair dye
Just shampoo it in
గోద్రెజ్
పర్మనెంట్ హెర్ డై
—జుట్టుకు రంగు వేసుకోవడంలో 'శ్రమ' లేకుండా చేస్తుంది. అంచేత, దీనితో మీరు మీ వయస్సును తగ్గించుకోవచ్చు.
రెండు సైజుల్లో లభిస్తుంది: 20 మి.లీ. మరియు 40 మి.లీ.
పురుషుల కోసం
మరియు స్త్రీల కోసం
2 రంగుల్లో:
సహజమైన నలుపు
గాఢమైన గోధుమ రంగు.
CASG5-134-244 Tel.

హైదరాబాదు నోట్‌బుక్

శ్రీ హరిహరప్రియ :

వెర్రి వేయి విధాలు— అంటారు పెద్దలు. ఆ వేయి వెర్రులలో సాహిత్యపు వెర్రి మరీ విపరీతమైంది. ఇది పట్టినవాడు ప్రపంచం దృష్టిలో బాగుపడడం ప్రాకృత కవి వజ్జాలగ్గకారుడు చెప్పినట్లు క్షపణక స్వర్గారోహణం వంటిది. ఈ వెర్రివారు ప్రపంచ ప్రజలంతా తమవారేనంటూ వారి వికాసానికి కృషి చేస్తుంటారు. దూషణ భూషణ తిరస్కారాలను పరుకుచేయరు. అలాటివారిలో ఒకరు శ్రీ సాతవల్లి వెంకట విశ్వనాథం. శతాబ్దాల కింద బెంగుళూరులో స్థిరపడిన తెలుగు వంశం. సాహిత్యం ద్వారా సామరస్య సాధన దృష్టితో— ముఖ్యంగా తెలుగు కన్నడాల ఆలీనప్రదానంతో నూతన సాహిత్య సౌరభాలు విరజిమ్మడానికి హరిహరప్రియ అరు ఏకాంగ వీరులుగా కృషి చేస్తున్నారు. పొంగు వారే యువరక్తం తెలుగు, కన్నడాలలో ఉద్రేకంతో రచనలు సాగిస్తున్నారు. సర్జన సాహిత్యంకన్నా విమర్శ సాహిత్యంపై ప్రీతి మెండు. కథలు, నవలలు వంటివి వ్రాయరా?— అంటే చ! అలాటి కింది మట్టం రచన నావల్లకాదు— అనే సాహసికులు. ఇంతవరకు తెలుగు నుంచి విశ్వనాథ సత్యనారాయణగారి వ్యాసాలు, సంజీవదేవ్‌గారి వ్యాసాలూ, నార్లగారి జాబాలి, మరికొందరి రచనలు కన్నడీకరించారు. కన్నడ, తెలుగు సాహిత్య వినిమయమనే ఒక గ్రంథంలో ఉభయ భాషల సాహిత్యాలు పరస్పర వినిమయాలను వివరించారు. డాక్టర్ చిదానందమూర్తి వ్యాసాలను పరిశోధన అనే పేర ఆంధ్రీకరించారు. అనువాదాలను మపులిక రచనలని పించే లేఖిన సిద్ధులు. కొన్ని కన్నడ పత్రికలకు, సంకలనాలకు సంపాదకత్వం నిర్వహించారు. కన్నడ సాహిత్య క్షేత్రం నేడు కేవలం విశ్వవిద్యాలయాల బిగ పిడికిళ్లలో ఉంది. కన్నడ సాహిత్యపరిషత్తు, కన్నడసాహిత్య అకాడమీ మున్నగు సాహిత్య సంస్థలన్నీ విశ్వవిద్యాలయాల ఆచార్యులతో నో, వారి అనుచరులతో నో నిండిపోయాయి. వెలుపలివారు సేవచేయడానికి అవకాశం లేకుండా వారు అడ్డుపడుతున్నారు. చేసిన దానిని పరిగణించరు— అని ఆక్రోశిస్తారు హరిహరప్రియ.

నేను వ్రాస్తూనే ఉంటాను, పుస్తకాలు ప్రచురిస్తూనే ఉంటాను అని ఆయన సమాధానం. భారతదేశ సమైక్య సాధనలో సాహిత్యం అగ్రగణ్యం గనుక హరిహరప్రియ వంటివారు చాల అవసరం. వారిని అటు ప్రభుత్వమూ ఇటు ప్రజలూ ఆదరించాలి.



నెల్లూరులో అక్కినేని జన్మదినోత్సవంలో నటరాజ పూజ చేస్తున్న సినీనటి శ్రీలక్ష్మి. ప్రక్కనున్నది నెల్లూరు సుందరరామిరెడ్డి.

రెండు మహిళా పోలీసు స్టేషన్లు :

పోలీసు కమీషనర్ శ్రీ పవిత్రన్ సెప్టెంబరు 3 వ తేదీన జంట నగరాలలో రెండు మహిళా పోలీసు స్టేషనులను ప్రారంభించారు. వీటిలో ఒకటి కాచిగూడ స్టేషనులోను రెండవది సికిందరాబాదులోను నెలకొన్నాయి. రాష్ట్రంలో మహిళా పోలీసు స్టేషను నెలకొనడం ఇదే మొదటి సారి. కాచిగూడ పోలీసు స్టేషనులో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్, ఏడుగురు హెడ్ కానిస్టేబుల్సు పనమండుగురు కానిస్టేబులులు వుంటారు. సికిందరాబాద్ స్టేషనులోను ఇంతమందే వుంటారు. రెండు స్టేషనులకు ఇన్‌స్పెక్టర్ ఒకరే.

ఉపశ్రుతి :


కులాలు పోవు అని ఎలుగెత్తి చెబుతున్నారేమో దివాకర్ల వేంకటావధానిగారివంటి విద్వాంసులు కూడా! అనినన్ను ప్రశ్నించాడు నాపక్కనకూర్చున్న ఒక శ్రోత జన్మాంతరవైరాలు కావ్యాస్కరణ సభలో. అయినా పై ఎందుకుకోసం మీకు? రాజకీయ నాయకులు ఒకవైపు కులాలు నశించాలి అంటూనే, కులాల మీదే విద్యాసంస్థలలో ప్రవేశాలు, ఉద్యోగాలు, విధాన సభా ఎన్నికలు జరుపుతున్నప్పుడు కులాలు పొమ్మంటే ఎలా పోతాయి అన్నాడు మరొక శ్రోత.

—తిరుమల రామచంద్ర




చైతన్యవంతమైన
సౌందర్యము
సహజానందాన్ని
అనుభవించండి
రంగుల రమ్యంలో
డిజైనుల నవ్యంలో
ప్రకృతి సాన్నిధ్యంతో
ప్రత్యేకమైన
తగ్గింపు
20%
6-10-80 నుండి
6-11-80 వరకు
కో-ఆప్టెక్స్

గెలవండి తెలుపు యుద్ధం



బోనస్ బార్ సిద్ధం



బోనస్ శక్తిని పరీక్షించి చూడండి.
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్. సాటిలేని పొదుపు—
గుర్తింపు గల మరే డిటర్జెంట్ బార్‌తోనైనా సరే దీని
పనితనాన్ని, వెలని పోల్చిచూడండి.
పసుపు, ఆకుపచ్చ రంగుల్లో దొరుకుతుంది
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్

టాటావారి తయారీ



everest/80/SH/431-tl

అవీ - ఇవీ - అన్నీ

జీవరహస్యం

న్యూయార్క్ యూనివర్శిటీలో కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న డా. వేమూరి వేంకటేశ్వరరావు వ్రాసిన ఈ తెలుగు పుస్తకం ముద్రణ, గెటప్ కూడా చక్కగా ఉన్నాయి. 125 పుటలు. రచయిత తెలుగు చాలా సరళంగా కూడా ఉంది. వెల 12 రూపాయలు. అమెరికాలో అయితే రెండున్నర డాలరులు. ప్రతులకు వేమూరి సోమేశ్వరరావు, ఘుషా ఆసుపత్రి దగ్గర, తుని, తూ. గో. జి.కి వ్రాయవచ్చును.

రాఘవ పావనీయం

శ్రీ కావూరి పూర్ణ చంద్రరావు రాసిన రాఘవ పావనీయము అనే 90 పేజీల పద్య కావ్యం వెల ఆరు రూపాయలు. ప్రతులకు రచయిత పేర రెండవ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ– 3కి వ్రాయవచ్చును.

మన సినిమాలు

ఆంధ్రపత్రిక [దినపత్రిక]లో మన సినిమాలు శీర్షిక క్రింద ప్రముఖ చిత్రకారుడు, కార్టూనిస్టు శ్రీ గీతా సుబ్బారావు వేసిన కార్టూన్‌లను ఈ పుస్తకంలో పునర్ముద్రించారు. కార్టూన్‌లతో పాటు నటీనటుల ఛాయా చిత్రములను కూడా అందంగా అచ్చు వేశారు. త్రివర్ణ ముఖచిత్రంగల ఈ పుస్తకం వెల నాలుగు రూపాయలు. ప్రతులకు : సుధాబుక్స్, రామారావు వీధి, గాంధీనగరం, విజయవాడ — 520003.

యేసు కృషీయము

ఆధునిక ధన్యర్థి కావ్యమైన ఈ చిన్న పుస్తకం శ్రీ గాడేపల్లి కుక్కుటేశ్వరరావుగారు రాశారు. వెల 2రూపాయలు, ప్రతులకు రచయిత పేర ప్రభుత్వ కళాశాల, రాజమండ్రి– 4కి వ్రాయవచ్చును.

బలకట్టు బాపులు

లక్ష్మిరమణ గారు లోగడ పత్రికలలో ప్రచురించిన వివిధ కథలను ఏర్చికూర్చిన సంకలనమిది. దీని వెల 8రూపాయలు. శ్రీ శిల్పి పబ్లికేషన్స్, నెం. 87, మొహిదీపట్నం, హైదరాబాద్—28 రాయవచ్చును.

పరిశోధన

ప్రొఫెసర్ ఎం. చిదానందమూర్తి కన్నడ రచనకు ఈ పరిశోధన [వ్యాసాలు] పరిహార ప్రియగారి తెలుగు అనువాదం. ప్రతులకు : బయలుసీమె ప్రకాశన, నెం. 44, ఫస్టుబ్లాకు, రాజాజీనగర్, బెంగుళూరు– 10కి, రాయాలి. వెల 5రూపాయలు.

కోపూరు

డా. కోపూరు జీవితంమీద శ్రీ లవణం రాసిన చిన్న పుస్తకం ఇది. వెల 4రూపాయలు, పుటలు 63, ప్రతులకు నాస్తిక కేంద్రం, విజయవాడ— 6కి రాయాలి.

మాట్లాడిన మానవత


వచన కవితా సంపుటి. రచన : శ్రీ సున్నా అచ్యుతరావు. 88పేజీలు, వెల : 5రూపాయలు. ప్రతులకు : ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ లేక 14, సుంకు రామచెట్టి వీధి, మద్రాసు—600001 లేదా రచయిత పేర వేదమణి పబ్లికేషన్స్. పొడుగు నారాయణమ్మ కాలనీ, శ్రీకాకుళం— 532001.

జన్మాంతర వైరమ్

కర్మసిద్ధాంతకావ్యం, రచన : డాక్టర్ బోయి భీమన్న, 160పేజీలుగల ఈ పుస్తకం వెల: 15 రూపాయలు. ప్రతులకు : సురేఖా ప్రచురణలు, 1.సి.85, ఇర్రలమంజిల్ కాలనీ, హైదరాబాద్—4.

శ్రీ సోమసుందర్ కి రాజాలక్ష్మి అవార్డు

మహాకవి కీ. శే. దేవులపల్లికృష్ణశాస్త్రిగారి జీవితం, వ్యక్తిత్వం అన్న అంశంపై ప్రముఖ కవి, విమర్శకుడు శ్రీ ఆవత్స సోమసుందర్ వ్రాసిన సమగ్రవ్యాసం రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు (రు. 3000లు) పొందింది. ఈ అవార్డుని కృష్ణశాస్త్రిగారు దివంగతులైన వెంటనే ప్రకటించడం జరిగింది. ప్రఖ్యాత కవులు, రచయితలు అయిన ముగ్గురు ప్రముఖులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి అసంఖ్యాకంగా వచ్చిన వ్యాసాలలో శ్రీ సోమసుందర్ రచనని ఉత్తమంగా ఎన్నిక చేశారు. నవంబరు 19న జరిగే రాజాలక్ష్మి ఫౌండేషన్ ద్వితీయ వార్షికోత్సవంలో ఈ సంవత్సరానికి అవార్డు పొందిన డా. బాలమురళీకృష్ణతో పాటుగా రచయితకు అందచేస్తారు.



భాగ్యలక్ష్మి

మిమ్ములను వరించబోతోంది

మొత్తము బహుమతుల విలువ:

రూ. 9,90,000

బహుమతుల మొత్తము : 33,351

3 సిరీసులకు చేర్చి:

3	మొదటి బహుమతులు	రూ. 1,00,000/-	ఒక్కొక్కటి
6	రెండవ బహుమతులు	రూ. 20,000/-	ఒక్కొక్కటి
12	మూడవ బహుమతులు	రూ. 5,000/-	ఒక్కొక్కటి
30	నాల్గవ బహుమతులు	రూ. 1,000/-	ఒక్కొక్కటి
300	ఐదవ బహుమతులు	రూ. 100/-	ఒక్కొక్కటి
3000	ఆరవ బహుమతులు	రూ. 50/-	ఒక్కొక్కటి
30,000	ఏడవ బహుమతులు	రూ. 10/-	ఒక్కొక్కటి

ప్రతి 100 టికెట్లకు 1 బహుమతి

స్టేట్ లాటరీస్ డైరెక్టరేట్ చే
జారీ చేయబడినది.


మూడవ డ్రా:
12.11.80

ఆంధ్రప్రదేశ్
ప్రభుత్వ లాటరీ

విక్రయదార్లు: ఆంధ్రప్రదేశ్
స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ లి.
5-10-174, ఫతేమైదాన్ రోడ్,
హైదరాబాదు-600 004

టికెట్ ఖరీదు రు 1/-

త్వరపడండి!
నేడే మీ టికెట్ కొనండి



దీపావళి
(లక్ష్మీపూజ పండుగ)

బహుమతులు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే
గ్యారంటీ చేయబడినవి.

ASP/B/8014/TEL

తాజా వార్తలకు ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి!



Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street
Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.




"ఎందుకంటే మేము సూపర్ డస్ట్ టీనే వాడతాం. దానియొక్క చిక్కటి డికాక్షన్, అమోఘమైన రుచి మా అందరికీ ఎంతో నచ్చుతుంది. అదిగాక అది వాడితే చాలా మితవ్యయం కూడా. సూపర్ డస్ట్ టీ తప్ప మరియే యితర టీ మా కుటుంబంలో వాడేందుకు వొప్పుకోరు. అందుకని మా కుటుంబం "సూపర్" కుటుంబం అని పిలువబడుతుంది."

సూపర్ రుచి. సూపర్ డికాక్షన్. సూపర్ మితవ్యయం.

బ్రూక్ బాండ్
సూపర్ డస్ట్

భారత దేశంలో అత్యధికంగా అమ్మబడుచున్న ప్యాకెట్ టీ

సుబ్రమణ్యంగారి కుటుంబం ఎందుకు 'సూపర్' కుటుంబం అయింది?




HTC-BBI-3986

పెయింట్ ఎలా ఉండాలీ ఏమిటీ అన్నది తెలుసుకోండి మీ బడ్జెట్ అవసరాలకి తగ్గట్లు అది యిమిడేలా చూడండి


[illegible] పనికొచ్చే ఆ సంగతుల్ని నెరొలాక్ పెయింట్స్ నుంచి తెలుసుకుందాం.

మీరు మీ యింటిని కొన్నేళ్ళకొకసారి పెయింట్ చేయిస్తారు. మరి దానికోసం చాలా డబ్బు ఖర్చవుతుంది, సమయమూ పడుతుంది.

అందువల్ల మీరు మొదట తేల్చుకోవలసింది మరి మీరెంత డబ్బు దీనికోసం ఖర్చు పెట్టదల్చుకున్నారూ అన్నది. అప్పుడిక మీరు వేయించే రంగుల తాలూకు కలయిక ఎలా వుండాలీ అన్నది మీ అంచనాల్లో యిముడ్చు



కోవచ్చు. కాని ఒక్క సంగతి గుర్తుంచుకోండి— మీ అవసరాలకి అనుగుణంగా పెయింట్‌ను ఎంచుకునేటప్పుడు, ఖర్చు తగ్గించుకుని ఆదా చేద్దామనే ప్రలోభంలో చవకబారు పెయింట్‌ను కొనెయ్యకండి. మీ యింటియొక్క ప్రతి ఉపరితలానికి సరిగ్గా సరిపోగల ఉత్తమమైన పెయింట్ నెరొలాక్ పెయింట్స్ వారి దగ్గర ఉంది.



మీ డబ్బుకి పూర్తి అయిన విలువ మీకు దక్కడంకోసం, యివిగో కొన్ని సంగతులు:


1 గోడలు ఎప్పుడూ ఆకర్షణీయంగా నిలిచి వుండాలంటే **సిలికోన్** గల నెరొలాక్ **ఏక్రలిక్** ఎమల్షన్ ఎంచుకోవడం అన్నది ఎప్పుడికీ ఆదర్శమైనది. దీన్ని కడుక్కోవచ్చు, తుడుచుకోవచ్చు.

2 మరి ఆయిల్ బౌండ్ డిస్టెంపర్ అవసరమున్న వాళ్ళకి, నెరొలాక్ పెయింట్స్ సోల్జర్ బ్రాండ్ ఆయిల్ బౌండ్ డిస్టెంపర్. దీనికన్న మేలైనది కొనాలన్న ఆలోచన కూడా రాదిక.

3 ప్రతి యింట్లోనూ మరింత ఎక్కువగా పెచ్చులు వూడిపోయేదీ, అరిగిపోయేవీ కొన్ని జాగాలుంటాయి. వంట గదిలోని సొరుగులూ, షెల్ఫ్‌లూ, ఫర్నిచర్, దర్వాజాలూ, కిటికీలకి నెరొలాక్ సింథటిక్ ఎనామెల్‌ని ఉపయోగించండి.



పెయింట్ చేయడానికీ, చేయించే విషయంలోనూ పొదుపు చేయడానికి అనేక పద్ధతులున్నాయి. దానికోసం చవకబారు పెయింట్‌ను ఎంచుకోవలసిన అవసరం లేదు. ఉచితంగా లభించే మా



నెరొలాక్ పెయింట్స్ పుస్తకం **"All you wanted to know about painting"** కోసం రాయండి. ఈ క్రింద యివ్వబడిన కూపన్‌ను నింపి వెంటనే పోస్ట్‌లో పంపించండి!



నెరొలాక్ పెయింట్స్

ఇంటా బయటా అందరూ మెచ్చేవి, మనసుకు నచ్చేవి.

దయయుంచి నాకు ఇంగ్లీషులో గల నెరొలాక్ పెయింట్స్ పుస్తకం ఒక ప్రతిని పంపించండి.

పేరు: ....

అడ్రసు: ....

.... పిన్ కోడ్: ....

గుడ్‌లాస్ నెరొలాక్ పెయింట్స్ లి.,
మార్కెటింగ్ విభాగం, పి.ఒ. బాక్స్ నం. 16322
బొంబాయి 400 013.

ULKA-GNP-167 TEL

167(BB)